

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 261 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం,డిసెంబర్, 24, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




పారదర్శకంగా ఉద్యోగ

## నియామకాలు

## రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్, 23, తెలంగాణ పత్రిక : అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నాప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు.

# దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర

- దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు
- దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు
- యువతను అభినందించిన ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ,డిసెంబర్23 : తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు.** ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకివచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్‌భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతంభారత్ అన్నిరంగాల్లోముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు.

## కొత్త ఏడాదిలో మహా కుంభమేళా

అఖారాల పర్యవేక్షణతో కఠిన ఆంక్షలు



అలహాబాద్: కొత్త ఏడాదిలో కుంభమేళా పలకరించబోతున్నది. అయితే ఇక్కడ మార్గదర్శకాలు ఇప్పుడు చర్చగా మారాయి. ప్రయాగ్‌రాజ్ లోని మహా కుంభమేళా మరోసారి వార్తల్లో నిలిచింది. కొత్త సంవత్సరంలో జరగనున్న మహా కుంభమేళా లో సనాతనయేతరుల ప్రవేశాన్ని అఖారా పరిషత్ నిషేధించిన తరువాత, ఇప్పుడు నాగ సన్యాసులు కూడా కొత్త మార్గదర్శకాలను వెల్లడించారు. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. సనాతనేతరులు ఎవరైనా మన సంస్కృతితో ఆటలాడినా లేదా జాతర ప్రాంతంలోకి ప్రవేశించినా వారిని పట్టుకుని కఠిన శిక్షలు వేస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్యపై తామే చర్యలు తీసుకోగలమని నాగ సన్యాసులు చెబుతున్నారు. ఇంతకు ముందు కూడా సనాతనేతరులు మహాకుంభంలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తున్నట్లు అఖారా పరిషత్ ప్రకటించింది. ఇప్పుడు నాగ సన్యాసులు.. అఖారా పరిషత్ ప్రకటనకు మద్దతిచ్చి దాన్ని అమలు చేసే దిశగా గట్టి అడుగులు వేశారు. మహా కుంభమేళాలో పాల్గొనే వారు నుదుటిపై తిలకం, మణికట్టుపై కాలవ తప్పనిసరి అని.. సందర్శకుల మహా కుంభమేళా ప్రాంతంలోకి ప్రవేశించడానికి ఇవి ఉన్నవారికి మాత్రమే అనుమతించబడతారని స్పష్టం చేసింది. హిందూ మతాన్ని భ్రష్టుపట్టించే ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు జునా అఖారాకు చెందిన నాగ సన్యాసి శంకర్ భారతి తెలిపారు.

## రుణ మాఫీ రైతులందరికీ చేస్తే ముక్కు నేలకు రాస్తా..!: హరీష్ రావు



మెదక్: రుణమాఫీ చేసినట్లు అసెంబ్లీలో తప్పుడు మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి మెతుకు సీమలో నీ ఇష్టం వచ్చిన గ్రామంలో రైతులతో చెప్పిస్తే ముక్కు నేలకు రాస్తానని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ చేశారు. ఒక వేళ రైతులతోచెప్పించకుంటే అక్కడే సీఎం ముక్కు నేలకురాసి తప్పు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.మెదక్ చర్చిని హరీష్ రావు, పద్మా దేవేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డిలు కలిసి సందర్శించారు. అనంతరం బీ అర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ మెతుకు సీమ గడ్డపై ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి దుర్గామాత, చర్చిలపై ఒట్టేసి ఆగస్టు 15 వరకు రెండు లక్షల రుణ మాజీ చేస్తానని ఓటేసిన వీడియోలు చూపించారు.ఇంకా రైతు రుణ మాఫీ కాలేదని చెప్పారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాత్రంరుణ మాఫీ పూర్తి చేసినట్లు పచ్చి అబద్ధాలుచెప్పాడని విమర్శించారు. ఈనెల 25 మెదక్ వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేసినట్లు ఏ ఒక్క గ్రామంలో రైతులతో చెప్పిస్తే అక్కడే ముక్కు నేలకు రాస్తానని, రుణ మాఫీ కాలేదని రైతులు చెబితే సీఎం ముక్కు నేలకు రాయాలని ఛాలెంజ్ చేశారు.




## పట్నం నరేందర్ రెడ్డికి ఊరట..

**బొంరాస్ పేట కేసులో ముందస్తు బెయిల్ షరతులతో బెయిల్ ఇచ్చిన హైకోర్టు**

హైదరాబాద్,డిసెంబర్, 23, తెలంగాణ పత్రిక : వికారాబాద్ జిల్లా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో ఆయనకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని హైకోర్టు ఆదేశించింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. కాగా, ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాగా, నవంబర్ 11న కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు సేకరించేందుకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై దాడి చేశారంటూ 24 మంది రైతులను పోలీసులు అరెస్టు చేశారు.



పీవీ నరసింహారావు తెలంగాణలో

## పుట్టడం మనకు గర్వకారణం

**మాజీ ప్రధాని పీవీ నరసింహారావు**

హైదరాబాద్,డిసెంబర్, 23, తెలంగాణ పత్రిక : ఆర్థికవేత్త,రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు.

# కారు స్టీరింగ్ ఎవరికి..?



**హైదరాబాద్,డిసెంబర్, 23,తెలంగాణ పత్రిక:** అధికారంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు వేయి ఏనుగుల బలంతో కనిపించేది. కానీ పవర్ స్టీరింగ్ చేజారినప్పటి నుంచి కారు పార్టీకి ఎడ తెగని కష్టాలు మొదలయ్యాయి. అసలే వలసలతో గులాబీ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇంత జరుగుతున్నా గులాబీ బాస్ కేసీఆర్ సైలెంట్‌గా ఉన్నారు. ఇటువంటి సమయంలో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తప్పేలా లేదు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్ట్ ఖాయమనే వార్త పొలిటికల్ సర్కిళ్లలో చక్కర్లు కొడుతోంది. ఇదే నిజమైతే..కారు స్టీరింగ్ ఎవరికి అప్పగిస్తారంటూ చర్చ మొదలైంది.ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ నుంచి ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. దీంతో ౦1గా కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చి.. వ్యక్తిగతంగా విచారణ చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఆ తర్వాత పరిస్థితులను బట్టి కేటీఆర్‌ను అరెస్ట్ చేయవచ్చున్న చర్చ జోరుగా సాగుతోంది. అంతేకాదు అరెస్ట్ ఖాయమని కేటీఆర్‌తో సహా బీఆర్ఎస్ నేతలందరు మానసికంగా ప్రిపేర్ అయిన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్..
విశ్రాంతి తీసుకుంటున్నారు. త్వరలో అమెరికాకు కూడా వెళ్లనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ టైమ్‌లో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే పార్టీ పరిస్థితి ఏంటనే టెన్షన్ అటు నేతల్లో, ఇటు కేడర్‌లో మొదలైందంట. కేటీఆర్‌కు ప్రత్యామ్నాయంగా ఆయన సోదరి ఎమ్మెల్సీ కవిత, బావ హరీశ్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.
ఆ ఇద్దరూ పార్టీని సమర్ధవంతంగా లీడ్ చేయగలరని అధినేత కేసీఆర్ భావిస్తున్నారని గులాబీ పార్టీ ఇన్నర్ టాక్. అందుకే కొంత కాలంగా సైలెంట్‌గా ఉన్న కవితను మళ్లీ రంగంలోకి దింపారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఓ వైపు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే, మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం మొదలుపెట్టారు కవిత.బీఆర్ఎస్ వ్యూహంలో భాగంగానే కవిత అన్ని విషయాల్లోనూ యాక్టీవ్‌గా కనిపిస్తున్నారు.

హైదరాబాద్,డిసెంబర్, 23, తెలంగాణ పత్రిక : భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయితో సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇవి చూసిన అభిమానులు సింధు జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు.కాగా, సింధు పెళ్లి చేసుకున్న వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి పీవీ రమణ స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక ఈనెల 14న వీరిద్దరి ఎంగేజ్మెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో షేర్ చేస్తూ? 'ఒకరి ప్రేమనకు దక్కిన సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి' అని క్యాప్షన్ ఇచ్చింది.



## అంగరంగవైభవంగా పివి సింధు పెళ్లి

- ఉదయపూర్ వేదికగా ఒక్కటైన జంట
- నేడు హైదరాబాద్‌లో వివాహా విందు

# సేవా భావంతో ముందుకెళ్తున్న యల్ వి

**- పేద ప్రజల సమస్యలకు పరిష్కారం**
**-సమాజ హితం పర్యావరణం కోసం పాటుపడుతున్న వైనం**
**-జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు లకావత్ వెంకటేశ్వర్లు**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం :** బూర్గంపాడు మండలం, అంజనాపురం గ్రామానికి చెందిన లకావత్ తార్యా, సోన, దంప తులకు 2వ సంతానమైన లకావత్ వెంకటేశ్వర్లు 1 నుండి 5వతరగతి వరకు ప్రాథమిక విద్య అంజనాపురంలోనే కొనసాగినారు. 6 నుండి 10వ తరగతి వరకు పాల్వంచ మండలం, కిన్నెరసాని రెసిడెన్సియల్ స్కూలు నందు విద్యాభ్యాసం చేసినారు. ఇంటర్మీడి యట్ బూర్గంపాడు మండలం, క్రిష్ణాసాగర్ చదివినారు. భద్రాచలం నందు ఐటిఐ లో కోర్సును పూర్తి చేశారు. ఉన్నత విద్య, డిగ్రీ మరియు పి.జి. ను పాల్వంచలో పూర్తి చేయడం జరిగింది. విద్యార్థి దశ నుండి వివిద స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ ఇప్పటి వరకు సుమారు ఒక పదమూడు సార్లు రక్త దానం చేసినారు. మరియు వివిద స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ గ్రీన్ భద్రాద్రి పి.ఆర్.ఓగా, కోశాధికారిగా రోటరీ క్లబ్ సభ్యులుగా అనేక సేవా కార్యాక్రమాలలో ముందుంటూ భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీలో లైవ్ మెంబరుగా కొనసాగుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నిరుపేదలకు అన్నదానం చేయుట, పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుట, కరోనా సమయంలో ప్రపంచ దేశాలు మొత్తం అతలాకుతలం అయిన సమయంలో తనకున్న పరిధిలో ప్రజలకు అందు బాటులో ఉంటూ వారికి ఉచిత సేవలు అందించినారు. ప్రజలకు నిత్యావసర సరుకులు, మాస్కులు, కూరగాయలు, పంచి మరియు వారిలో మనోధైర్యం నింపి వారి అండగా నిల బడినారు. ఎలాంటి రాజకీయ నేపద్యం లేని కుటుంబా నుండి బయటికి వచ్చి బి.ఈడి ని యోగి వేమన యూనివర్సిటీ ద్వారా పట్టా పొంది యున్నారు. విద్యార్థి దశ చదువుకునే రోజుల్లోనే యన్.యస్.యు.ఐ విద్యార్థి సంఘంబాట పట్టినాడు. ఆనాడే స్కూళ్ళలో, కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటాలు చేసిన ఘనత లకావత్ వెంకటేశ్వర్లుకే దక్కింది. ఒక సాదారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఒక పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేందుకే తన వంతు కృషి చేస్తూ అలుపెరుగని కార్యా దక్షతతో అడుగులు ముందుకు వేస్తున్నాడు. ప్రభుత్వం నుండి సమకూరిన సంక్షేమ వధ కాలు పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన అనేక రకాల పథకాలను ప్రజలకు చేరువ అయ్యే టందుకు అధికారులకు సూచనలు, సలహాలు, ఎప్పటి కప్పుడు ఇస్తూ అధికారులకు అందు బాటులో ఉంటూ లోటుపాటులను అందిస్తూ పరిశీలకుడుగా పయణం చేస్తున్నాడు. విద్యా వంతుడు, సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి, ప్రజల్లోను పలుకుబడిఉన్న నేత, ప్రతి మనిషికి ఒక లక్ష్యం అంటూ ఉంటుంది. దానిని చేరుకునేందుకు ఎన్ని ఆటంకాలు ఎదురైన ఎంతటి పోరాటకానికైనా వెనకడుగు వేయకుండా లక్ష్యం వైపు చేరుకోవడమే వారి ద్యేయం. అటువంటి వ్యక్తి లకావత్ వెంకటేశ్వర్లు.ప్రజల బాధలను గుర్తించి వాటి పరిష్కారం కోసం రాజకీయాల్లో అడుగుపెట్టిన మపటం లేని మహా వ్యక్తిగా అందరు పట్ల సంస్కారం చూపుతూ ప్రజల్లో తలెత్తే సమస్యలను పరిష్కారాన్ని మార్గం వెతుక్కుంటూ కష్టాన్ని నమ్ముకొని ఏదైనా పని ఇష్టంగా చేవడతారు. అటు ప్రభుత్వానికి, ఇటు అధికారులకు మరియు నేతల మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తూ తాను అనుకున్న పనులను సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతారు. లకావత్ వెంకటేశ్వర్లు పయనం వెనుక తన సహ ధర్మ చారి దుర్గ అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిది. భర్తకు తగ్గ భార్యగా, ఇద్దరు పిల్లలు ఇల్లు, పిల్లల యోగక్షేమాలు అన్నీ తానే చూసుకుంటూ, ముందుకు సాగుతూ ఆమె సహకారం మరువలేనిది అని ఆయన తెలియజేశారు. ప్రజాదేవన ఉంటే రాబోయే రోజుల్లో మరిన్ని స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు శ్రీకారం చుడతానని తెలిపారు.2008 నుండి 2016 వరకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సంస్థలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేసినారు, 2000 నుండి 2003 వరకు తెలంగాణ గిరిజన విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు, 2003 నుండి 2005 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. 2006 నుండి 2008 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. 2010 నుండి 2013 వరకు గృహ నిర్మాణ శాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పని చేశారు. 2013 నుండి 2016 వరకు గృహ నిర్మాణ శాఖ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు. 2020 నుండి 2023 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ మెంబర్ గా సేవలందించారు. 2023 నుండి 2024 వరకు భద్రాచలం నియోజకవర్గం ఆత్మ కమిటీ ఛైర్మెన్ గా కొనసాగారు, 2024 నుండి ప్రస్తుతం జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ గా కొనసాగుతున్నారు..ప్రజా సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేశారు.పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్ళ తప్ప అనే నినాదాన్ని నమ్ముకున్న వ్యక్తి అవసరమైతే పోరాటాలే శరణ్యమనుకుంటాడు.విద్యార్థి దశ నుండి ప్రజలు పడే కష్టాలను కళ్ళారా చూసి ఆ కష్టాలను తీర్చాలనే ఆలోచనతో పయనిస్తూ వున్నాడు.సిద్ధాంతాలను వదులుకోలేక, చదువులు శాశ్వతం కాదని, ప్రజా సంక్షేమమే శాశ్వతమని తలచి కలిసి పోరాటానికి సిద్ధమైనాడు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ప్రశ్నించేవాడు పోరాటాల ప్రతిమను తెలిపి ప్రజల్లో సరికొత్త చైతన్యం తీసుకురావడానికి ముందు వరుసలో ఉండేవారుపనిలో కార్యదీక్షతతో క్రమ శిక్షణకు మారుపేరుగా, నిబద్ధతకు నిలువుటద్దం, పనిలో అంకిత భావంతో పయనించేవారు.తను చేపట్టిన బాధ్యతను నిస్పాక్షపాతంగా నిర్వర్తిస్తూ కొందరు మెచ్చుకున్నా, మరికొందరు. నొచ్చుకున్నా అనుకున్న పనిని సాధించేందుకు కార్యసాధనతో ముందుకు నడిచే తత్వంవిద్యార్థి దశలో తాను ఎన్.సి.సి. క్యాడెట్గా ఉ ండేవాడినని, క్రమ శిక్షణ, నాయకత్వం లక్షణాలు సేవా బావాన్ని ఆ రోజుల్లోనే అలవర్చుకున్నాడు. విద్యార్థి దశలోనే సమస్యలపై పెద్దలను సైతం దిక్కరించి పోరాటానికి సిద్ధపడేవాడు. తప్పుచేసే వారికి శిక్షపడేలా పోరాటం సైతం చేసేవారు.ఏ సమస్య ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు నడిచేవాడు. ఎంతో ప్రజాధారణ పొంది చెరగని ముద్ర వేసినారు. పేదవాడికి నిలువ నీడ కోసం ఎందరో అధికారుల ఎదుట నినాదిస్తూ తన సత్తా సాటుతూ ముందుకు పోయేవాడు.పేద ప్రజల కన్నీళ్ళు తుడుస్తూ ముందుకు సాగేవారు. అలుపెరగని బాటసారి తానుండే సమాజం కోసం ఏదో ఒకటి చేయాలని ధృడ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రజల కోసం ప్రత్యే రాష్ట్రం కావాలని ఆనాడు రాష్ట్రం కావాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఉద్యమ పార్టీలో 2003 నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఉద్యమంలో కొనసాగారు. ఉద్యమాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చి ముందుకు సాగినారు.సమాజం హితం కోరి, నిస్వార్ధ సేవకు నిదర్శనంగా బాసటగా నిలిచి అనేక మైలు రాయి దాటినారు.పేదవారి సమస్యలు పరిష్కరించే లకావత్ వెంకటేశ్వర్లు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు అందుకోవాలని, ఇంకా ఎన్నో పేదవారికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని జిల్లా లోని ప్రజలందరూ కోరుతున్నారు.



## ప్రధావాణి కార్యక్రమానికి అర్జీలు తీసుకున్న జిల్లా కలెక్టర్

**-ప్రజా సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులదే**
**-పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించెలా చర్యలు చేపట్టాలి**
**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు అర్జీలను వేగంగా పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం వనపర్తి జిల్లా సమీకృత వనపర్తి జిల్లా సమీకృత భవన కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రధావాణి కార్యక్రమానికి అర్జీలు తీసుకున్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురబి ప్రసంగిస్తూ ప్రజా సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.40 అర్జీలు వచ్చాయి అని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తెలిపారు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖ జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేయబెట్టాలని ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించెలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి వచ్చిన ఫిర్యాదులను.జిల్లా నుంచి వచ్చిన జిల్లా నుంచి వచ్చిన ఆర్జీలను పెండింగ్ లో ఉన్న అర్జీలను వారం లోపు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదుపు స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగవార్. వనపర్తి జిల్లా అదునపు( రెవెన్యూ) కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు. వనపర్తి రెవిన్యూ డివిజన్ అధికారి సుబ్రహ్మణ్యం. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. కలెక్టర్ సీసీ కుమార్ రెడ్డి. తదితరులు ఉన్నారు.

## సమ సమాజ "మార్గ" నిర్దేశకులు, మాజీ ప్రధాని, భారతరత్న, కీ, శే పి.వి నరసింహారావు

**20 వ వర్ధంతి సందర్భంగా పూలమాలలతో ఘన నివాళి**



సంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్. 23 తెలంగాణ పత్రికఘన చరిత్రలో తానో భాగమై చరిత్రని సృష్టించుకున్న ధ్రువతార పీ.వీ నరసింహారావు. టి వై జి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు.ఘన చరిత్రలో తానో భాగమై తనకోసం చరిత్రనే మలుచుకున్న ప్రజ్ఞాశీలి, అనుక్షణం వెలుగులుపంచే ధ్రువతారగా వెలుగుతూ ఉమ్మడి రాష్ట్రాల ప్రజల మనసుల్లోనే కాకుండా యావత్ భారతదేశ ప్రజలు చిరకాలం గుర్తుంచుకునే మహానేత మాజీ ప్రధాని, భారతరత్న కీ:శే పీ.వీ నరసింహారావు అని టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తణుగుల జితేందర్ రావు అన్నారు. సోమవారం పీ. వీ నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని పీ. వీ ఘాట్ లో ఆయనకు ఘన నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ మాజీ ప్రధాని, భారతరత్న, కీ, శే పి.వి నరసింహారావు సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించి, ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడని స్మరించుకున్నారు. అప్పట్లో దేశం ఆర్థిక సంక్షోభం దిశగా వెళుతున్న పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పీ. వీ నరసింహారావు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ముద్దు బిడ్డగా కీర్తి గడించిన పీ. వీ చరిత్రలో తన కోసం ఓ ప్రత్యేకతను ఏర్పరచుకున్న ఎంతో గొప్పవారు అని అన్నారు. భారతదేశ ప్రజల కోసం పీ. వీ కన్న కలలు నిజం కావాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అలానే పాల్గోన్న వారు టీఎస్ డ్రగ్ డైరెక్టర్ అమృత్ రావు.టి వై జే ఫ్ వైస్ ప్రెసిడెంట్ జీవన్ మరియు టి వై జే ఎఫ్ జిల్లా మండలాలా జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు.

## సిహెచ్. ప్రభాకర్ రెడ్డి, మాజీ నుడ చైర్మన్ ఆధ్వర్యంలో...



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 24**సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించి, ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడు, తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు (20 వ) వర్ధంతి. సందర్భంగా బి.ఆర్..ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఎల్లమ్మ గుట్ట, నిజామాబాద్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. మీడియాతో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూపాములపర్తి వేంకట నరసింహారావు (జూన్ 28, 1921 – ఒక న్యాయవాది, భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రి 1991 నుంచి 1996 దాకా పనిచేశాడు. ఈయన బహుభాషావేత్త, రచయిత కూడా. ఈ పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకే ఒక్క తెలుగువాడు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి. 1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పి.వి రాష్ట్ర మంత్రి, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం అని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. అట్లాగే ఈరోజు మన రైతన్నలందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అంటూ ముగించారు.ఈ కార్యక్రమంలో...దాదన్న విఠల్ రావు, బి. ఆర్. ఎస్. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీ చైర్మన్, బి.ఆర్. ఎస్. నాయకులు: కరిపె రాజు, చింతకాయల రాజు, తెలంగాణ శంకర్, శేఖర్ రాజు, అగ్గు సంతోష్,,రమేష్, విజయ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## దేశం గర్వించదగ్గ నాయకుడు పీవీ నరసింహారావు

**-మహనీయుడి ఆశయ సాధన దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది**
**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వర్ధంతి వేడుక**



**పాలకుర్తి,డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక):**పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సరళీకృత రాజకీయ విధానాలతో ఆర్థిక విధానాలతో దేశాన్ని గట్టెక్కించిన బహుభాష గోవిందుడు,పరిపాలన దక్షుడు,మాజీ భారతదేశ ప్రధాని భారతరత్న, పివి నరసింహారావు వర్ధంతి సందర్భంగా..ఆ మహనీయుని చిత్రపటానికి,పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి, తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన గొప్ప వ్యక్తి పీవీ నరసింహారావు అని,దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.మహనీయునీ ఆశయ సాధన దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలి,దేశ సంస్కరణ రూపశిల్పిని పివి నరసింహారావు దేశానికి చేసిన సేవలనుకొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల,మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మా దాస్ హరీష్ మైనార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సలీం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బండి పెల్లి మణెమ్మ మాజీ సర్పంచ్ మజ్జిగ శ్రీశైలం సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్ ఎడవెల్లి సోమల్లయ్య పట్టణ కార్యదర్శి పస్నీర్ వెంకన్న మజ్జిగ కొమురయ్య,జోగు పరశు రాములు బ్యాంకు డైరెక్టర్ వాసు నాయక్ లచ్చిరాం అలావత్ యాకు బానోత్ అనిల్ అనుముల అంజి రావు పోగు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## 1987 పరిరక్షణ చట్టం అమలు చేయడం వలన ప్రైవేట్ టీచర్స్ ,లెక్చరర్స్ సమస్యలు పరిష్కారం

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జనార్ధన్ న్యాంతాబాద్**



పట్టభద్రుల %మీాజ% అభ్యర్థి జనార్ధన్ న్యాంతాబాద్ కరీంనగర్ జిల్లా కేద్రంలోని స్లేట్ స్కూల్ , బోధిసత్వ స్కూల్లో ని ఉపాధ్యాయులని కలిసి మాట్లాడుతూ 1987 పరిరక్షణ చట్టం అమలుకు కృషి చేస్తానని చట్టం లో కేవలం ఇంటర్మిడియేట్ స్థాయి నుండి పైన వారికి మాత్రమే చట్టం వర్తిస్తుందని 1987 పరిరక్షణ చట్టం లో స్కూల్ స్థాయి ఉపాధ్యాయులని కూడా కలపాలని..వారికి ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని, ప్రైవేట్ టీచర్స్ సమస్యలకి ముందుండి పోరాడతానని ప్రైవేట్ టీచర్స్ అభ్యున్నతికి పాటు పడతానని ధీమా ఇచ్చారు. ఒక యువ నాయకునిగా తనకు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను వేగవంతం చేయాలని,

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23:**కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో సర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయని, సర్వే ను వేగవంతం చేయాలని, దోమకొండ మండలంలో కూడా సర్వే వేగంగా నిర్వహించాలని అన్నారు . క్షేత్ర స్థాయిలో సర్వేయర్స్ విధులు నిర్వహించాలని అన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ లో కలెక్టర్ మాట్లాడుతూ, టీ ప్రైడ్ క్రింద షెడ్యూల్ కులాల నలుగురికీ రు. 11,99,333/- లు, ఏడుగురు షెడ్యూల్ తెగల వారికి రూ. 21,58,351/- లు , ఒక ఫిజికల్లి హండిక్యాప్డ్ నకు రు. 3,31,211/ - లు పెట్టుబడి రాయితీ మంజూరుకు ఆమోదించనైనదని తెలిపారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం

భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని వివిధ ప్రభుత్వ శాఖలు ఇటీవల విడుదల చేసిన వివిధ గణాంకాలు విదితం జేస్తున్నాయి. రూపాయి విలువ క్షీణించడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, విపరీతమైన విదేశీ రుణాలు, విదేశీ వాణిజ్య లోటు వంటివి మన ఆర్థిక వ్యవస్థ దుస్థితిని వెల్లడిస్తున్నాయి. ఏడు శాతం వృద్ధితో ఆర్థికాభివృద్ధిలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటున్నా 90 శాతం మంది ప్రజలకు దీని ప్రయోజనాలు అందడం లేదన్నది కఠోర వాస్తవం. ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన ధరల పెరుగుదల ప్రభుత్వ గణాంకాలకు అందనంత! పెరుగుతున్న నిరుద్యోగం, వేతన పెరుగుదల లేకపోవడం ప్రజల కొనుగోలు శక్తిని క్షీణింపజేసింది. ఏడు శాతం వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ చలనశీలంగా కాకుండా స్తబ్దుగా ఉంది. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వంపై విదేశీ పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారు. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను భారతీయ స్టాక్ మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటున్నారు. విదేశీ మదుపరులు ఈ నెలలో ఇప్పటివరకు రూ. 85,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో, భారతీయ కంపెనీల ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడంతో విదేశీ పెట్టుబడిదారులు దూరమవుతున్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు చైనా ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించడం భారత మార్కెట్‌ను కూడా తాకింది. ప్రపంచ ఆర్థిక మాంద్యం కారణంగా 2008లో భారతీయ స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడులు ఉపసంహరించబడ్డాయి. అప్పట్లో అది పెద్ద ప్రభావం చూపింది. రూపాయి విలువ క్షీణతకు అది కూడా కారణమైంది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి అత్యధికంగా నష్టపోయింది. మొన్నటిరోజు డాలర్ విలువ రూ. 84.07 పైసలు. ఆ మారకపు విలువను కొనసాగించేందుకు రిజర్వ్ బ్యాంక్ తన నిల్వల నుంచి పెద్ద మొత్తంలో డాలర్లను విడుదల చేస్తోంది. ఇది విదేశీ మారక నిల్వలను కూడా తగ్గిస్తుంది. మోడీ ప్రభుత్వం 2014 మేలో అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్ మారకం విలువ రూ. 59.44 పైసలు కాగా పదేళ్లలో దాదాపు రూ. 25 పడిపోయి రూ. 84కి దిగజారింది. విదేశీ వాణిజ్య లోటు కూడా పెరుగుతోంది. ఆగస్టులో వాణిజ్య లోటు 2,970 డాలర్లకు పెరిగింది. గతేడాది ఆగస్టులో ఇది 2,421 కోట్లు. భారతదేశ ఎగుమతులు చాలా బలహీన స్థితిలో ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజల కొనుగోలు శక్తిని కూడా తగ్గిస్తుంది. సెప్టెంబర్‌లో వస్తు, సేవల పన్ను వసూళ్లే ఇందుకు నిదర్శనం. 40 నెలల్లో అత్యల్ప వృద్ధి రేటు (–) 6.5 శాతం నమోదైంది. ప్రస్తుత ద్రవ్యోల్బణం రేటుతో పోలిస్తే సెప్టెంబర్‌లో జీఎస్‌టి ఆదాయం పెద్దగా పెరగలేదు. బొగ్గు, విద్యుత్, ముడి చమురు ప్రాసెసింగ్, మైనింగ్ వంటి ఎనిమిది కీలక రంగాల్లో ఉత్పత్తిపై ఆధారపడిన పారిశ్రామికోత్పత్తి సూచీ ఆగస్టులో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాదితో పోలిస్తే సెప్టెంబర్‌లో కార్ల విక్రయాలు 19 శాతం తగ్గాయి. సేవల రంగ సూచీ కూడా 10 నెలల కనిష్టానికి చేరింది. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో గృహ రుణాల పంపిణీ తొమ్మిది శాతం పడిపోయింది. బలమైన మరియు చలనశీలమైన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన ఇటువంటి అంశాలు క్షీణిస్తున్నాయి. పేలవమైన ఆర్థిక విధానాల ఫలితంగా మధ్యతరగతి, దిగువ తరగతులవారి ఆదాయం తగ్గింది. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కొనుగోలు శక్తి లేకపోవడం. కొనుగోలు శక్తి కోవిడ్ పూర్వ స్థాయికి చేరుకోలేదని చాలా సూచికలు చూపిస్తున్నాయి. కొనుగోలు శక్తిని పెంచుకోవాలంటే దిగువన ఉన్న 50 శాతం మంది చేతిలో ఎక్కువ డబ్బు రావాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఇతర సంక్షేమ పథకాల కేటాయింపులు పెంచడం లేదు. దానికి బదులుగా, కార్పొరేట్‌లకు పన్ను మినహాయింపులతో సహా భారీ సబ్సిడీలు ఇస్తోంది. మాంద్యం నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. అలా చేయాలంటే ప్రజా ఒత్తిడి పెంచాలి.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 23, తెలంగాణ పత్రిక** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ రెడ్డి భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దహేగాం మండల కేంద్రానికి చెందిన ఎరుగంటి చంద్రయ్య మండలంలో అనర్హులకు కళ్యాణలక్ష్మి పథకం వర్తింప చేశారని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం వంకులం గ్రామస్తులు రాళ్లపేట గ్రామపంచాయతీ నుండి విడదీసి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికల్ పేట మండలం గుండేపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో 100 శాతం గిరిజనులు నివసిస్తున్నందున కమ్మర్ గాం గ్రామపంచాయతీ నుండి తొలగించి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని జనకాపూర్ కు చెందిన గుండా కార్తీక్ ఇంటి నిర్మాణం కొరకు మున్సిపల్ అనుమతి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామానికి చెందిన కవిత మండల్ తన పేరిట గల పట్టా భూమిలో నుండి 5 గుంటల భూమిని తొలగించినందున సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం రణవెల్లి గ్రామానికి చెందిన రైతు శ్యామ్ రావు తన పేరిట గల పట్టా భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని, తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామానికి చెందిన గుడిసెల పద్మ తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన అబిద్ ఖాన్ సదరం శిబిరం కొరకు స్లాట్ బుకింగ్ కానందున బుకింగ్ అయ్యేలా అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం సుర్దాపూర్ గ్రామానికి చెందిన బామినే నామ్ దేవ్ తనకు శిబిరంలో దివ్యాంగ పరీక్షలు పూర్తయ్యాయని సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేస్తారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు ఉత్తమ మండలంలో గల ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలను తరచుగా సందర్శించి అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# షరతులు లేకుండా బీడీ కార్మికులకు నాలుగు వేల పెన్షన్ అమలు చేయాలి

**- తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్**

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23:**తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో షరతులు లేకుండా ప్రతి బీడీ కార్మికులకు నాలుగువేల జీవన భృతి ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద గల సి ఎస్ ఐ ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించిన అనంతరం బీడీ కార్మికులతో భారీ ప్రదర్శనతో కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించరు. ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షతలుగ రాజేశ్వర్ వహించగా ఈ యొక్క సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ హాజీరై మాట్లాడుతూ 2023 సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీడీ కార్మికులకు ఇస్తున్న జీవన భృతి పెన్షన్ 2016 రూపాయల నుండి చేయూత పథకం ద్వారా నాలుగు వేల రూపాయలు పెంచి ఇస్తామని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఎన్నికల హామీని అమలు చేయకపోవడం కార్మికులను నిరాశపరిచిందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేయూత పథకం ద్వారా జీవన భృతి పెన్షన్ ప్రతినెల 4 వేల రూపాయల చొప్పున అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. చేయూత పథకం ద్వారా బీడీ పరిశ్రమలో గల బీడీలు చుట్టే కార్మికులకు, బీడీ ప్యాకర్లకు నెలసరి జీతాల ఉద్యోగులందరికీ చేయూత పథకం ద్వారా ప్రతి ఒక్కరికి పెన్షన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. ఈ యొక్క డిమాండ్ సాధనకు వేలాది మంది బీడీ కార్మికులతో ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ యొక్క పెన్షన్ను అమలు చేయకపోతే భవిష్యత్తులో బీడీ కార్మికుల అందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటి, కామారెడ్డి బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రకాష్, బాలరాజు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు జి సురేష్, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయ గౌడ్, సాయికుమార్, మురళి, గంగారాం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పి.వి నరసింహారావు సేవలు చిరస్మరణీయం

**- జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్**

**హుజురాబాద్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు, దివంగత మాజీ ప్రధాని పి.వి నరసింహారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత ప్రధాని పి.వి నరసింహారావు వర్ధంతి కార్యక్రమంలో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని పి.వి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూబీ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పివి నరసింహారావు దక్షిణ భారతదేశం నుంచి తెలుగువారిగా ఈ దేశానికి సేవలు అందించిన మొట్టమొదటి ప్రధానిగా విశేష సేవలు అందించిన ఘనత పి.వి ది అని నాయకులు అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి పదవి త్యాగం చేయాల్సి వస్తుందని తెలిసి కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చి, ముఖ్యంగా భూసంస్కరణలతో లక్షలాది మంది పేదలకు భూములు అందేలా కృషి చేసిన గొప్ప చరిత్ర పీ వీ ది. భారతదేశం తీవ్రమైనటువంటి ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ చరిత్రలో గొప్పగా ఆర్థిక సంస్కరణలను అమలు చేసి, దేశ ఆర్థిక పరిస్థితుల్ని గాడిలో పెట్టిన గొప్ప చరిత్ర అని నాయకులు గుర్తు చేశారు. దేవి సేవల్ని వారి ఆలోచన విధానాలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని ముందు తరాలకు తెలియజేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి బీజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, రాజేందర్, రాజు, జావిద్, అంజి, రాజ్ కుమార్, అస్రఫ్, వంశీ, మహేష్, నభి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



**లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్**

# చెక్కులు పంచిన ఎమ్మెల్యే వినోద్



బెల్లంపల్లి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక ప్రభుత్వం పేద కుటుంబాలను అదుకునేందుకే కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలను అందిస్తుందన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అందుకు మనమందరం కలసికట్టుగా పనిచేయవలసి ఉంటుందని దానికి అందరూ నాకు సహకరించి బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి లో పాలుపంచుకోవలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతా, కమిషనర్ శ్రీనివాసరావు, బెల్లంపల్లి,నెన్నెల,తాండూరు, తహసీల్దార్ లు జోష్ణ, రమేష్,ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు , తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**సిరిసిల్ల, డిసెంబర్ 23,(తెలంగాణ పత్రిక):**ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



**టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్**

# గౌడ్ చిత్రపటానికి పాలభిషేకం



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23:**కామారెడ్డి జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం టి పి సి సి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనమండలిలో ఉద్యమ నిరుద్యో కళాకారులను ఆదుకోవాలని శాసనమండలిలో కళాకారుల పక్షాన ప్రభుత్వానికి, మంత్రివర్యులకు సూచనలు చేసినందుకు గాను టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు సొంటెం సాయిలు యాదవ్, కళాకారులు వెంకన్న, శంకర్ గౌడ్, దేవరాజ్ , సొంటెం రాజలింగం యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కస్తూరి, కిషన్, దప్పు స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలి**

**ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడాలి**

**తెలంగాణ దళిత ఎమ్మెల్యేలు అమిత్ షా వ్యాఖ్యలపై కార్యాచరణ ప్రకటించాలి లిపుల్కల్ మండలం అంబేద్కర్ సంఘం సభ్యుల డిమాండ్**

**తెలంగాణ పత్రిక ఉమ్మడి పుల్కల్ మండలం డిసెంబర్ 23** బస్వాపూర్ మాడల్ స్కూల్ చౌరస్తాలో ధర్నా పార్లమెంట్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారతరత్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బగ్గుమన్న మండల అంబేద్కర్ సంఘం సభ్యులు అమిత్ షా దిష్టిబొమ్మను దాహనం చేస్తూ వెంటనే కేంద్ర హెూం శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొవాలని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి ఈ విషయంపై మౌనం విడాలని ఇప్పటివరకు కేంద్ర మంత్రివర్గం ఎవరు కూడా ఈ వ్యాఖ్యలను ఖండించలేదని దీనిపై దేశవ్యాప్తంగా దళిత సంఘాలు అంబేద్కర్ వాదులందరూ ఉద్యమించవలసిన అవసరం ఉందని తెలిపారు. అమిత్ షా క్షమాపణలు చెప్పి రాజీనామా చేయలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ వాదులందరు ఏకం అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం సభ్యులు తలారి అంజయ్య. మ్యాతరి పోచయ్య. మేతరి శ్రీను. మధుసూదన్. శ్యాంసుందర్. కరుణాకర్. లడ్డు. రజిని. శ్రీకాంత్. వినయ్. మధు. నిఖిల్. నిరంజన్. తదితరులు పాల్గొన్నారు



# సీఎం సాయి నిధి చెక్కుల పంపిణీ...



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 22**మండలంలోని కోమన్ పల్లిలో పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి ఆదేశాల మేరకు బాధితులకు చెక్కులను అందజేసినట్లు బీజేపీ నాయకులు తెలిపారు.

# విద్యార్థులందరినీ అపార్ లో నమోదు చేయాలి

**-ఎం ఈ ఓ. తేజావత్ వెంకటేశ్వరరావు**





**వాజేడు తెలంగాణ పత్రిక డిసెంబరు 23.** వాజేడు మండల కేంద్రంలో వాజేడు జిల్లా పరిషత్తు ఉన్నంత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటుకువిద్యార్థులందరినీ అపార్ లో నమోదు చేయాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులకు సూచించారు. వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యొక్క పూర్తి వివరాలను ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ అని పిలువబడే అపార్ లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థి యొక్క వివరాలు ఒకసారి అపార్ లో నమోదు అయితే చదువుకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు మార్క్ షీట్లు గ్రేడ్లు డిగ్రీలు అపారులో నిలువ చేయబడతాయని విద్యార్థి తనకు ఇచ్చిన 12 అంకెల కోడ్ తో ఎప్పుడైనా తన సమాచారాన్ని పొందవచ్చు అని వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులకు సూచించారు యుడైస్ ప్లస్ కు కొనసాగింపుగా ఉంటుందని కావున ఉపాధ్యాయులు విద్యార్థుల అందరి వివరాలను తప్పులు లేకుండా ఆధార్ కార్డు ప్రాతిపదికగా విద్యార్థుల తల్లిదండ్రుల అనుమతి పత్రంతో అపార్ లో సమాచారం పొందుపరచాలని తెలియజేశారు. అపార్లో నమోదైన విద్యార్థి ఒక పాఠశాల నుంచి ఇంకొక పాఠశాలకు మారాలనుకున్నప్పుడు అపార్ సులభతరం చేస్తుందని ఆయన తెలిపారు తమ దగ్గర చదివిన విద్యార్థి ప్రస్తుతం ఏ పాఠశాలలో చదువుతున్నారని కూడా అపార్ ద్వారా తెలుస్తుందని ఈ పద్ధతి ద్వారా విద్యార్థుల్లో నిలుపుదలను తగ్గించవచ్చని ఆయన సూచించారు ఉపాధ్యాయులందరూ అపార్ నమోదు శిక్షణలో పూర్తి విషయాలు తెలుసుకొని త్వరితగతిన విద్యార్థులను నమోదు చేసి జిల్లాలో వాజేడు మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అపార్ నమోదు శిక్షకులు పోరిక రవికుమార్ మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

**-నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్..**



**హుజురాబాద్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)**జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ రైతాంగానికి శుభాకాంక్షలు తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్.వ్యవసాయంలోనే సాయం ఉందని అలాంటి వ్యవసాయం చేసే ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో రైతులతో కాసేపు మాట్లాడారు,ప్రణవ్ కు రైతులునాగలిని బహుకరించారు.గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలం నుండి రైతుల సంక్షేమానికి కృషి చేసిందని దాంట్లో భాగంగానే దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి విధంగా రైతులకు రుణమాఫీ చేసి వారి రుణాన్ని తీర్చుకుందని,అలాగే సన్న రకాలు వేసిన ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలబడ్డామని,అంతేకాకుండా వచ్చే సంక్రాంతి నుండి గతంలో ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చినటువంటి రైతుబంధు నిధులను పక్కదారి పట్టకుండా రైతు భరోసా పేరుతో పక్కగా ఇస్తున్నామని అన్నారు.రైతులకు నాణ్యమైన కరెంట్ ఇచ్చి వారికి బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,నాయకులు పాల్గొన్నారు.

# అయ్యవారిపేట పంచాయితీలో కోరకల్ గ్రామాన్ని కలపొద్దు



**తెలంగాణ పత్రిక డిసెంబర్ 23.** వాజేడు మండల కేంద్రంలోనిఅయ్యవారిపేట గ్రామపంచాయతీలో చింతూరు గ్రామపంచాయతీ లోని కోరకల్ గ్రామాన్ని విలీనం చేయొద్దని అయ్యవారిపేట గ్రామస్తులు ఈరోజు జిల్లా కేంద్రం ములుగు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్ కలిసి వినతి పత్రం అందించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2018 సంవత్సరం ఉమ్మడి చింతూరు పంచాయతీలో నుండి అయ్యవారిపేట టేకులపేట గ్రామాలను కలిపి అయ్యవారిపేట పంచాయతీగా ఏర్పాటు చేశారు ఈ పంచాయతీలో ఎస్సీల ప్రాబల్యం ఓటు శాతం ఎక్కువ గా ఉండడం చేత పంచాయతీలు ఎస్సీల ప్రాధాన్యం ఎదుగుదల సహించలేని కొంతమంది ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తులు గ్రామంలోకి వలస వచ్చిన కొందరు వ్యక్తులు కలిసి ఎస్సీలను అణచివేయాలని కుట్రలో భాగంగా చింతూరు గ్రామపంచాయతీ లోని కోరకల్ బీసీ గ్రామాన్ని అయ్యవారిపేట పంచాయతీలో కలపడానికి పావులు కలుపుతూ ఉన్నారు అదే జరిగితే ఎస్సీలమైన మేము అంటరాని వారిగా రాజకీయ అణిచివేతకు గురికాబడతాము కనుక కోరకల్ గ్రామాన్ని అయ్యవారిపేట పంచాయతీలో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ కి విన్నవించారు స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ డిపిఓని పిలిచి వీరి సమస్య పరిష్కరించాలని సూచించారు స్పందించిన డిపిఓ గారు వాజేడు మండలంలో మొరుమూరు పంచాయతీ మార్పులకు పరిశీలనలో ఉంది తప్ప వేరే పంచాయతీల లొ మార్పులకు ఆస్కారం లేదని వాజేడు మండలంలోని అన్ని పంచాయితీలు యధాతథంగా ఉ ంటాయని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అయ్యవారిపేట గ్రామం నుండి కావేరి పాపారావు గోగునరసింహారావు కాట మహేష్ కాట నవీను కావిరి నరసింహారావు పాల్గొన్నారు

# ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 23:-** సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

# ప్రజా రగ్ జోల్ పాదయాత్ర





**బెల్లంపల్లి, డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక** ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలలో చైతన్యం నింపి రాజ్యాధికారం దిశగా నడిపించాలనే ఉద్దేశంతో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ప్రజా రగ్ జొల్ పాదయాత్ర 16వ రోజు బెల్లంపల్లి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సేవాలాల్ సేన నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధిస్తే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల జీవితాలు బాగుపడతాయని 1200 మంది విద్యార్థుల బలిదానం చేసి సాధించుకున్న రాష్ట్రంలో అగ్రవర్ణ కులాలకు చెందిన వ్యక్తులు అధికారం చేపట్టి 93 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ ప్రజల అభివృద్ధిని గాలికి వదిలేసారని అన్నారు. వారిలో రాజకీయ సామాజిక చైతన్యం నింపి రాజ్యాధికారం చేపట్టే దిశగా చైతన్య పరచాలని ఉద్దేశంతో చేపట్టిన ప్రజా రగ్ జోల్ పాదయాత్ర లో ప్రజలు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ ఆధ్వర్యంలో 29న కృతజ్ఞత సభ...



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 23**రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో 29న కృతజ్ఞత సభ" నిజామాబాద్ జిల్లా లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ గా నెల 29న ఆదివారం స్థానిక న్యూ అంబేద్కర్ భవన్ లో కృతజ్ఞత సభ నిర్వహించనున్నట్లు పండిత పరిషత్ అధ్యక్షులు జమీలుల్లా తెలిపారు.రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్. ఆర్.భూపతిరెడ్డి చేతులమీదుగా కృతజ్ఞత సభ పోస్టర్లను ఆవిష్కరించారు.తమ 24 సంవత్సరాల పండితుల కలను నెరవేర్చిన ఈ ప్రభుత్వానికి ఈ నెల 29 న్యూ అంబేద్కర్ భవన్ లో కృతజ్ఞత సభ నిర్వహించనున్నట్లు పండిత పరిషత్ అధ్యక్షులు. జమీలుల్లా తెలిపారు. ఈ సందర్భంగా తిలక్ గార్డెన్ ఆవరణలో కృతజ్ఞత సభ కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని తెలుగు,ఉర్దూ,హిందీ పదోన్నతులు పొందిన పండితులు అందరూ హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యవర్గ సమావేశంలో , కార్యదర్శి రమణచారి,సహకార దర్శి శాలిని, అరుణోదయ,ఉపాధ్యక్షులు .జ%శీ%ట్యాల, ప్రసాద్,మహిళా అధ్యక్షురాలు.శివనాగమని, కాసుల నరేష్ రావు,నగేష్,చింతల. శ్రీనివాస్ గుప్తా.పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలకాలి మేక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**ముఖ్యమంత్రి రాకతో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు వెళుతుంది**



**తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 23** ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి-ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికి , పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రోహిత్ రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఏలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేచుపల్లి. టు. మొగిలిపాకకు.బీటీ రోడ్డు కోసం నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు..

**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సత్తిరెడ్డి**



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబరు 24.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ మీడియాతో మాట్లాడుతూ. కెర్చుపెల్లి నుండి మొగిలిపాక కు వెళ్లే బి%శీ%కు రోడ్డు.రెండు కోట్ల రూపాయలు కేటాయించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి. మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ రోడ్డు కోసం గత పాలకులు పట్టించుకోలేదు. 20 సంవత్సరాల నుండి రెండు గ్రామాల ప్రజలు ఎదురు చూసినారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే . గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులము. వెళ్లి కలిసినాము.రోడ్డు గురించి చెప్పిన వెంటనే ఆయన స్పందించి. నిధులు కేటాయించినారు..అని ఈ సందర్భంగామీడియా ద్వారా గ్రామస్తులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇందిరామ కమిటీ సభ్యులు. మరియు మరల మల్లయ్య వ్యాస నిశాకర్ రెడ్డి. జక్క నరసింహారెడ్డి. జెడిగే వెంకన్న. ఉక్కుర్తి బిక్షం. జయసింహారెడ్డి.మార్లా నరసింహ మర్ల సత్తయ్య.రాంబాబు పాల్గొన్నారు.

# గ్రంధాలయ ఆధునికరణకు ప్రత్యేక చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జైనూర్ డిసెంబర్ 23, తెలంగాణ పత్రిక** జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో గల గ్రంథాలయ ఆధునీకరణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. సోమవారం జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో గ్రంథాలయ నవీకరణ కొరకు చేపట్టవలసిన పనులను పరిశీలించారు. గ్రంథాలయంలో పాఠకులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కొరకు అవసరమైన అన్ని పుస్తకాలు, పత్రికలు, మెటీరియల్ ను అందుబాటులో ఉంచి అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నందిపేట్ మండలంలో ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలకు పాల్గొన్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి...






**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:23**నందిపెట్ మండల కేంద్రంలో జూడచర్చ్ లో క్రిస్మస్ వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి రావడం జరిగింది. ఈ సంధర్భంగా చర్చ్ పెద్దల తో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశంలో అన్ని మతాల ప్రజలు నివసిస్తున్నారని మతాలు వేరైనా మనమంతా భారతీయులు అని శాంతి స్థాపన కి ఏసుక్రీస్తు గుర్తుకు వస్తాడు అని క్రిస్టియన్ సోదరులకు అన్ని విధాలుగా ప్రభుత్వాలు అండగా ఉంటుందని ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం ఆనందకరమని బైబిల్ చెప్పినట్లు పరమతలను గౌరవించాలని మన మతాన్ని ఆరాధించాలని ఇతరుల పట్ల గౌరవంతో మెలగాలని ఇతరులకు సాయం చేసినప్పుడే మానవుడు జన్మకి అర్థమని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు.

# ఘనంగా క్రిస్మస్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్న క్రిస్మస్ సోదరులు

**వేముల రవీందర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులు డిప్యూటీ ఎమ్మార్వో... ఆర్ఐ**



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 24.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం. సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో.వలిగొండ మండల పరిధిలోని క్రైస్తవ సోదరులు. పాస్టర్లు పాల్గొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి.భోనగిరి ఎమ్మెల్యే కుంభం కుమార్ రెడ్డికి. క్రిస్మస్ వేడుక సందర్భంగా. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముఖ్య అతిధులు డిప్యూటీ ఎమ్మార్వో పుష్ప. ఆర్ఐ మనోహర్ . క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులను. పాస్టర్లు. శాలువాతో సన్మానం చేశారు. క్రిస్మస్ వేడుకలో పాస్టర్లు పరిశుద్ధ రావు. రవీందర్.బాలరాజు. సాయిమన్.భీమేష్మాల్. ఆనంద్ రావు.పౌల్. రోమన్.జాన్. ఫాదర్ ఆందోని. వరకు.

# పేరుకే ప్రాథమిక సహకార పరపతి సంఘాలు

**మండలానికి 5 కేంద్రాలు సిబ్బంది మాత్రం ముగ్గురే**
**ఎరుపు ధాన్యం పండించిన రైతుకు తప్పని తిప్పలు**
**రైతులకు కనీస అవసరాలు తీర్చలేని సంఘాల**
**అధికారులుమిల్లర్లే దేవుళ్ళురైతు కష్టాలు కనపడని**
**సిబ్బందికిబోనస్ ఉండటం వల్ల రైతుకి కొని తెచ్చిన**
**కష్టాలుఎరుపు వడ్లు కొనుగోలు లేక దళారిని**
**నమ్ముకుంటున్నరైతన్నలుసొసైటీల**
**సిబ్బంది వింత పోకడలు**



**అశ్వరావుపేట డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అశ్వారావుపేట లో తెలంగాణ ప్రభుత్వం రైతే రాజు అని పంటల పండించే సమయంలో గానీ దాన్యం విక్రయాలు జరిపే సందర్భంలో కానీ ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని చివర గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్ని వేళల్లో అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని అసెంబ్లీ సాక్షిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ రైతు పండించిన పంట విక్రయాలు సమయంలో ప్రాథమిక సహకార పరపతి సంఘాల సొసైటీలో అన్ని ఇబ్బందులే అని చెప్పుకోవచ్చు పేరుకు మాత్రమే సొసైటీలు పనులు మాత్రం అరకొరి గాని దర్శనమిస్తున్నాయి అశ్వారావుపేట సొసైటీ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కేవలం 5 కేంద్రాలు కలిగి ఉ



ఉడటం దీనికి ప్రధానంగా ముగ్గురే సిబ్బంది ఉండటం వంటి ప్రదేశాలు యావత్తు నియోజకవర్గంలోని పలు మండలాల్లో దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాథమిక సహకార పరపతి సంఘాలు మరియు డ్వాక్రా సంఘాల ద్వారా రైతుల ధాన్యాన్ని విక్రయాలు జరిపే విధంగా ప్రభుత్వం కార్యచరణ రూపకల్పన చేసింది. అశ్వరావుపేట పట్టణంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘాలు ధాన్యం కొనుగోలు సెంటర్లను కేవలం ఐదు కేంద్రాలుగా విజయవంతంగా ఏర్పాటు చేయడం జరిగింది కానీ సిబ్బందిని మాత్రం ముగ్గురినే నియమించడం అలసిపోయిన రైతన్నకు కాస్తంత నీడని ఇచ్చే ప్రభుత్వం నిధులను సైతం మంజూరు చేయటం వీటిని నిర్మించే దిశగా సొసైటీ అధికారులు పనిచేసే విధంగా కార్యచరణ రూపకల్పన చేయటం అంతేకాకుండా రైతన్నకు దాహాన్ని తీర్చే మంచినీటి సౌకర్యం ధాన్యాన్ని తూర్పార పట్టే యంత్రాలు వర్షం కురిసినప్పుడు ధాన్యం తడవకుండా ఉండేందుకు బరకాలు అలసిన రైతన్న కూర్చోవడానికి కుర్చీలు రాసుకోవడానికి బెంచీలు వంటి అన్ని సౌకర్యాలకు ప్రాథమిక సహకార పరపతి సంఘం సొసైటీలకు కమిషన్ రూపంలో నిధులను సైతం విడుదల చేస్తుంది. ఇటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కమిషన్ రూపంలో లక్షల రూపాయల వరకు నిధులను కేటాయించడమే కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అగ్రికల్చర్ ఏ ఈ ఓ మరియు సొసైటీల సిబ్బంది తోపాటు రాత్రి సమయం నందు ధాన్యాన్ని దొంగల దొంగలించకుండా ఉండేందుకు ఓ వాచ్మెన్ ని వీటితోపాటు మహిళ రైతుల కోసం తాత్కాల్కగా కాలకృత్యాలు తీర్చుకునే గదులను నిర్మించుకునేందుకు నిధులను సైతం మంజూరు చేస్తుంది. కానీ సొసైటీ సి ఈ ఓ అత్యాశతో ఎటువంటి సౌకర్యాలను ఏర్పాటు చేయకుండానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను తూతూ మంత్రంగా కొనసాగిస్తుంటారు. కానీ ఇటువంటి సౌకర్యాలను రైతులకు అందుతున్నాయా లేదా అన్న సందేహాలను తీర్చేందుకు ధాన్యం కేంద్రాలపై మోనాటరింగ్ అధికారిని సైతం ఏర్పాటు చేయటం వారంలో రెండు నుంచి నాలుగు దినాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. జిల్లాలో జాడలేని మోనాటరింగ్ అధికారిపట్టణంలోని ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలు లో ఇప్పటికే కొద్ది లారీల ధాన్యాన్ని సొసైటీ సిబ్బంది సేకరించడం జరిగింది. ఇటువంటి సేకరణలో తూకాలు వేసే సందర్భంలో ప్రభుత్వపరంగా 40.500 గ్రాములు ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు తరలించే సమయంలో అగ్రికల్చర్ అధికారి రసీదుతో పాటు సొసైటీల సిబ్బంది సైతం సంఘటన స్థలానికి చేరుకోవాలి వీటితోపాటు సంఘటన స్థలంలో రిజిస్టర్స్ తప్పనిసరిగా నమోదు కార్యక్రమాలు జరిపించాలి. వీటిని పరివేక్షించేందుకు మొనాటరింగ్ అధికారి పర్యవేక్షణ కచ్చితంగా జరగాల్సిందే కానీ అశ్వరావుపేట పట్టణంలోని ఉన్న ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత రెండు నెలల నుంచి కొనసాగుతున్న ఒక్కసారి సైతం మొనాటరింగ్ అధికారి పరిశీలించిన ఘటన లేదు దీనికి ప్రధాన కారణం ఒక్కొక్క ధాన్యం కొనుగోలు సెంటర్ నుండి ముడుపులు తీసుకోవటమే ప్రధాన అంశం అని గుసగుసలు మిల్లర్లే దేవుళ్ళు రైతు కష్టాలు పట్టించుకోని అధికారులుతెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సందర్భంలో ప్రభుత్వ సెక్టర్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించే సందర్భంలో 40.500 గ్రాములు వరకు సేకరించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కొందరు అధికారులు మిల్లర్లతో కుంభకై ధాన్యం విక్రయించే సందర్భంలో 42.200 గ్రాములు సేకరిస్తున్నట్లు తెలుస్తుంది నిజానికి ఒక బస్తా నుండి కేజీ 500 గ్రాములు వరకు అదనంగా రైతుల వద్ద నుండి విక్రాయలు జరుపుతూ యదేచ్ఛగా మిల్లర్లకు సొసైటీ అధికారులు వికారాలు జరపడంతో రైతన్న భారీగా దోపిడీకి గురవుతున్నారని తేటతెల్లమవుతుంది. మచ్చుకైనా కనపడని నిబంధనలుప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అశ్వరావుపేట పట్టణంలోని అశ్వరావుపేట, జమ్మగూడెం, ఉట్లపల్లి , అచ్యుతాపురం మద్ది కొండ (భీముడుగూడెం) ప్రాంతాల్లో ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇటువంటి కేంద్రాలలో ఒకటి రెండు చోట్ల తప్ప మిగిలిన ప్రదేశాలలో రైతులు పట్టించుకున్న పాపాన లేదు. ధాన్యాన్ని విక్రయించేందుకు రైతన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరుకోగానే కాళీ ప్రదేశాలు స్వాగతం ఇస్తున్నాయి నిజానికి దాహంతో వచ్చిన రైతన్నకు గుక్కెడి నీళ్ల కూడా పోసే నాథుడు లేడు బరకాలు కనిపించే పరిస్థితి లేదు ఇక నీడనిచ్చే గుడిసెలు చూస్తే బహులంతస్తులు బిల్డింగ్ల కనిపిస్తుంటాయి విద్యుత్ సౌకర్యం కానీ మహిళా రైతుల కోసం కాలకృత్యాలు తీర్చుకునే టాయిలెట్లు గాని రైతులు కూర్చున్నందుకు కుర్చీలు గాని బెంచీలు గాని కనిపించిన పరిస్థితి కనపడదు. ఇది ఎలా ఉండగా ఒక్కొక్క ధాన్యం కొనుగోలు కేంద్రానికి లక్షలు రూపాయలు కమిషన్ రూపంలో ప్రభుత్వం అందిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారంఎర్ర ధాన్యం కొనే నాథుడు కరువయ్యాడువ్యవసాయ రంగంలో సీడ్ దొరకక కొందరు రైతులు ఏదో ఒక పంట అని ఎర్ర ధాన్యాన్ని సైతం పండించిన సందర్భం లేకపోలేదు ఇటువంటి పంటను పండించిన పిమ్మట విక్రయించే సందర్భంలో కొందరు సొసైటీ అధికారులు నిరాకరించడంతో రైతన్నలు ఏం చేయాలో తెలియక తికమక పడుతున్న సందర్భంలో కొందరు దళారులు తక్కువ ధరలకే విక్రయాలు జరిపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ఆంధ్రా నుంచి భారీ స్థాయిలో వాహనాలను రప్పించి విక్రయాలు జరిపిస్తున్న పట్టించిన పాపాన లేదు దీనికి ప్రధాన కారణం రైతన్న వ్యవసాయం చేయటమే పాపమా అన్న కారణం కనిపిస్తుందని రైతుల ఆవేదన.జిల్లా కలెక్టర్ స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిగా పెట్టి కేంద్రాలలో రైతన్నకు జరుగుతున్న కష్టాలను గుర్తించాలని తక్షణమే సొసైటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న రైతు సంఘాలు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## భాగ్యనగరం నుండి అయోధ్యకు బయలుదేరిన రామస్వర్ణ పాదుకలు

**రామరాజ్యం ఫౌండేషన్ రామరాజ్యం సెంట్రల్ ట్రస్ట్**
**అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజు**

కోడిమ్యాల డిసెంబర్ 23. . కొడిమ్యాల మండలము నల్లగొండ గ్రామానికి శ్రీరామ స్వర్ణపాదుకల పల్లకి పాదయాత్ర భాగ్యనగరం నుండి అయోధ్య తీసుకెళ్లె చిలుకూరి బాలాజీ ఆలయంలో గల శివాలయ ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజు ఆధ్వర్యంలో స్వర్ణపాదుకలను రామ రాజ్యం ట్రస్ట్ ఫౌండేషన్ శ్రీరామ పుణ్యక్షేత్రాల సందర్శనలో భాగంగా స్వర్ణపాదుకలు పల్లకి శ్రీరామ దీక్షాపరులు నల్లగొండ గ్రామం నరసింహ స్వామి సన్నిదానంకు చేరుకున్నాయి అధిక సంఖ్యలో శ్రీరామ భక్తులు పాల్గొని ఘనంగా స్వాగతం ఆలయ అధికారులు నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర దీక్ష భక్తులను శాలువాలతో సన్మానించారు.శ్రీరామ స్వర్ణపాదుకలు భక్తులకు ప్రజలకు దర్శనం అనంతరం కొండగట్టు అంజన్న సన్నిధిలో రామస్వర్ణ పాదుకలు రామ రాజ్యం ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ స్వర్ణపాదుకలు శ్రీరామ దీక్షాపరులు ఆదివారం కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిదానంకు చేరుకున్నాయి. భాగ్యనగరం (హైదరాబాద్) నుంచి అయోధ్యకు తీసుకెళ్లె చిలుకూరి బాలాజీ ఆలయంలో గల శివాలయ ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజు ఆధ్వర్యంలో స్వర్ణపాదుకలను పుణ్యక్షేత్రాల సందర్శనలో భాగంగా కొండగట్టుకు చేరుకోగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పాదుకలను దర్శించుకున్నారు.కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామ శివారులోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి చేరుకోగా ఆలయంలో



ప్రత్యేక పూజలు చేశారు.భక్తులు పాదుకలను దర్శించుకున్నారు. ఆదివారం కొండగట్టు గిరి ప్రదక్షణ సంకల్పకర్త శ్రీ సురేష్ ఆత్మరాం మహారాజ్ ఆద్వర్యంలో శ్రీరామ స్వర్ణపాదుకలు రామదీక్షాపరులతో చేరాయి. (హైదరాబాదు) భాగ్యనగరంలోని లంగర్ హౌజ్ రామాలయం నుంచి ఈ నెల 17న ప్రారంభమైన రామదీక్షాపరుల పాదయాత్ర స్వర్ణపాదుకలు శ్రీరామ నామ జపంతో తీసుకవచ్చారు. అనంతరం ఆలయంలో స్వర్ణ పాదుకలకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల శ్రీరామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నల్లగొండ ఆలయం నుండి కొండగట్టు ఆలయం వరకు పోలీసుల రక్షణలో చేరాయి రామదీక్షాపరులు, ఆలయ జూనియర్ సహాయకులు రవి, కమలాకర్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఆలయాల సిబ్బంది భక్తులు చేన్న దేవేందర్ బల్ల చిన్న అంజయ్య కంచర్ల రామస్వామి చుక్క శ్రీనివాస్ కంచర్ల గంగాచారి సత్యానందం.బాలే గణేష్ కంచర్ల రామచంద్రం శ్రీనివాస్ రెడ్డి శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి.. డిఆర్ఓ భుజంగరావు



**తెలంగాణ పత్రిక డిసెంబర్ 23** ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించినహా ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు తో పాటు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి ప్రజలహా సమస్యల పైన వచ్చినహా ఫిర్యాదులనుహా స్వీకరించడమైనది.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లోహా మొత్తంహా దరఖాస్తులుహా 85 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చిహా పరిష్కరించాలనిహా అధికారులను ఆదేశించారు.భూ సంబంధిత సమస్యలు-35, ఇందిరమ్మ ఇండ్లు-





12, పింఛన్-03,ఇతర సమస్యలు 35 దరఖాస్తులు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగుల నిరవధిక దీక్ష కు సంఘీభావం తెలిపిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 23:-** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలంటూ నిరవధిక దీక్ష చేపడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగులు నిరవధిక దీక్ష చేపడుతున్న ప్రభుత్వం మొండి వైఖరిని వీడటం లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వెంటనే ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, మెడిసెమ్మె రాజు,



సాగర్, ముత్యం రెడ్డి, మార గంగా రెడ్డి, వీరేష్, విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ లో నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర తెలంగాణ పత్రిక డిసెంబర్ 23:** గంగాధర బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నీటి సమస్య ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే స్పందించి బోర్వెల్ పంపించిన విషయం తెలిసిందే, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈరోజు బోర్ ప్రారంభించి విద్యార్థుల నీటి సమస్య తీర్చారు.తదనాంతరం విద్యార్థులు మరియు అధ్యపకులతో మాట్లాడి హాస్టల్ పరిస్థితులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు గురుకుల హాస్టళ్లను నిర్వీర్యం చేసారని నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ మెరుగుకోసం పాటు పడతామని , హాస్టళ్లలో ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,రామిడి రాజిరెడ్డి ,రోమాల రమేష్, వొడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనకయ్య,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మొగిలిపాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై సర్వే

**సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్**
**నాయకులు మామిడి సత్తిరెడ్డి.**
**గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య.**


**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం.డిసెంబర్ 24.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో. ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ.స్పెషలాఫీసర్. మరియు వలిగొండ మండలం కోర్ కమిటీ సభ్యులు.మామిడి సత్తిరెడ్డి.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు.




అంజిరెడ్డి. నరేందర్ చారి.పాపయ్య.యాస హంసలేఖ. మార్ల పుష్పలత. సర్వేలో పాల్గొని. మొగిలిపాక రాములు.మొగిలి పాక ఎల్లయ్య. వెలిశెట్టి సత్యనారాయణ .ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించినారు.

## అక్రమ కట్టడాలపై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు

**- రైతు సంఘం జిల్లా కమిట**
**సభ్యులు చెల్పూరి రాములు..**


1093
23/12/24

**హుజరాబాద్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని %ఎచీూ%:- 7- 4- 17/2, 28వ. వార్డు లోని ఎంప్లాయిస్ కాలనీలో ఈ యొక్క ఇల్లు అక్రమ కట్టడం కందికట్ల సంధ్య,, వైఫ్ ఆఫ్,మధుసూదన్,అనే ఇంటి యజమాని నూతన మున్సిపల్ నిబంధనలను పాటించకుండా మున్సిపల్



ఆదాయానికి ఎగనామం పెడుతూ రాజకీయ నాయకుల అండదండలతో మమ్ములను అడిగే వారు లేరని ధీమాతో మున్సిపల్ నుండి సాధారణ గృహ నిర్మాణానికి అనుమతులు తీసుకుని టౌన్ ప్లానింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా తన ఇష్టం వచ్చిన తీరుగా ఎలాంటి అనుమతులు లేకుండా పై అంతస్తు నిర్మించుకోవడం జరిగినదని కావున ఈ అక్రమ కట్టడంపై వెంటనే ఉన్నతాధికారులచే విచారణ జరిపించాలని సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు చెల్పూరి రాములు, ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు..

## బిజెపి మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలి


**-మహాసభలను జయప్రదం చేయండి:సిపిఎం**

**పాలకుర్తి డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక):**బిజెపి మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని ఈ నెల 27, 28 తేదీలలో స్టేషన్ఘన్పూర్ లో నిర్వహించే సిపిఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం పిలుపునిచ్చారులి.సోమవారం పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో మహాసభల కరపత్రం పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజల సంపాదన దోచిపెట్టి అదాని ఆస్తులను పెంచే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం



పది ఏండ్లుగా పాలిస్తున్న అభివృద్ధి మాట పక్కన పెట్టిఅదాని సేవలో మునిగిపోతున్నారని విమర్శించారు.

## చోరీ కేసును ఛేదించిన పోలీసులు...





**-జగిత్యాల డి ఎస్ పి ప్రెస్ మీట్**

డిసెంబర్23(తెలంగాణాపత్రిక)జగిత్యాల పట్టణం:పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గత వారం రోజుల క్రితం ఓ మహిళా నుంచి 37 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లిన...అంతరాష్ట్ర మహిళా దొంగల ముఠాను జగిత్యాల పోలీసులు పట్టుకున్నారు..డీఎస్పీ రఘు చందర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు..మహారాష్ట్రలోని నాగపూర్‌కు చెందిన అయిదుగురి మహిళా దొంగలను ముఠాను గుర్తించగా...అందులోని హత్గాడే కాంత అనే మహిళను అరెస్ట్ చేయగా మరో నలుగురు మహిళలు పరారిలో ఉన్నారు.. నిందితురాలి నుంచి 31 తులాల బంగారన్ని స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు.

## సీఎం కప్ క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు..



సుల్తానాబాద్,డిసెంబర్-23 (తెలంగాణ పత్రిక): గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ టేబుల్ టెన్నిస్,ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, బాక్సింగ్, అథ్లెటిక్స్,క్రీడా పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక, ఆరోగ్యానికి దోహదపడతాయని, క్రీడల వలన ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రధాన గేట్ ముందు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపిన ఫ్యాక్టరీ కార్మిక సంఘల నాయకులు...

**-కార్మికులకు రావలసిన వేతన బకాయి లు వెంటనే ప్రభుత్వం చెలించి ఆదుకోవాలని నిరసన.**



బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి డిసెంబర్ 23 ( తెలంగాణ పత్రిక )నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ డిసెంబర్ 23 .2015 రోజున అర్ధ రాత్రి అక్రమ లే ఆఫ్ చేసి కార్మికుల కుట్టుంబాలను రొడ్డు పాలు చేసి చీకటి రోజుగా మిగిల్చిన రోజున నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ ప్రధాన గేటు దగ్గర నల్ల బ్యాడ్జి లతో నిరసన తెలిపిన కార్మిక సంఘాల నాయకులు ఈ సందర్భంగా కార్మికులకు రావలసిన తొమ్మిది సంవత్సరాల వేతనాలు ఇప్పించి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ నీ ఓపెన్ చేస్తామని కార్మికులను ఆదుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు కార్మికుల వేతనాలు ఇప్పించలేదు .ఇక నైనా కార్మికులకు రావలసిన వేతన బకాయి వేతనాలు ఇప్పించి కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నాం. ఈ కార్మిక సంఘం నాయకులుఉపేందర్,నాగులరవిశంకర్గౌడ్,బాలకృష్ణ,శ్రీనివాస్,రాంబాబు,బీజేపీ నాయకులు రామరాజు,కార్మిక సంఘం నాయకులు ఈరవేని సత్యనారాయణ,శ్రీధర్, దాస్, భూమయ్యా,శివరములు, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి కొండాపూర్ లోని మహిళా కేంద్ర సహకార సంక్షేమం, కొమిరిశెట్టి ఫౌండేషన్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన ముగ్గుల పోటికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, కార్యక్రమంలో .భాగంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామస్వామి యాదవ్, వరలక్ష్మి, ట్రెసరర్ చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు..

## భాగ్యనగరం నుండి అయోధ్యకు బయలుదేరిన రామస్వర్ణ పాదుకలు

**-రామరాజ్యం ఫౌండేషన్ రామరాజ్యం సెంట్రల్ ట్రస్ట్**

**-అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజు**



కోడిమ్యాల డిసెంబర్ 23. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండలము నల్లగొండ గ్రామానికి శ్రీరామ స్వర్ణపాదుకల పల్లకి పాదయాత్ర భాగ్యనగరం నుండి అయోధ్య తీసుకెళ్లె చిలుకూరి బాలాజీ ఆలయంలో గల శివాలయ ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజు ఆధ్వర్యంలో స్వర్ణపాదుకలను రామ రాజ్యం ట్రస్ట్ ఫౌండేషన్ శ్రీరామ పుణ్యక్షేత్రాల సందర్శనలో భాగంగా స్వర్ణపాదుకలు పల్లకి శ్రీరామ దీక్షాపరులు నల్లగొండ గ్రామం నరసింహ స్వామి సన్నిదానంకు చేరుకున్నాయి అధిక సంఖ్యలో శ్రీరామ భక్తులు పాల్గొని ఘనంగా స్వాగతం ఆలయ అధికారులు నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర దీక్ష భక్తులను శాలువాలతో సన్మానించారు.శ్రీరామ స్వర్ణపాదుకలు భక్తులకు ప్రజలకు దర్శనం అనంతరం కొండగట్టు అంజన్న సన్నిధిలో రామస్వర్ణ పాదుకలు రామ రాజ్యం ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ స్వర్ణపాదుకలు శ్రీరామ దీక్షాపరులు ఆదివారం కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిదానంకు చేరుకున్నాయి. భాగ్యనగరం (హైదరాబాద్) నుంచి అయోధ్యకు తీసుకెళ్లె చిలుకూరి బాలాజీ ఆలయంలో గల శివాలయ ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజు ఆధ్వర్యంలో స్వర్ణపాదుకలను పుణ్యక్షేత్రాల సందర్శనలో భాగంగా కొండగట్టుకు చేరుకోగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పాదుకలను దర్శించుకున్నారు.కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామ శివారులోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి చేరుకోగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.భక్తులు పాదుకలను దర్శించుకున్నారు.ఆదివారం కొండగట్టు గిరి ప్రదక్షణ సంకల్పకర్త శ్రీ సురేష్ ఆత్మరాం మహారాజ్ ఆద్వర్యంలో శ్రీరామ స్వర్ణపాదుకలు రామదీక్షాపరులతో చేరాయి. (హైదరాబాదు) భాగ్యనగరంలోని లంగర్ హౌజ్ రామాలయం నుంచి ఈ నెల 17న ప్రారంభమైన రామదీక్షాపరుల పాదయాత్ర స్వర్ణపాదుకలు శ్రీరామ నామ జపంతో తీసుకవచ్చారు. అనంతరం ఆలయంలో స్వర్ణ పాదుకలకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల శ్రీరామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నల్లగొండ ఆలయం నుండి కొండగట్టు ఆలయం వరకు పోలీసుల రక్షణలో చేరాయి రామదీక్షాపరులు, ఆలయ జూనియర్ సహాయకులు రవి, కమలాకర్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఆలయాల సిబ్బంది భక్తులు చేన్న దేవేందర్ బల్ల చిన్న అంజయ్య కంచర్ల రామస్వామి చుక్క శ్రీనివాస్ కంచర్ల గంగాచారి సత్యానందం.బాలే గణేష్ కంచర్ల రామచంద్రం శ్రీనివాస్ రెడ్డి శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కారించాలి





**-అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-23 (తెలంగాణ పత్రిక): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. మంథని పట్టణానికి చెందిన ఏ. శంకర్ గౌడ్ మంథని గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని కే.శంకర్ గౌడ్ అనుమతి లేకుండా ఈత తాటి చెట్లను గీస్తున్నారని, ఇతనిపై ఫిర్యాదు చేసినప్పటికీ సీఐ అధికారి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, సంబంధిత అధికారిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుని గీత కార్మికులు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా అబ్కారీ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగుండం 6వ డివిజన్ కు చెందిన ఎం.లక్ష్మన్ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి.సంతోష్ నాయక్ తనకు కార్పొరేషన్ ద్వారా టీ స్టాల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, నాయందు దయ తలిచి దానికి సంబంధించిన డబ్బులు త్వరగా వచ్చేటట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలని అదుపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం"బాధితులు కలెక్టరేట్ వద్ద ధర్నా..

**-పట్టాలిచ్చిన ఇంటి స్థలాలను పంచాలని వినతి.**

**-27 సం.లైనాఎందుకు పంచరు.?-సిపిఎం.**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 23: ఇంటి స్థలాల కోసం పట్టాలిచ్చిన భూమిని వెంటనే పెంచాలని కోరుతూ మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం రామన్నగూడెం 60 కుటుంబాల బాధితులు జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు.వీరికి సిపిఎం మద్దతు పలుకుతూ బాసటగా నిలిచింది.సమస్యపై మాట్లాడడానికి రావాల్సిందిగా కలెక్టరేట్ నుంచి పిలుపు రావడంతో కొందరు వెళ్లి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు సమస్య వివరించి గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేశారు.దీంతో కలెక్టర్ మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని నెల్లికుదురు ఉప తహసిల్దార్ తరంగిణిని ఆదేశించినట్లు బాధితులు తెలిపారు.27 సం.లైనా ఎందుకు పంచరు? సిపిఎం.1998సం.లో 60 పేద కుటుంబాలకు ఇళ్ల కోసం స్థలాలు ఇచ్చి 27 సంవత్సరాలు గడిచినా ఎందుకు పంచడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు గునిగంటి రాజన్న ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదలు పట్టాలు చేత పట్టుకొని భూమి పంచండని కోరినా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంబంధిత భూమిలో కొంత ఓ వ్యక్తి తన పేర పట్టా చేయించుకున్నాడని, వెంటనే ఆ భూమిని రికార్డులను మించి తొలగించి మొత్తం భూమిని పేదలకు పంచి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, సీనియర్ నాయకులు బాబు గౌడ్,లబ్ధిదారులు నరసయ్య, మైసరాములు,బండి సోమయ్య,సైదమ్మ,జయమ్మ,ప్రభాకర్,పద్మ,వెంకటయ్య,బిక్షంతదితరులు పాల్గొన్నారు

## పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)హసన్ పర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి రజిని కుమార్, 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలోతెలంగాణ ముద్దుబిడ్డ, భారత మాజీ ప్రధాని, బహుభాషావేత్త, భారత రత్న పాములపర్తి వేంకట నరసింహారావు (పీవీ) వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక న్యాయవాది భారతదేశ తొమ్మిదవ ప్రధాని మంత్రిగా సేవలందించిన మన తెలుగు తేజం ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సేవలు అందించిన ఎన్నో కార్యక్రమాలను ప్రజలకు అందించిన వ్యక్తి మన పీవీ నరసింహారావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హనుమకొండ జిల్లా ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, పి ఎ సి ఎస్ సభ్యులు పాడి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు బోడ యుగంధర్, ఇమ్మడి రాజేందర్, మేకల రాజేందర్, నదునూరి నాగరాజు, ఆరెపల్లి శ్రావణ్, గరిగే మురళి, దాడి మల్లయ్య, వేల్పుల సాయి,నల్ల కిరణ్, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విగ్రహానికి నివాళు లర్పించారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం....

**-టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా**

**-ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**



నర్సంపేట డిసెంబర్ 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవరెడ్డి అన్నారు..నర్సంపేట పట్టణానికి చెందిన 13వ వార్డు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది పేర్కొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పదేళ్లు తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తే ప్రజలకు ఒరగబెట్టింది లేదని, రాష్ట్ర ప్రజలు మరియు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఏమైతే హామీలు ఇచ్చమో ప్రతి హామీలను నియోజకవర్గ ప్రజలకు అందజేయడమే మా కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యాన్ని వారు అన్నారు..కాంగ్రెస్ పార్టీలో చేరినవారు. 1.బొమ్మరబోయిన ప్రేమ్ కృష్ణ2.మాట్ల సతీష్3.బూసా రాజు4.అనుముల అభినవ్5.దేవరకొండ బిక్షపతి6.అంకం లీల7.ఉన్నంగి సౌమ్య8.మార్త నీరజ9.పి కవీత10.జి .విజయ11.మట్లారి రజిత12. ముదరుకొళ్ళ రజితఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోద-సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాంపెల్లి వెంకటేశ్వర్లు గౌడ్, శ్రీరామోజు సౌందర్య, 13వ వార్డు అధ్యక్షులు కొల్లూరి రాజు, కోమండ్ల గణేష్, పైండ్ల పవన్, రాయపురం పెద్దరాజు, తదితరులు పాల్గొన్నారు...

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కృష్ణారావు..



మల్లాపూర్: డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం వేంపల్లి వెంకటరావుపేట గ్రామానికి చెందిన పలువురు ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలను టిపిసిసి సీనియర్ నాయకులు శ్రీ జూపల్లి కృష్ణారావు పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. వీరి వెంట మండల కాంగ్రెస్ నాయకులు ఎల్లాల జలపతి రెడ్డి, పుంద్ర శీను, ఇట్టేటి నారాయణరెడ్డి, వేముల ఆనంద్ గౌడ్ ,కోమటిరెడ్డి కృష్ణారెడ్డి స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు పివి. నరసింహా రావు.. ఎమ్మెల్యే నాయిని...





హన్మకొండ జిల్లా ప్రతినిధి బీ డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞాశాలి బహు భాష కోవిదుడు పి.వి. నరసింహ రావు వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు %ఁ% హన్మకొండ జిల్లా కాంగ్రెస్ నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ ఎంపీ కడియం కావ్య మరియు వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్ నాగరాజు పి.వి. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హన్మకొండ బస్టాండ్ వద్ద ఉన్న పి.వి. కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సబ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడ గలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు, ఆర్థశాస్త్రం, చరిత్ర, చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి అని ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూ..సంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచారు.ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ఆయన హయాం లోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్ధులకి రెసిడేన్సీయల్ విద్య ను ప్రారంబించారు. దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టిన దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి అని అన్నారు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ పార్టికి కష్ట కాలంలో అండగా, అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ, ఆర్థిక మాంద్యం లాంటి సంఘటనలు ఎదుర్కొన్న సమర్థ తమైన నాయకుడు పి.వి. నరసింహ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ బంక సంపత్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు బొమ్మతి విక్రం, విజయ్ కుమార్, బిళ్ళ రమణా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, డాక్టర్ పులి అనిల్ కుమార్, గుంటి కుమార్, గుంటి స్వప్న, టి. మేరీ, లహరి, మొహమ్మద్ జాఫర్, బి. కుమార్ యాదవ్, అన్వేశ్వరపు సురేందర్, టి. మనోహర్, వల్లపు రమేష్, షేక్ అజ్గర్, బి శ్రీధర్ యాదవ్, నాగ సోమేశ్వర్, వీసం సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ ఖుర్షీద్, మాడిశెట్టి సతీష్ , హరి సింగ్, వినయ్, మొహమ్మద్ గౌస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణిదరఖాస్తులనుసకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.సోమవారం కల్లెక్టరేట్ సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 39 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ ప్రత్యేక అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వెంకటస్వామి వర్ధంతి



మెట్టుపల్లి, 23,డిసెంబర్, ( తెలంగాణ పత్రిక )మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోని జువ్వాడి భవన్ లో కేంద్ర మాజీ మంత్రి వర్యులు జి వెంకట స్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.అనంతరం ఆయన చేసిన సేవలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,కౌన్సిలర్ మర్రి సహదేవ్, మాజీ వైస్ చైర్మన్ కోఆప్షన్ మార్గం గంగాధర్ , మాధవరెడ్డి పట్టణ యూత్ అధ్యక్షులు

# దేశానికి వెన్నుముక రైతు

**-పొలం బాట పట్టిన ఆల్ఫోర్స్ విద్యార్థులు.**
**- ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు.**
**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి.**



సుల్తానాబాద్, డిసెంబర్–23 (తెలంగాణ పత్రిక): వ్యవసాయదారిత దేశంలో వెన్నుముకగా నిలుస్తున్న దేశ రైతుల ఆత్మగౌరవాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు తగిన గిట్టుబాటు లేక రైతులు ఎంతో మనోవేదనతో ఉంటున్నారని వారుఆర్థికంగాఎదగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులకు ఏ కష్టం లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనం నిత్యం తినే ధాన్యాన్ని రైతులు ఎలా పండిస్తున్నారని తెలిపేందుకే ఆల్ఫోర్స్ విద్యార్థులను నేరుగా పంట పొలాల వద్దకు తీసుకెళ్లి వారి పడుతున్న కష్టాన్ని ప్రత్యక్షంగా చూపించడం జరిగిందన్నారు. రైతులు చేసే పనితీరును విద్యార్థులతో కలిసి నాట్లు వేయడం ఎరువు చల్లడం వంటివి చేసి విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక పలువురిని కంటతడి పెట్టించింది. అంతకుముందు పొలం వద్ద కేక్ కట్ చేసి మహిళ రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం రైతులు బండ మాధవి, రేణుక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



జగిత్యాలజిల్లాడిసెంబర్23(తెలంగాణప్రతికజిల్లాప్రతినిధి):రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పిల్లలందరూ రైతుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు .వ్యవసాయంలో భాగమైన నేలను దున్నడం విత్తనాలు వేయడం నాట్లు వేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరంపాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ దేశంలో రైతుల యొక్క ప్రాముఖ్యతను,దేశానికి రైతు వెన్నెముక లాంటివారు అని తెలపడంతో పాటు,ప్రతి యేటా డిసెంబరు 23 న దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. భారతదేశ 5వ ప్రధానమంత్రి, 'భారతదేశపు రైతుల విజేత' గా గుర్తింపుపొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటారు.చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దై, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానము ప్రవేశపెట్టబడింది. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది.రైతు దినోత్సవం సందర్భంగా వ్యవసాయరంగంపై చర్చలు, సదస్సులు, క్విజ్ పోటీలు, శిక్షణా శిబిరాలు, ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలను జరిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ , ఉపాధ్యాయులు మహేష్ రంజిత్ షారు,శృతి ,సంజన, రజిత ,మాధవి, శ్రీజ,సహస్ర, మమత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి గౌడ జన హక్కుల పోరాట సమితి సమావేశం



డిసెంబర్ 23, ( తెలంగాణ పత్రిక ) మెదక్ జిల్లా చేగుంట మండలం కర్ణాల్ పల్లి గ్రామం లో గౌడ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ రాగుల సిద్దిరాములు గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర సమావెశం ఏర్పాటు చేసారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలించిన గ్రామాలలో పోటీచేయాలని, మరియు ఎక్సైజ్ శాఖ వారు మన గౌడ కులస్తులను చిన్న చూపు చూస్తున్నారని ఇప్పటికైనా అధికారులు తమ ధోరణి మార్చుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కొండా పురం బాలరాజ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సిములు గౌడ్, రాష్ట్ర ట్రెజ రర్ బాలేషం గౌడ్, జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ బాలాగోని రేక గౌడ్,రాష్ట్ర కార్యదర్శి కిషన్ గౌడ్, రాష్ట్ర ప్రచారాకార్యదర్శి సింగితా నర్సాగౌడ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండగొని రవీందర్ గౌడ్, మెదక్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి సాయి గౌడ్, రాష్ట్ర మహిళ కార్యదర్శి బుచ్చ%శీ%గారి భాగ్యలక్ష్మి,రాష్ట్ర నాయకులు అకుల మల్లేశం గౌడ్,చేగుంట మండల గౌడ్ సంఘము అధ్యక్షులు మారబోయిన స్వామి గౌడ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ సందర్బంగా చర్చిలో మహిళలకు చీరల పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక) ఆదివారం ఉప్పల్ శ్రీనివాస హైట్స్ దగ్గర ఉన్నటువంటి చర్చ్ లో పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరీమణులకు చీరలు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ బి ఆర్ ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్ మేకల హనుమంత్ రెడ్డి గోనె అర్జున్ రెడ్డి కోంద్రు హనుమంతు మంచి కంటి రాజు వర్ధన్ అన్య వెంకటేష్ మహిళా అధ్యక్షురాలు అనిత రెడ్డి పద్మ మించ కృష్ణ కాయ హనుమంతు సంతోష్ కర్రి శివ నవీన్ గౌడ్ మంగ జనార్ధన్ బట్కిరి సంజీవ జనార్ధన్ మోహన్ గౌడ్ హరికృష్ణ పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది,

# న్యాయం కోసం కోడలు - కాని కోసం అల్లుడు

**-భర్త లేని ఆవిడకి న్యాయం జరిగేనా**
**- అత్త కోసం కోడలు తిప్పలు**
**- గ్రామస్తుల ధైర్యమే నాకు కొండంత అండ**



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 23) తన అత్తను బెదిరింపులకు గురి చేసి తన కుటుంబానికి నష్టం తల పెట్టి భయ బ్రాంతులకు గురి చేస్తున్న జెట్టి సదానందం అనే వ్యక్తి పై చర్యలు తీసుకోని అధికారులు తనకు న్యాయం చెయ్యాలని తోగరి ధనలక్ష్మి వేడుకుంటుంది. పూర్తి వివరాల్లోకి వెళితే గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామం లో తోగరి లక్ష్మి కి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు. అయితే కుమారుడు పురుషోత్తం అనే వ్యక్తి కరోనా సోకి వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రి లో చనిపోయాడని గ్రామస్తులు తెలిపారు.విలేకరుల సమావేశం లో తోగరి ధనలక్ష్మి మాట్లాడుతూ తన అత్త అయిన తోగరి లక్ష్మి ని తన భర్త పోరుషోత్తం చనిపోయాక రెండు నెలలకు నిద్ర కి తీసుకుని వెళ్తామని తన ఆడబిడ్డ భర్త అయిన జెట్టి సదానందం కానిపర్తి గ్రామ పెద్ద మనుష్యుల తో మాట్లాడి మళ్ళీ తీసుకోని వస్తానని చెప్పి వల్ల ఇంటికి తీసుకోని వెళ్లి తిరిగి ఇక్కడికి రానివ్వకుండా తన అత్త అయిన లక్ష్మి ని భయ బ్రాంతులకు గురి చేసి తన అత్త పేరు మీద ఉన్న మూడు ఎకరాల భూమిని వాళ్ళ పేరు మీద గిఫ్ట్ డీ డీ కింద రిజిస్ట్రేషన్ చేపించున్నారని ధనలక్ష్మి ఆరోపించారు. అయితే ఆ భూమికి సంబందించిన పట్టా పాసు పుస్తకం క్రాఫ్ లోన్ క్రింద కమలాపూర్ యూనియన్ బ్యాంక్ లో ఉందని అయినా జెట్టి సదానందం మాకు సమాచారం లేకుండా అధికారులతో కలిసి ఎలా రిజిస్ట్రేషన్ చేపించుకున్నారో అధికారులకు ఎంత ముట్టజెప్పారో అని దానికి పూర్తి బాధ్యత అధికారులు తీసుకోవాలని ఈ సందర్బంగా ఆమె తెలిపారు. తన ఆడబిడ్డ భర్త జెట్టి సదానందం తన అత్త అయిన లక్ష్మి ని బెదిరిస్తూ మాపై లేని ఆరోపణలు చేస్తూ మాకు అన్యాయం చెయ్యాలని చూస్తున్నాడని కనీసం మా అత్త లక్ష్మి ని ఏ రోజు పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పుడు భూమికి ధర పెరగడం తో ఇప్పుడు మమ్మల్ని బెదిరింపులకు గురి చేస్తూన్నాడని ధనలక్ష్మి విలేకరులకు తెలిపారు. సదానందం అనే వ్యక్తి ధనలక్ష్మి కి అన్యాయం చేస్తున్నాడని గ్రామం లో మాట్లాడుదాం అని పెద్ద మనుషులు పిలవగా మేము రామని ఎం చేస్తారో చూస్తామని గ్రామస్తులకు విలువ ఇవ్వకుండా చెయ్యడం సరైంది కాదని గ్రామస్తులు తెలిపారు.

# క్రిస్మస్ సందర్బంగా చర్చిలో మహిళలకు చీరల పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)ఆదివారం ఉప్పల్ శ్రీనివాస హైట్స్ దగ్గర ఉన్నటువంటి చర్చ్ లో పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరీమణులకు చీరలు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ బి ఆర్ ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్ మేకల హనుమంత్ రెడ్డి గోనె అర్జున్ రెడ్డి కోంద్రు హనుమంతు మంచి కంటి రాజు వర్ధన్ అన్య వెంకటేష్, పంగ మహేందర్ రెడ్డి డబ్బా రాజు, మహిళా అధ్యక్షురాలు అనిత రెడ్డి పద్మ మించ కృష్ణ కాయ హనుమంతు సంతోష్ కర్రి శివ నవీన్ గౌడ్ మంగ జనార్ధన్ బట్కిరి సంజీవ జనార్ధన్ మోహన్ గౌడ్ హరికృష్ణ పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది,

# ఫిజికల్లీ చాలెంజ్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో ఘనంగా దివ్యాంగుల క్రీడోత్సవాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 22( తెలంగాణ పత్రిక) మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ కేఎల్ మహేందర్ నగర్ వికలాంగుల కాలనీలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకల్లో భాగంగా దివ్యాంగుల క్రీడోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించన అర్బన్ లోకల్ బాడీస్ ఫిజికల్లీ చాలెంజర్స్ అసోసియేషన్. ఈ కార్యక్రమం ఆకుల లింగమల్లు యాదవ్ అధ్యక్షతన, గౌరవ సలహాదారు మొక్క ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లింగమల్లు యాదవ్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారులు నిర్వహించడం జరుగుతుందని, ఆరోజున దివ్యాంగుల హక్కులు, సమస్యలు అవసరాలు సాధక బాధకాలు చర్చించి వారి కనీస అవసరాలు తీర్చే కార్యక్రమాలు చేయడం వివిధ రంగాల నిష్ణాతులైన దివ్యాంగలను గుర్తించి, విభిన్న ప్రతిభావంతులను గుర్తించి ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్బన్ లోకల్ బాడీ ఫిజికల్ చాలెంజ్డ్ పర్సన్స్ అసోసియేషన్ సమాజంలో వారి ఉనికి మనుగడ పురోగతికై అభివృద్ధికై మానసిక ప్రశాంతతకై ప్రోత్సహించే ఉద్దేశంతో దివ్యాంగుల క్రీడోత్సవాలు నిర్వహించ తలపెట్టింది. ఈ ఆటలు పోటీల కార్యక్రమాన్ని కాలనీవాసులంతా ఉపయోగించుకొని వారి ఆర్థిక అభివృద్ధికి మనోధైర్యానికి ఆత్మవిశ్వాసానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని , సంఘ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రీడోత్సవాల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం మరుసటి రోజు సోమవారం ఉంటుందని ఈ సందర్భంగా సంఘ నాయకులు తెలియజేశారు. అర్బన్ లోకల్ బాడీస్ ఫిజికల్లీ చానల్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆటల పోటీలు ముగ్గుల పోటీలు,కబడ్డీ, కుర్చీలాటలు మొదలైన ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మహిళా అధ్యక్షురాలు మీసాల లక్ష్మి, మొక్క ఉపేందర్, పి శతకోటి, మైస మైసయ్య, బి రాజు గౌడ్, నూనె ముంతల ఉమా,బిక్షపతి, మండవ పద్మ, విజయ దాసరి బుల్లి బాబు, దాసరి బాబు, అనసూయ , దివ్య, వనిత, అజయ్, కాసాని కిష్టయ్య, అంగన్వాడి టీచర్ ధనలక్ష్మి ఆశ వర్కర్ రజిత, తదితరులు పాల్గొని ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు.

# జంట కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలాలను మరియు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)మేడిపల్లి మండలంలో ప్రభుత్వ స్థలంలు%ట% చెరువులను కాపాడాలనిజంట కార్పొరేషన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి,రచ్చ కిషన్ సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి,మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ మేడిపల్లి మండలంలో ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాలని మరియు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వే. నెం=63/1, దేవేందర్ నగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల వెనుకాల 1000, గజాల స్థలంలో భూకబ్జాదారులు అక్రమ నిర్మాణాలు మరియు డబల్ బెడ్ రూమ్ దగ్గర అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారని. మరియు సర్వే.నెం=63/26-38, గౌతమ్ నగర్ కాలనీలో భూకబ్జాదారులు ఏదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అనేకమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చూసి చూడనట్టు వదిలివేయడంతో ప్రభుత్వ భూమి అన్యాకాంతం అవుతుంది కావున భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని. మరియు బోడుప్పల్ మరియు పిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ సెల్లార్లు మరియు అక్రమ షెడ్లు మరియు వక్స్ బోర్డ్, మరియు అదనపు ఫ్లోర్లో, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నావని ఈ విషయాన్ని అనేకసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగినది. అయినా కార్పొరేషన్ అధికారులు చూసి చూడనట్లు వదిలి వేయడంతో అక్రమ నిర్మాణాల్లో జోరుగా జరుగుతున్నాయి. దీనివలన మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి పడుతుంది కావున ఈ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి దండు రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో ఏ అలీ అబు తాలిబ్ మసీద్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని న్యూ నరసింహనగర్ కాలనీలో ఉన్న మసీదు ఏ అలీ అబు తాలిబ్ యొక్క నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అవసరమైన తోడ్పాటు అందిస్తూ మసీదు యొక్క నూతన భవన నిర్మాణానికి పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. ఇలాంటి ఆటంకాలు రాకుండా ఈ యొక్క మసీదు నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, ముస్లిం సోదరులు వాషింగ్ ఖాన్ ఇమామ్, ముస్తఫా మజాయిన్, హనీఫ్, ఎండి రిజ్వాన్, ఎండి జావీద్, ముజాహిద్ నవాజ్, కబీర్ భాయ్, సయ్యద్ సబేర్, అబ్దుల్ వాహిద్, నిసార్ అహ్మద్ గోర, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు





కొడిమ్యాల డిసెంబర్ 23.తెలంగాణ పత్రికస్థానిక తీగలగుట్టపల్లి అమ్మ గుడి ఎస్ వి జెసి బాలుర కళాశాలలో యోగా గంగోత్రి తెలంగాణ సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు ఘనంగా జరిపామని పోటీల నిర్వహకుడు యోగా గంగోత్రి జనరల్ సెక్రెటరీ కె ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపాడు.తెలంగాణ రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల నుండి 320 మంది పాల్గొని చక్కని ప్రతిభ కనపరిచారు ఫార్వర్డ్ బెండింగ్ బ్యాక్ బెండింగ్ బ్యాలెన్స్ మరియు ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ అనే నాలుగు రకాల అంశాలు నిర్వహించారు.ఎస్ వి జె సి ద్రోణాచార్య అకాడమీ సౌజన్యంతో ఈ కార్యక్రమము నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఎస్ వి జె సి చైర్మన్ గంగోత్రి గౌరవ అధ్యక్షులు ఊట్కూరి మహిపాల్ రెడ్డి,అధ్యక్షులు రేవల్లి రాజలింగం కళాశాల డైరెక్టర్స్ ఎం.వి వరప్రసాద్, కాంతాల రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి మరియు యోగా గంగోత్రి అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గం తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకి పతకాలు సర్టిఫికెట్లు అందజేసారు.

# వెంకన్న పటేల్ ఆదర్శం....

**- ఐసిఎఆర్ డైరెక్టర్ మీరా ప్రశంస.**



సహజ రైతు పెండెం కు ఘన సన్మానం..(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 23: జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన సహజ రైతు పెండెం వెంకన్న పటేల్ ను కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల లో సోమవారం ఘనంగా సన్మానించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసిఎఆర్)-ఎటిఎఆర్ డైరెక్టర్ షేక్ ఎన్.మీర,జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ల చేతుల మీదుగా వెంకన్న పటేల్ కు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సేంద్రీయ సాగు చేస్తూ..ఆదర్శంగా నిలుస్తున్నారని పెండెం కు కితాబిచ్చారు.కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సైంటిస్ట్ ఉమ్మారెడ్డి,కెవికె కోఆర్డినేటర్ మాలతి, వివిధ మండలాల ఎంఏవోలు,ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నన భోజనం అమలు చెయ్యాలి..

**- జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్.**



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 23) రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండల కేంద్ర%శ%లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజనం అమలు చేస్తాం అని చెప్పిన గత ప్రభుత్వం అమలు చేయలేదు ఇప్పుడు ఏర్పడ్డ ప్రభుత్వం కూడా మధ్యాహ్న భోజనం పై విద్యార్థులకు స్పష్టత కూడా ఇవ్వలేదు వెంటనే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల చదువుతున్న విద్యార్థులకు స్కాలర్ షిప్స్ విడుదల కాలేదు ప్రభుత్వాలు మారిన విద్యార్థుల సమస్యలు మారడం లేదు అలాగే విద్యార్థులకు కళాశాల అనుకూలంగా బస్సులు నడిపే విధంగా చూసి వెంటనే మధ్యాహ్న భోజనం అమలు తోపాటు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారుఅలాగే జూనియర్ కళాశాలలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు అధ్యక్షులుగా నవీన్ఉపాధ్యక్షులు తేజ.శివచరణ్సహాయ కార్యదర్శి మనోజ్మహిళ కన్వీనర్ దిపికకో కన్వీనర్ మల్లిక జాయి%శ%ట్ కన్వీనర్ వైష్ణవి సలహా సభ్యులుగా భాను సాయి శ్రీకాంత్ అంకిత సాయి మేఘన తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# ఇంటికి వెళ్లే దారికి అడ్డంగా బండ రాళ్లు వేశారని వృద్ధుల ఆవేదన

**-పది నెలలుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు**
**-అయినా పట్టించుకోని అధికారులు**
**-పలుమార్లు ప్రజావాణి లో ఫిర్యాదు**



జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 23 :తెలంగాణ పత్రిక.వెల్గటూరు మండలంలోని జగదేవపేట గ్రామానికి చెందిన వృద్ధులు వారి పట్టా భూమిలో ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. కాగా వారి కొడుకు, కోడలు, మనుమలు, మనుమరాళ్లు అదే గ్రామంలో వేరే చోట ఇళ్లు కట్టుకొని ఉంటున్నారు.కాగా వృద్ధులు ఉండే ఇంటికి వెళ్లే ప్రభుత్వ దారిని అదే గ్రామానికి చెందిన ఒక కుటుంబం కబ్జా చేసి వృద్ధులకు రాకపోకలు లేకుండా బేసిమెంట్ బండ రాళ్లు దారికి అడ్డంగా వేశారు. ఈ విషయం గురించి వారి కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ కార్యదర్శి,వెల్గటూర్ ఎమ్మార్వో, ఎంపిడివో, ఎంపివో లకు ఫిర్యాదు చేయగా వారు చర్యలు తీసుకుపోగా మా పరిధి కాదు అని తప్పించుకున్నారు.వృద్ధులు చేసేది లేక జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో జూన్ నెలలో ఫిర్యాదు చేయగా జులై నెలలో గ్రామ కార్యదర్శి ఇరువర్గాల వారికి నోటీసులు ఇచ్చారు.కానీ దర్యాప్తు కోసం ఏ అధికారి మా గ్రామానికి వచ్చింది లేదు, ఇప్పటి వరకు మా సమస్య తీర్చింది లేదుఅందుకే మళ్ళీ మా అత్తామామలతో కలిసి ఫిర్యాదు చేయడానికి వచ్చామని ఇకనైనా మాసమస్య తీర్చిమా అత్తా మామల ఇంటికి వెళ్ళే దారి ఇప్పించగలరని కలెక్టర్ ను వేడుకున్నారు నూకల దీవెన.

# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షకు మద్దతిచ్చిన ఎంపీ డీకే అరుణ

**?**



తెలంగాణ పత్రిక ప్రతినిధి 24 మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్షకు మద్దతుగా మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ వారి దగ్గరికి చేరుకొని వారి డిమాండ్లను నెరవేర్చాలని ఎస్ఎస్సి ఉద్యోగుల శ్రమ దోపిడీ జరుగుతుందని, డిమాండ్లు న్యాయపరమైనవిగా ఆమె తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఇచ్చిన మాట తీర్చలేదని వారి యొక్క ఆవేదన చెందుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరడం జరిగింది.గత రెండు రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగులకు ఇచ్చిన హామీల గురించి ఏమి మాట్లాడకపోవడం మరియు వాళ్ళు దీక్ష చేస్తున్నారు అన్న విషయం మన ప్రియతమ నేత సీఎం రేవంత్ రెడ్డి మరిచిపోనటున్నారు.అని అన్నారు .వివిధ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులు ఉన్నారు వారికి 7000 నుండి 32000 వేతనం మాత్రమె ఉందని రేవంత్ రెడ్డి స్పందించి వారికి సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చూడాలని సభాముఖంగా తెలుపడం జరిగింది .కాంగ్రెస్ పార్టీ రథసారథి గా ఉన్నపుడు హన్మకొండ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నాను.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న జీతం తో వారి కుటుంబాలు గడుస్తున్నా వారు ఏ రోజు కూడా సమ్మె బాట పట్టింది లేదు,కాబట్టి ఈ రోజు ప్రతిపక్షాలు వారికి సంఘీభావం తెలుపడానికి వచ్చారు అంటే వారి యొక్క అత్యంత విలువైన హామీలను వెంటనే నెరవేర్చి వారి దీక్షను విరమింప చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# భూ భారతితో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం అందించిన రేవంత్ సర్కార్

**-యూత్ కాంగ్రెస్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు రియాజ్ అలీ**



నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:23( తెలంగాణ దినపత్రిక )భూభారతితో అనేక ఏళ్లుగా పేరుకుపోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రియాజ్ అలీ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ధరణి రైతుల భూ సమస్యలు తీర్చకపోగా అనేక సమస్యలు తెచ్చిందని విమర్శించారు. దీంతో పదేళ్లుగా రైతులు తీవ్రంగా ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒక ఏడాదిలోనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆనాడు చెప్పినట్టుగానే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ధరణి రద్దుచేసి రైతుల సమస్యలు తీర్చేలా భూ భారతిని తీసుకొచ్చారని తెలిపారు.

# నేడు పెదవీడు లో రక్తదాన శిబిరం

మఠంపల్లి, డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తలసేమియా పిల్లలకు రక్తం అందించేందుకు ఈయొక్క శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు రక్తదానం చేయధలసిన వారు ఉదయం 9గంటలకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ఠాపనకు వినతి



తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి డిసెంబర్ 23:మండల కేంద్రం ఇనుగుర్తి పెద్ద బస్టాండ్ సెంటర్లో భారతరత్న అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపన కోసం సోమవారం గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. విగ్రహం ఏర్పాటు అనుమతి కోసం సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి సలీం రామ్, కోశాధికారి గోపందాస్ కృష్ణ తో కలిసి దరఖాస్తు ఇచ్చినట్లు తెలిపారు.

# నగరంలో పల్టీలు కొట్టిన కారు..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:23 కారు అదుపు తప్పి నాలుగు పల్టీలు కొట్టిన ఘటన సోమవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. నిజామాబాద్ కు చెందిన వ్యక్తి కారులో వెళ్తుండగా నగరంలోని మాధవ నగర్ వద్ద కారు నాలుగు పల్టీలు కొట్టింది. ఘటనలో కారులో ఉన్న యువకుడు స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిసింది.

# అయ్యప్ప ఆలయంలో స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ఎం ఎల్ సి జీవన్ రెడ్డి..



డిసెంబర్ 23 జగిత్యాల పట్టణం (తెలంగాణా పత్రిక)అయ్యప్ప ఆలయంలో స్వాములకు భిక్ష అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.కుటుంబ సమేతంగా అయ్యప్పస్వామి పూజలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్అడ్లూరిలక్ష్మణ్కుమార్పాల్గొన్నారు.జగిత్యాల పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష అన్న ప్రసాదం అందజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్..ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప దీక్ష స్వాములు పాల్గొన్నారు..

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



సిరిసిల్ల, డిసెంబర్ 23,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ క్రిస్టియన్ ఫైనాన్సు కార్పొరేషన్, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, రాజన్న సిరిసిల్ల అధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్ మైనారిటీలకు పట్టణం లో గల సిరిసిల్ల ఫంక్షన్ హాల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ వేడుకల లో సిరిసిల్ల డివిజన్ ఆర్. డి.ఓ శ్రీ. వెంకట ఉపేందర్ రెడ్డి , సిరిసిల్ల తహసిల్దార్ , ఓ. ఎస్. డి. మైనారిటీ సంక్షేమ శాఖ శ్రీ. సర్వర్ మియా , క్రిస్టియన్ పాస్టర్ లు ,క్రిస్టియన్ సోదరులూ పాల్గున్నారు.

# వైకల్యం శరీరానికే, మనస్సుకు కాదు...





**-దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలి.**

**-దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. -మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం (ములుగు) డిసెంబర్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:వైకల్యం శరీరానికే, మనస్సుకు కాదనీ, దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలనీ, దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదని, దివ్యాంగులు సాదారణ వ్యక్తులకంటే ఎంతో అసాధారణ ప్రతిభావంతులు అన్నారు. వారు దృష్టి పెడితే సాధించనిది ఏదీ లేదని కొనియాడారు. దివ్యాంగులు గొప్ప త్యాగ గుణం కలవారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారి అభివృద్ధికోరకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలని, వాళ్ళ కాళ్లపై వారు నిలబడేలా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం ఒక ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, బైక్ లు, లాప్ టాప్ లు, వినికిడి యంత్రాలు వంటి వివిధ ఉపకరణాలను అందించడం జరుగుతుందని, అందులో భాగంగా అలింకో సంస్థ ద్వారా దాదాపు 63 లక్షల రూపాయల విలువచేసే సహాయ పరికరాలను కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి ఉందని, వారికి కేటాయించిన కోటా ప్రకారం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను మరియు సహకారాన్ని అందిపుచ్చుకొని అందరికీ స్ఫూర్తిదాయకంగా ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి ఎంతో విలువైన ఆస్తి అని వారి ఎదుగుదలకు సహకరించాల్సిన భాధ్యత సమాజం లో అందరిపైనా ఉందని అన్నారు. దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా స్థాయిలోదివ్యాంగులకు క్రీడలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో దివ్యాంగుల సంక్షేమానికి అన్నివిధాలుగా తన సహకారం ఉంటుందని అన్నారు. దివ్యాంగులపై సమాజంలో ఇప్పటికీ కొంత చిన్న చూపు ఉందని, ప్రతీ ఒక్కరూ భాద్యతగా వారితో ప్రేమగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క దివ్యాంగుల క్రీడల్లో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రాణించిన విజేతలను సన్మానించి వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఆయా సంఘాల జిల్లా, రాష్ట్ర స్థాయి భాద్యులను శాలువాతో సన్మానించారు.

# ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలి





**-ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని సూచించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తూ**

**-ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలి.**

**-కల్పించినమంత్రి సీతక్క.**

ఏటూరునాగారం (ములుగు) తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించాలని సూచించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని, ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఈ నెల 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జిల్లా కేంద్రంలో లీలా గార్డెన్లో క్రిస్మస్ పండగ ఉత్సవాలను నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాల వారికి సమాన హక్కులు కలిగి ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. దేశంలో ప్రపంచంలో విశ్వశాంతి కోసం ఏసుక్రీస్తు ప్రార్థనలు చేశారని, ఆయన ప్రార్థన ద్వారా శాంతి నెలకొందని తెలిపారు. దేశానికి ప్రధానమంత్రిగా కొనసాగిన మన రాష్ట్ర తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు సైతం ఏసుక్రీస్తును కొనియాడుతూ రాజ్యాంగ హక్కులను కాపాడడంలో అనేక చర్యలు తీసుకున్నారని, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులతోనే ప్రతి ఒక్కరు నచ్చిన జీవితాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు. పుట్టుక మన చేతిలో లేదని గిట్టుక మాత్రం మన చేతులను ఉందని, ప్రతి ఒక్కరు తమ ఇష్ట దైవాన్ని పూజించే హక్కు కలిగి ఉన్నారని అన్నారు. హిందువులు భగవద్గీత, క్రిష్టియన్ లు బైబిల్, ముస్లింలు ఖురాన్ లో పేర్కొన్న అంశాలను పాటిస్తారని, వారి వారి మతాలను గౌరవిస్తూ ముందుకు పోతున్న ప్రతి వ్యక్తి అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని ఉద్దేశంతో ముందుకు సాగుతూ సంక్షేమ ఫలాలను చేపడుతూ అన్ని మతాల పండుగలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందోనని, రానున్న సంవత్సరంలో జరగనున్న క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. ఎవరి విశ్వాసం వారికి ఉంటుందని ప్రతి ఒక్కరు తమ విశ్వాసాలను కాపాడుతూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ముందుకు సాగాలని అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తున్న వారు తమ పిల్లలను చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లే విధంగా అవగాహన కల్పించాలనిఅన్నారు. జిల్లాలోని తాడ్వాయి మండలంలో పురాతన శిలువలను వెలుగులోకి తేవడానికి కృషి చేస్తానని, పాస్టర్లకు గౌరవ వేతనం అందించే విధంగా చొరవ చూపడంతో పాటు చర్చి నిర్మాణాలకు సహకరిస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ , మైనార్టీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, తాహసిల్దార్ విజయభాస్కర్, పాస్టర్లు సుదర్శన్ రావు, రవి ఐజయ్య, బి. పాల్, అశోక్ అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ..



సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత నోటుబుక్స్, ఉచిత స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది..రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక)ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం..పేద విద్యార్థులకు సందయ్య చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయంకొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు..పేద విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోదించడమే మా ట్రస్ట్ ప్రాధాన్యత రవి కుమార్ యాదవ్, ట్రస్ట్ సెక్రటరీ..అధికారం ఉన్నా లేకున్నా గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత నోటుబుక్స్, ఉచిత స్టడీ మెటీరియల్ అందించడం హర్షణీయం గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం, ఖాజా గూడా ప్రభుత్వ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి,రవి కుమార్ యాదవ్,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు రేపు జరగబోయే పరీక్షలను దుష్టిలో పెట్టుకొని ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎంతో మంది ధనికులు ఉన్నారు కానీ సహాయం చేసే కొద్ది వారిలో సందెయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ తన వంతుగా. ేరాబోయే రోజుల్లో కూడా ఈ నిరుపేద విద్యార్థులకు మా ట్రస్ట్ తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేసి వారు అభివృద్ధి పథంలో నడిచే విధంగా కృషి చేస్తామని ట్రస్టు నిర్వాహకులు రవికుమార్ యాదవ్, తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాజ్ కుమార్,చంద్రశేఖర్ రెడ్డి,నరేందర్ ముదిరాజ్, కృష్ణ,నరేందర్ యాదవ్,హనుమంతు నాయక్ శ్యామ్,రమేష్,అమర్ యాదవ్, సామ్రాట్ గౌడ్ ,తిరుపతి,మల్లేష్ ,రాజు,నిర్మల ,భారతి, కల్పన మొదలగు వారు పాల్గొన్నారు..

# ఎంపీ క్యాంప్ ఆఫీసులో క్రిస్మస్ పండుగ వేడుకలు



జహీరాబాద్ తెలంగాణ పత్రికడిసెంబర్23జహీరాబాద్పట్టణంలోని ఎంపీ క్యాంప్ ఆఫీసులో క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబి ఆధ్వర్యంలో ఎంపీ క్యాంప్ ఆఫీసులో మాజీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారితో కలిసి గౌరవ పార్లమెంట్ సభ్యులు ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు వారితోపాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు

# కాకర్జాల బాధితునికి అన్ని విధాల అండగా ఉంటాం.

**-బాధితుని కుటుంబానికి కాంట్రాక్టర్ హామీ.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి 24 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం. కాకరజాల మహేష్ మినరల్స్ లో కూలీ పనికి వెళ్లిన కావాలి కృష్ణయ్య ప్రమాదవశాత్తు సిమెంట్ బస్తాలు మీద పడి గాయాలైన వార్త తెలిసిందే. కావలి కృష్ణయ్యకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూలి పనిగా వెళ్లిన ఎన్ ఎస్ జె ఎన్ ఎస్ జె కన్స్ట్రక్షన్ సంస్థ యాజమాన్యం బాధితునికి వైద్య ఖర్చులతో పాటు బాధితుని కుటుంబానికి కుటుంబ పోషణ ఖర్చులతో పాటు రోజువారి కూలీ కూడా అతనికి నయం అయ్యేంతవరకు పట్టిస్తామని కన్స్ట్రక్షన్ సంస్థ మేనేజర్ మురళి బాధ్యత కుటుంబానికి చెల్లిస్తామని హామీ ఇచ్చారని బాధితుడి అన్నయ్య మరియు కుటుంబ సభ్యులు తెలియజేశారు. కన్స్ట్రక్షన్ సంస్థ వారు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ మెడికల్ ఆసుపత్రిలో చికిత్స చేయించి బాధితుని వైద్య పరీక్షల రిపోర్ట్స్ తీసుకుని డాక్టర్లు ప్రాణానికి ఏం ప్రమాదం లేదని కొద్ది రోజులు మందులు వాడుతూ,విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ బుట్టదాఖలు



**-మేడ్చల్ నియోజకవర్గ రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి,**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)రైతులకు జాతీయ రైతు దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ మేడ్చల్ నియోజకవర్గం రైతులను దుఃఖాన్ని మిగిల్చరు అని తెలంగాణ రాష్ట్రంలో ఓట్లేసేవరకు ఇచ్చిన హామీలుబుట్టల ఓట్లు వేయించుకొని గెలిచాక బుట్ట దాఖలు చేశారు అన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కంటేస్టెడ్ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో రైతాంగంలో కేవలం 10%-20% వరకు మాత్రమే రుణమాఫీ జరిగింది,ముఖ్యంగా 1200 మంది ఉన్న ఘట్కేసర్ సొసైటీలో ఒక్కరికీ కూడా రుణమాఫీ జరగలేదు అని,జై జవాన్ జై కిసాన్ అని నినదించిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారిని మోసగించిన తీరు గానే రైతులను కూడా కాంగ్రెస్ పార్టీ మోసగించింది అని, ఘట్కేసర్ నుండి మేడ్చల్ కలెక్టరేట్ వరకు ట్రాక్టర్లపై ప్రయాణించి నిరసన తెలియజేసి జిల్లా కలెక్టర్కు రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం డైరెక్టర్ జిల్లాల పోచిరెడ్డి జిల్లా ఎస్ మోర్చా అధ్యక్షులు కరుణాకర్ రైతులు మహిపాల్ రెడ్డి బాలరాజు యాదవ్ నర్సింహులు యాదవ్ లక్ష్మణ్ యాదవ్ మధుసూదనరెడ్డి వెంకట్ రెడ్డి పద్మారెడ్డి మల్లేష్ మహేష్ రైతు నాయకులు పాల్గొన్నారు

# ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు

## - ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



( తెలంగాణ పత్రిక) వెంకటాపురం డిసెంబర్ 23 సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ కి నీటి సౌకర్యం లేని ఆదివాసి పోడు సాగు భూములకు పంట బోర్లు, త్రీఫేస్ కరెంట్ సౌకర్యం అందించుట మరియు వెంకటాపురం( జెడ్) సర్వేనెంబర్ 68 లో ప్రభుత్వ భూములను ఆక్రమించి బహుళ నిర్మాణాలు చేస్తున్న గిరినేతరులపై చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ వెంకటాపురం (మం) అలుబాక ((గ్రా,పం,) ముత్తారం గ్రామంలో ఆదివాసులకు 250 ఎకరాల పోడు భూములపై పట్టా కలిగి ఉన్నారు. ఆ భూములకు నీటి సౌకర్యం లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సౌకర్యం లేని ఆదివాసి పోడు సాగు భూములకు పంట బోర్లు, త్రీఫేస్ కరెంటు సౌకర్యం అందించాలని కోరారు. 5వ షెడ్యూల్ భూభాగంలో భూప్రక్షాళన పేరుతో గిరిజనేతరులు ప్రభుత్వ భూములను అక్రమంగా 1/70 చట్టం, పేసా చట్టాలకు విరుద్ధంగా అక్రమ పట్టాలు పొందారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం(జడ్) సర్వేనెం 68 ప్రభుత్వ భూములలో క్రయవిక్రయాలు చేస్తూ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్న మండల రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు, నీటి సౌకర్యం లేని ఆదివాసి పోడు సాగు భూములకు పంట బోర్లు త్రీఫేస్ కరెంట్ సౌకర్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, మీడియం అర్జున్, చంధ సూరిబాబు, బాడిశ కన్నయ్య,మడకం రమేష్ , తలండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పివి రావు కాక వెంకటస్వామి వర్ధంతి

## - ఖమ్మం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది



మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పివి రావు 19వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొప్పుల లక్ష్మీనరసింహారావు ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావాలని స్వర్గీయ పివి రావు మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని పివి రావు కూడా లెక్కచేయకుండా మాలల హక్కుల కోసం ఎంతో కష్టపడి సుప్రీంకోర్టులో వేసిన వర్గీకరణ 2004లో కొట్టేసిన ఘనత పివి రావు దక్కిందని అన్నారు. కొన్ని దుర్మార్గ శక్తులు ఎస్సీ వర్గీకరణ పేరుతో ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని కొప్పుల అన్నారు. దళితుల మధ్య చిచ్చుపెట్టిన ఏ పార్టీ అయినా భూస్థాపితం కావలసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల పెద్దలు గుంతేటి వీరభద్రం ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు లింగాల రవికుమార్ పేరం మల్లయ్య దాసరి శ్రీను, గుండమల్ల అంజి నల్లపు రమేష్ దారా సంజీవరావు కొరివి దయానంద్ తదితరులు పాల్గొని కార్యక్రమ లో పాల్గొన్నారు

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్య క్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్య క్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 175 దరఖాస్తులు కలెక్టర్ కు అందజేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్లాత్ బ్యాగులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, హన్మకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, సి పి ఓ. సత్యనారాయణ రెడ్డి ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిషప్ ఉడుముల బాల కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని...



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక) ఫాతిమా నగర్ బిషప్ హౌస్ లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించిన క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాల మరియు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి. ఫాతిమా నగర్ బిషప్ హౌస్ లో వరంగల్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు %ు% హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నాయిని రాజేందర్ రెడ్డి క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల కి శాలువాతో సన్మానించి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాలా కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను చిన్న, పెద్ద బీద, ధనిక తార తమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని, క్రైస్తవులు ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో పీసీసి సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు , టిపిసిసి ఎస్.సి. డిపార్టుమెంటు ప్రధాన కార్యదర్శి ఎం.పి. ఆనంద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అంకుష్, షేక్ అమర్, రెడ్ క్రాస్ సభ్యులు బిళ్ళ రమణా రెడ్డి, దయాసాగర్, గజపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి...

## - జిల్లా కలెక్టర్. రాజీవ్ గాంధీ హనుమంతు...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 22ప్రజావాణి కి భారీగా ఫిర్యాదులు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 149 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి...

## - జిల్లా కలెక్టర్ డా.. సత్య శారద

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)జిల్లాలో మత్తు పదార్థాలు, మారక ద్రవ్యాల నిరోధకాన్ని సమిష్టి కృషిచేసి యువత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డా.. సత్య శారద పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు. విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ కి సూచనలు చేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించే ఇలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి (ఇంచార్జ్)మాధవ రావును ఆదేశించారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా ఏవైనా చర్యలు తీసుకునేందుకు తరచూ తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమామస్పద మైన రైతులు ఉన్నట్లైతే కౌన్సిలింగ్ ఇప్పించాలనిజిల్లా వ్యవసాయ అధికారి అనురాధ కి సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, నర్సంపేటఆర్డిఓ లు, సత్యాపాల్ రెడ్డి, ఉమారాణి, డిసిపి ఈస్ట్ జోన్ రవీందర్, ఏసిపిలు మామునూర్ తిరుపతి, సైదులు, కిరణ్ కుమార్, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తుంబూరు దయాకర్ రెడ్డి గారి మనవడిని ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి...



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 23) ఖమ్మం: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మనవడు ( పెద్ద కూతురి కుమారుడు ) అన్నప్రాశన వేడుకకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నగరంలోని గొరిల్లాపార్క్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ రఘురాం రెడ్డి వెళ్లి.. దయాకర్ రెడ్డి , రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు తదితరులతో కలిసి చిన్నారిని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి బహు బాషా కోవిదుడు పివి. నరసింహా రావు..

## - ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞాశాలి బహు భాష కోవిదుడు పి.వి. నరసింహ రావు వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ ఏం.పి. కడియం కావ్య మరియు వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్ నాగరాజులు పి.వి. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హన్మకొండ బస్టాండ్ వద్ద ఉన్న పి.వి. కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సబ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడ గలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు, ఆర్ధశాస్త్రం, చరిత్ర, చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి అని ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచ్చారు.ఏం.పి. కడియం కావ్య మాట్లాడుతూ ఆయన హయాం లోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్థులకి రెసిడేన్సీయల్ విద్య ను ప్రారంబించారు. దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టిన దేశ ఆర్ధిక వ్యవస్థను



సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి అని అన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ పార్టీకి కష్ట కాలంలో అండగా, అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ, ఆర్థిక మాంద్యం లాంటి సంఘటనలు ఎదుర్కొన్న సమర్థ తమైన నాయకుడు పి.వి. నరసింహ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ బంక సంపత్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు బొమ్మతి విక్రం, విజయ్ కుమార్, బిళ్ళ రమణా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, డాక్టర్ పులి అనిల్ కుమార్, గుంటి కుమార్, గుంటి స్వప్న, టి. మేరీ, లహరి, మొహమ్మద్ జాఫర్, బి. కుమార్ యాదవ్, అన్నేశ్వరపు సురేందర్, టి. మనోహర్, వల్లపు రమేష్, షేక్ అజ్గర్, బి శ్రీధర్ యాదవ్, నాగ సోమేశ్వర్, వీసం సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ ఖుర్షీద్, మాడిశెట్టి సతీష్ , హరి సింగ్, వినయ్, మొహమ్మద్ గౌస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లోని స్వయంభు కాలభైరవ స్వామికి తెలుగు బుల్ ఆఫ్ ఇండియాలో చోటు...





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)స్వయంభుగా వెలిసిన కాలభైరవ స్వామి జయంతి ద్వితీయ బ్రహ్మోత్సవ సందర్భంగా ఘనంగా నిర్వహించారు. నేడు బహుళ అష్టమి సందర్భంగా వెంకటరమణ శర్మ కన్నయ్య పంతులు ఆధ్వర్యంలో విశేష కాలభైరవ హోమం అశేష భక్తుల మధ్యన విశేషంగా జరుపబడింది, ఉదయము 9:35కు అష్ట కాలభైరవ హావనం బలి ప్రధానము పూర్ణహుతి ప్రధాన కలశ సంప్రోక్షణ, 11 5 నిమిషాలకు శివపార్వతి కళ్యాణ మహోత్సవము అన్న ప్రసాద వితరణ, సాయంత్రం 5:00 గంటలకు గణపతి ఆరాధన స్వామివారి పల్లకి సేవ మహా జ్వాలతోరణం అత్యంతవైభవంగా నిర్వహించబడ్డాయి,బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంలో తెలుగు బుల్ ఆఫ్ ఇండియా ఫౌండర్ చైర్మన్ చింతపట్ల వెంకటాచారి, తెలుగు బుల్ ఆఫ్ ఇండియాలో చోటు దక్కిన సర్టిఫికెట్ ని ఆలయ కమిటీకి ఇచ్చారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ లో స్వయంభు కాలభైరవ స్వామి విశిష్టత గురించి తెలుసుకున్నాము.స్వయంభుగా( రాయి కి ) గుండుకు వెలిసిన కాలభైరవ స్వామి 500 సంవత్సరాలకు పైగా వెలిసినదిగా పురావస్తు శాఖ వారు నిర్ణయించారు,పురావస్తు శాఖ తెలిపిన ఆధారంగా తెలుగు బుల్ ఆఫ్ ఇండియాలో చోటు దక్కింది. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ యాదగిరిగుట్ట లోని లక్ష్మీ నరసింహ స్వామి వలె ఉప్పల్లోని కాలభైరవ స్వామి స్వయంభు రాయి గుండులో వెలిశాడని, 15 కోట్ల రూపాయలతో ఈ దేవాలయాన్ని నిర్మించనున్నట్లు, కాశీలోని దేవాలయం వలె ఇక్కడ కూడా లోపలికి రాగానే అలాగే కనపడుతుందన్నారు స్వామి వారిని దర్శించుకొని చిత్త శుద్ధితో కోరికలు కోరుకున్న వారికి కచ్చితంగా కోరికలు నెరవేరుతాయని భక్తులు తెలియచేస్తున్నారు. తాత ముత్తాతల నుండి ఇక్కడ దర్శించుకోవడం జరుగుతుందని భక్తులు తెలిపారు,

# అన్యాక్రాంతమైన ధర్మ చెరువు.. గ్రామంలో వచ్చింది భూమికి కరువు..!

ఒకప్పుడు ఇక్కడ ఒక చెరువు ఉండేది.. అప్పుడు వర్షపు నీరు ఇటుగా ప్రవహిస్తుండేది.. ఆ రోజులలో అటుగా రాకపోకలు సాగడం చాలా కష్టం అయ్యేది.. వర్షాకాలం వస్తే మన ఊరిలో ఈ చెరువు వరదతో పొంగిపోయేది.. మనం అప్పుడు ఇక్కడ చేపలు పట్టేవాళ్ళం.. పశువులకు నీరు తాగించేవాళ్ళం.. బట్టలు పిండుకొనే వాళ్ళం.. మన ఊరి ఆనవాళ్ళలో ఈ చెరువు ఒకటి.. అనే మాటలు ప్రతి గ్రామంలో వినిపిస్తూ ఉంటాయి.. కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామంలో ధర్మ చెరువు పేరు గల ఒక చెరువు ఉండేది అని.. అది ఇప్పుడు పూర్తిగా కొంతమంది బడాబాబుల అధీనంలోకి వెళ్ళింది అని.. ఇక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు.. తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది.. "హైడ్రా" దీని గురించి తెలియని వారు ఎవరన్నా ఉన్నారంటే అది అతిషయోక్తి అవుతుంది.. రాజధాని నడిబొడ్డున అన్యాక్రాంతం అయినా చెరువులను కాపాడాలనే ఒక ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు ప్రకటించారు. అదే దిశగా ప్రభుత్వం అడుగులు కూడా వేస్తుంది. ప్రజలందరూ ఈ అంశాన్ని గమనిస్తూ వస్తున్నారు. అలాంటి చర్యలను ప్రభుత్వం గ్రామాల్లో కూడా కొనసాగిస్తే బడా బాబుల ఆదీనంలోకి వెళ్లిన చెరువు శిఖాలు తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే బాగుండునేమో అనే అభిప్రాయం బొబ్బాయిపల్లి గ్రామంలో వినిపించడం గమనార్హం. ఈ గ్రామంలో అన్యాక్రాంతం అయినా ధర్మ చెరువు వ్యవహారం విషయంలో "తెలంగాణ పత్రిక" అందిస్తున్న ప్రత్యేక కథనం..

- గ్రామాభివృద్ధిలో మునిగిన ధర్మ చెరువు..!?
- గతంలో జరిపిన సర్వే వివరాలు ఎక్కడో..!?
- బ్రహ్మోత్సవాలకు భక్తుల విలవిల..!?
- పేదోడికి ఒక న్యాయం..! పెద్దోళ్లకు ఒక న్యాయమా..!
- రెవెన్యూ అధికారులు ఇకనైనా స్పందిస్తారా..!?

కుకునూరుపల్లి, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక): గతంలో బొబ్బాయిపల్లి గ్రామంలో ధర్మ చెరువు అనే పేరుగల ఒక చెరువు ఉండేది. దానికి ఆనుకొని కొందరు వ్యక్తుల వ్యవసాయ భూములు ఉండేవి. రైతులు తమ స్వంత భూమిలో వ్యవసాయం చేసేవాళ్ళు.. కాలానుగుణంగా భూముల ధరలకు రెక్కలు రావడంతో ఇక్కడ కొందరు చెరువు శిఖాలను చదును చేసి కొంత వ్యవసాయం కోసం వాడుకుంటూ, కొంత గెస్ట్ హౌస్ ల నిర్మాణం చేస్కోవడం గమనార్హం. ఇది డబ్బు పలుకుబడా, అధికారుల అండనా, ఎవరు ఏం చేస్తారులే అనే తెగింపా అర్థంకాని ప్రశ్న.

## గ్రామాభివృద్ధిలో మునిగిన ధర్మ చెరువు..!?..

గడిచిన పదేళ్ల కాలంలో బొబ్బాయిపల్లి గ్రామంలో ఎంతో అభివృద్ధి జరిగింది.. ఇటు వ్యవసాయంలో కానీ, అటు ప్రభుత్వ%శీ%చేసే అభివృద్ధిలో కానీ, ఇటు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కూడా ఈ గ్రామంలో ఎంతో అభివృద్ధి జరిగింది. ఒకప్పుడు వేళల్లో, లక్షల్లో ఉన్న ఇక్కడి భూములు ధరలు ప్రస్తుతం కోట్లకు చేరింది. గ్రామంలో అన్ని వైపుల రోడ్ల నిర్మాణం కూడా జరిగింది. ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన కొండపోచమ్మ దేవాలయం కూడా ఇదే గ్రామానికి ఆనుకొని ఉండడం పెద్ద విశేషం. అటు రాజీవ్ రహదారి కూడా ఇక్కడి నుండి కేవలం మూడు కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. అన్ని బాగానే ఉన్న ఈ గ్రామంలో ప్రభుత్వ భూమికి చాలా కొదవ ఏర్పడింది. అద్భుతంగా పంటలు పండించే ఈ గ్రామంలో పంటలు పండాక ఆరబెట్టడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసే కల్లాలు లేక రైతులు వరి పంటను రోడ్డుపై ఆరబెడుతున్నారు. రైతులకు కల్లాలు మాత్రం లేవు. ప్రభుత్వ, చెరువు శిఖాలలో గెస్ట్ హౌస్ ను మాత్రం కొంతమంది ప్రయివేట్ వ్యక్తులు నిర్మాణం చేసుకున్నారని రైతులు వాపోతున్నారు. రోడ్డుపై అరబోసిన ధాన్యం కుప్పలపై ద్విచక్ర వాహనాలు ఎక్కి కొందరు మృత్యుడిలోకి జారుకున్న సంఘటనలు గతంలో బొబ్బాయిపల్లి, కొండపోచమ్మ రోడ్డులో ఎన్నో జరిగాయని రైతులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో అభివృద్ధి జరిగిన మాట వాస్తవమే కానీ మా బాల్యంలో ఇక్కడ ఉండే ధర్మ చెరువులో కొంత భాగం కొంతమంది పెద్దమనుషుల చేతిలోకి వెళ్లిందని వారు మాట్లాడుకుంటు మదనపతున్నారు. ప్రశ్నిద్దామా..!? అంటే పెద్దవాళ్ళతో తమకెందుకు..!? బిక్కు బిక్కు మంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాం..!? అని పలువురు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## గతంలో అధికారులు జరిపిన సర్వే వివరాలెక్కడ..!?..

గతంలో ధర్మ చెరువు విషయంలో కొన్ని సార్లు బొబ్బాయిపల్లి గ్రామానికి చెందిన కొంతమంది నుండి ఫిర్యాదులు వెళ్లాయి. నాడు కొంతమంది అధికారులు తూ.. తూ.. మంత్రంగా సర్వే జరిపి చేతులు దులుపుకున్నారని ఇక్కడి రైతులు చెప్తున్నారు. గతంలో జరిగిన సర్వే వివరాలు అధికారులు బయటపెట్టాలని, లేకపోతే మళ్ళీ సర్వే జరిపి వివరాలు బహిర్గతం చేయాలనే వాదన వినిపిస్తుంది. ఇంతకముందు ఉన్న భూమిని ప్రభుత్వం ఆధీనంలోకి తీస్కొని, దానిని వినియాగంలోనికి తేవాలని రైతులు కోరుతున్నారు. అధికారులు సర్వే జరిపినప్పుడు మాత్రమే కనిపించారని, ఆ తర్వాత ఇటు వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు గతంలో జరిపిన సర్వే కంటితుడుపు చర్యేనా..!? అని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు సర్వే జరిపాము అనే సంకేతం మాత్రమే ఇవ్వడం కోసం సర్వే జరిపారా..!? అనే మరో ప్రశ్న ఉత్పన్నం అవుతుంది.

## బ్రహ్మోత్సవాలకు భక్తుల విల విల..!?..

ధర్మ చెరువు ప్రాంతంలో బొబ్బాయిపల్లి గ్రామానికి సంబంధించిన మూడు సామాజిక వర్గాల దేవాలయాలు ఉన్నాయి. ప్రతియేటా ఇక్కడి ప్రజలు భక్తి శ్రద్దలతో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. యాదవ సామాజిక వర్గం అధికంగా ఉండే ఈ గ్రామంలో యాదవులు ప్రతియేటా ఇక్కడి ఘనంగా బీరప్పకు సంబందించి పెద్ద ఎత్తున పండుగను జరుపుకుంటారు. మూడు సామాజిక వర్గాల దేవాలయాలు ఇక్కడే ఉండడంతో ఈ ప్రాంతం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అంత బాగానే ఉన్న గ్రామం అంత బోనాల పండుగను జరుపుకొనే సందర్భంలో భక్తులు ఇక్కడ స్థలం ఇరుకుగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల పార్కింగ్, పండుగ సందర్భంగా దేవాలయాల వద్ద అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. దానికి ఆనుకొనే ఉన్న ధర్మ చెరువు భూమి ఒక్కరికి వినియోగం వచ్చే విధంగా కాకుండా అన్ని సామాజిక వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా ఉంటే తమ దేవాలయాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం లేకపోలేదనే అభిప్రాయాన్ని ఇక్కడి భక్తులు, ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. స్వరాష్ట్ర సాధనలో దేవాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వాలు ఇక్కడ కూడా గడిచిన పదేళ్లలో నూతన దేవాలయాల నిర్మాణాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాయి. అదే విధంగా దేవాదాయ, ధర్మదాయ శాఖలు ఇక్కడ మరింత దృష్టి సారించి ఇతరుల ఆదీనంలోకి వెళ్లిన ప్రభుత్వ భూమిని దేవాలయల ఆదీనంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తే బ్రహ్మోత్సవాల సందర్భంగా తాము ఎదురుకుంటున్న సమస్య





పరిష్కారం అవ్వడమే కాకుండా, అన్యాక్రాంతం ఐన ప్రభుత్వ భూమిని రక్షించే ప్రయత్నం కూడా చేసినట్లు అవుతుందని ఇక్కడి ప్రజలు భవిష్యత్తు అవసరాలను అంచనా వేసి కోరుతున్నారు. ఈ విషయంలో దేవాదాయశాఖ ఎలా స్పందిస్తుందో చూడాలి మరి.

## పేదోడికి ఒక న్యాయం..!? పెద్దోళ్లకు ఒక న్యాయమా..!?..

పేదవాడు తనకు దిక్కు లేక ఎక్కడన్నా కొంత ప్రభుత్వ భూమిలో చిన్న గుడిసె నిర్మాణం చేసుకున్న సంఘటన సమాచారం తెలిసిన వెంటనే జెట్ స్పీడ్లో అధికారులు అక్కడ వాలిపోతారు. ఎవరన్నా చిన్న ఇల్లు నిర్మాణం చేసుకుంటే దాన్ని కూలగొట్టడం కోసం ఏకంగా జేసీబీలనే వెంటబెట్టుకొని బయలుదేరుతారు. కొందరు అధికారులు. అక్కడ శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉంటే పోలీసు వారిని కూడా రావలసిందిగా సంబంధిత అధికారులు పురమాయిస్తారు. నిర్దాక్షిణ్యంగా అక్కడ జరిగిన నిర్మాణలు తొలగించి అధికారులు తమ విధిని నిర్వర్తించామని ఒక ప్రకటన చేసి వెళ్ళిపోతారు. నిర్మాణాలు చేసుకున్నవారికి అధికారులు తొలగించడానికి ఎలాంటి సమయం ఇవ్వరు. నిర్మాణాలు తొలగించే టప్పుడు పేదవాడి నోటి నుండి ఒక పిలుపు వినిపిస్తుంది. "అయ్యా మీ దయ" అనే పిలుపు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా వినిపిస్తుంది. కానీ వాళ్ళ అరుపులు, కేకలు ఏ అధికారికి వినపడవు. కంటినుండి వచ్చే కన్నీటి ధారలు ఎవరికి కనిపించవు. చట్టాలపై పేదవాడికి అవగాహన లేని సందర్భంలో ప్రభుత్వ స్థలంలో అలాంటి నిర్మాణం చేపడతారు. పేదవాళ్ళ విషయంలో ఇలా ప్రవర్తించే ప్రభుత్వ యంత్రాంగం పెద్దోళ్ల విషయంలో ఇలా వ్యవహారిస్తే తమ గ్రామంలో ఉండే ధర్మ చెరువు అన్యాక్రాంతం కాబడి పెద్దోళ్ల చేతిలోకి వెళ్లేదా..!? అని బొబ్బాయిపల్లి గ్రామ ప్రజలు తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. పేదోళ్ల విషయంలో అధికారులు వ్యవహారం చేసే తీరు పెద్దోళ్ల విషయంలో ఒక్క శాతం చేసిన నేడు ప్రభుత్వ భూములుగా పిల్వబడే చెరువు శిఖాలు పరాయి వ్యక్తుల కబ్జాలోకి వెళుతుండేనా..! ఫలితంగా నేటి ప్రభుత్వం "హైడ్రా" తెస్తుండేనా అని ఇక్కడి ప్రజలు ప్రశ్నినిస్తున్నారు. ఇకనైనా అధికారులు తమ విధి నిర్వహణలో నిష్పక్ష పాతంగా వ్యవహరించి, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ఇకనైనా స్పందిస్తారా..!?..

రాష్ట్రంలో అధికారం మారినప్పుడల్లా మారిన ప్రభుత్వాలకు ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో ఒక పాలసి ఉంటుంది. అదే విధంగా ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రభుత్వ భూములను, చెరువులను, కుంటలను అన్నింటిని సంరక్షణ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. హైదరాబాద్ నడిబొడ్డున చెరువులను ఆక్రమించి కట్టుకున్న కోట్ల విలువ చేసే బంగ్లాలను ప్రభుత్వం పేద, ధనిక అని చూడకుండా కూల్చివేయడం జరుగుతుంది. దాని ద్వారా రేవంత్ సర్కార్ ఆక్రమణ దారుల పట్ల ఉక్కుపాదం మోపుతామని చెప్పకనే చెబుతున్నట్లు కనిపిస్తుంది. అదే విధానం గ్రామాల్లో కూడా పటిష్టంగా అమలు చేసి, కబ్జాలోకి వెళ్లిన చెరువు శికాలను, కుంటలను, చెరువులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే బాగుండునేమో అని ఇక్కడ వేయి కన్నులతో వేచిచూస్తున్నారు. చూడాలి మరి ధర్మ చెరువు విషయంలో సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో. ప్రజల అభిప్రాయాలను, ఆలోచనను ఎంత మేర పరిగణలోకి తీస్కుంటారో. ధర్మ చెరువులో అసలు ఉన్న భూమి ఎంత..!? కబ్జా లోకి వెళ్లిన భూమి ఎంత..!? అనే ప్రజల ప్రశ్నలకు జవాబు దొరకాలంటే గ్రామస్తుల సమక్షంలో బహిరంగ సర్వే జరిపి నిజా నిజాలను నిగ్గుతేల్చాలని ప్రజల నుండి బలమైన డిమాండ్ వినిపిస్తుంది. చూడాలి మరి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉన్నంత చిత్తశుద్ధిగా అధికారులు ఉన్నారా..!? లేదా..!? అనే ప్రశ్నకు సమాధానం దొరకాలంటే ధర్మ చెరువు విషయంలో రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వే జరిపి పూర్తి నివేదికను బహిర్గతం చేసే సమయం కోసం గ్రామస్తులు వేచి చూడాలిసిందే.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని



- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23: సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తదితర సమస్యలపై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు సాధ్యా సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు (84) అర్జీలు ప్రజావాణిలో రావడం జరిగాయని తెలిపారు. అర్జీ దారు దరఖాస్తు పై తీసుకున్న చర్యల గురించి దరఖాస్తు దారునికి తెలియపరచాలని అన్నారు.

# సెలబ్రేషన్ టౌన్ ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 22నిజామాబాద్ నగరంలోని వేణుమాల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన సెలబ్రేషన్ టౌన్ రెస్టారెంట్ ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన స్వచ్ఛమైన ఆహార పదార్థాలను అందిస్తూ, సరసమైన ధరలకు రెస్టారెంట్ ను నడపడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగం రాలేదని మనస్తాపం చెందకుండా నిరుద్యోగులు సొంత వ్యాపారాలు చేసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా సెలబ్రేషన్ టౌన్ రెస్టారెంట్ యజమాన్యానికి ఎమ్మెల్యే ధనపాల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# డబ్ల్యూ.ఏ.టి.జి ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

- సంస్థను అభినందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి..
- మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపు..

చిగురుమామిడి,డిసెంబర్23(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ కు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ వారు దాదాపు లక్ష 5వేల రూపాయల విలువ గల రిఫ్రిజిరేటర్,వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేయగా వాటిని తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.వాషింగ్టన్ లో ప్రవాస తెలంగాణ వాసులు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ను 2014లో స్థాపించి,సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను అమెరికాలోని పిల్లలు తెలుసుకునేలా తెలంగాణ ఏర్పాటు దినోత్సవం,బతుకమ్మ సంబరాలు,వన భోజనాలు ఇతర



కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి పన్యాల రాజశేఖర్ రెడ్డి తెలిపారు.వాటితోపాటు తెలంగాణ వ్యాప్తంగా వాట్ జీ హెరీప్ ప్రోగ్రాం ద్వారా ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందజేస్తున్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చైర్మన్ తిరుపతి రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు.విదేశాలలో ఉండి కూడా వారు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రేమతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు పన్యాల నాగార్జున్ రెడ్డిని,ఉపాధ్యక్షుడు రాజేష్ ను,ప్రధాన కార్యదర్శి ఐలేని



గిరీష్ రావును మండల ప్రజలు అభినందిస్తున్నారు.పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పావని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అర్జిత్ కౌర్, అసోసియేషన్ ప్రతినిధి పన్యాల రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,గజ్జెల రాములు,ఎలగందుల లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చింత కుమారస్వామిపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసుతో పాటు, అట్రాసిటి కేసు నమోదు చేయాలి....

-నీరు గారి పోతున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం!

-నిందితులను అరెస్టు చేయడంలో పోలీసులు విఫలం!

-రాజకీయ ఒత్తిడికి లోను కాకుండా నిందితులను వెంటనే అరెస్టు చేయాలి!

లేని పక్షంలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం!

-డిబిఎఫ్, కెవిపిఎస్ ఎస్ ఎస్ బి ఎం,డిహెచ్పిఎస్ నాయకులు చుంచు రాజేందర్, ఆరూరి

-కుమార్,కొంగర అనిల్ కుమార్ సంగీ ఏలేందర్!

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)బ్రతుకు తెరువు కోసం గత 15 సంవత్సరాలుగా బండ కొట్టుకొని జీవిస్తున్న నిరుపేద దళితుడైన చింత కుమారస్వామిని బండ కొట్ట వద్దని అడ్డగించి దాడి చేసి గాయపరిచి ఇంటిపై దాడి చేసి వస్తు సామాగ్రిని ధ్వంసం చేసి బలవంతంగా భార్యా భర్తలను కాళ్లు మొక్కించుకున్న 60 మంది వడ్డెర కులానికి చెందిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంతోపాటు హత్యాయత్నం కేసును నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ కెవిపిఎస్, యస్ యస్ బి ఎం, డి హెచ్ పి ఎస్ ఇతర దళిత సంఘాల నాయకులు చుంచు రాజేందర్ ఆరూరి కుమార్ కొంగర అనిల్ కుమార్ సంఘీ ఏలేందర్ లు డిమాండ్ చేశారు. సోమవారం కరీమాబాద్ బీరన్న కుంటలో బాధిత కుటుంబాన్ని కలిసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చింత కుమారస్వామిని కులం పేరుతో దూషించి బండ కొట్టవద్దు అని హెచ్చరించడంతో పాటు దాడి చేసి గాయపరిచారని అనంతరం ఇంటిపై వడ్డెర కులస్తులు దాడి చేసి బలవంతంగా కాళ్లు మొక్కించుకొని అవమానపరిచారని దీనిపై ఈనెల 16వ తేదీన స్థానిక మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసినప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయకుండా తాస్తారం చేస్తున్నారని ఫలితంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నీరు గారి పోతుందని ఆరోపించారు. నిందితులకు రాజకీయ



అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గకుండా, నిందితులపై హత్యాయత్నం కేసుతోపాటు పాటు అట్రాసిటీ కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, దళిత సంఘాల నాయకులు పోలేపాక మల్లేశం, లింగాల రాజన్ బాబు, రాయపూర్ గోపాల్, కొలిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా ఇసుకసురుల దందా..!?




## నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో ఎంచక్కా రవాణా..? - నిద్రమత్తులో రెవెన్యూ అధికారులు..?

**మహబూబాబాద్ (ప్రతినిధి, డిసెంబర్ 22( తెలంగాణ పత్రిక):** సొంత ట్రాక్టర్‌కలిగి ఉండి, పేరు పలుకుబడి కలిగి ఉన్న నాయకులతో మంచి పరిచయం ఉంటే చాలు ఇసుక దందా రాత్రి పగలు అని తేడా లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఏదేచాగా సాగుతున్న ఇసుక రవాణా దందా.... ఇసుకసురుల ఇసుక ట్రాక్టర్ లను ఏ అధికారి కూడా తనిఖీ చేయకుండా అటుపక్కే ముఖం చూపించకుండా ఏమీ తెలియనట్టు ఉంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా ఆపిన తెలిసిన నాయకులతో అధికారులకు వారి పలుకుబడిన ఉపయోగించి ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ వాహనాలను విడిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ప్రతిరోజు కేసముద్రం ఇనుగుర్తి మండల కేంద్రాలలో చోటుచోటు చేసుకుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇసుకను సమీప వాగుల నుండి నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో రాత్రిపగళ్ళు అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తూ అవసరమైన వారికి 5000/-నుండి 6000/-వరకు అమ్ముకుంటూ సొమ్ము సొమ్ము చేసుకుంటున్నారని. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఇసుక ట్రాక్టర్ లను పట్టుకొని సీజ్ చేసిన సంఘటనలు ఇప్పటివరకు జరగలేదని పలువురు ఆశ్చర్యం వ్యక్త పరుస్తున్నారు. కొంతమంది ఇసుక సురులు తమ పలుకుబడి తో పైరవీలు చేసిన వారి దంతాలకు అడ్డు రాకుండా ముడుపులు ముట్ట చెబుతున్నారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

ఎదోచ్ఛగా ఇసుక దందా లు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై రెవెన్యూ అధికారులపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ప్రజలు చర్చ నీ అంశంగా భావిస్తున్నారు.. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న బడా బాబులపై అదేవిధంగా వారికి సహాయ సహకారాలు అందిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో స్వశక్తితో ఎదగాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 23:-** సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'లోకల్ ఫర్ వోకల్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈడిఐఐ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆరు మండలాల స్వయం సహాయక సంఘ మహిళలు చేతివృత్తులు, ఆహార పదార్థాలు, నిత్యావసర సరుకుల తయారీ, ప్యాకింగ్ పై శిక్షణను పూర్తి చేసుకొని వారు తయారు చేసిన వస్తువుల స్టాళ్ళను రిబ్బన్ కత్తిరించడం ద్వారా ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆర్థికంగా బలపడాలని తెలిపారు. మహిళా స్వయం సంఘాలలో చేరడం ద్వారా మహిళా సాధికారత సాధించవచ్చునని తెలిపారు. పొదుపు ఆవశ్యకతను మహిళలకు కలెక్టర్ వివరించారు. మహిళలు శిక్షణను పూర్తి చేసుకొని తయారు చేసిన వస్తువులను ఒకచోట అమ్మేందుకు వీలుగా తగు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. స్వయం సహాయక మహిళలు తయారు చేసిన వస్తువులను పరిశీలించి నాణ్యవంతంగా ఉన్నాయని అభినందనలు తెలియజేశారు. మహిళా స్వయం సంఘాల ఉత్పత్తులు కేవలం జిల్లాకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సప్లై చేసే విధంగా ఎదగాలన్నారు.








మహిళా స్వయం సంఘాలకు శిక్షణను ఇచ్చిన ఈడిఐఐ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వాలు మహిళల ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగపరుచుకొని అన్ని రంగాలలో ఉన్నతంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు, సిడిపిఓ నాగమణి, లక్ష్మణచందా ఎంపీడీవో రాథోడ్ రాధ, ఈడిఐఐ ప్రాజెక్టు అధికారి భూపతి, మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## అనుమతులు లేని అమృత న్యూరో హాస్పిటల్

# మూసివేయ్యాలని కలెక్టర్ ఫిర్యాదు..

### - టి ఆర్ ఎస్ వి జిల్లా విద్యార్థిసంఘ నాయకులు కాసర్ల ప్రవీణ్ కుమార్




**హుజురాబాద్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట పట్టణంలోని ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్నటువంటి అమృత న్యూరో హాస్పిటల్ ను మూసివేసి యాజమాన్యంపై మరియు డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేసిన టి ఆర్ ఎస్ వి జిల్లా విద్యార్థిసంఘ నాయకులు కాసర్ల ప్రవీణ్ కుమార్ గతంలోనే అమృత కార్డియాలాజి మరియు న్యూరో పేరుతో ఉన్న హిస్పిటల్ మూసివేసినట్టు జిల్లా వైద్య అధికారులకు తెలిపి మళ్ళీ అమృత న్యూరో హిస్పిటల్ పేరుతో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా పేద ప్రజల అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకొని అధిక ఫీజులతో అనవసరపు టెస్టుల పేరుతో అక్రమంగా పైసలు దోచుకుంటున్నారుఅని తెలుపుతు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కరీంనగర్ ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా ప్రైవేట్ హాస్పిటల్ వారికీ సహకరిస్తూ వస్తున్నారు అని తెలుపుతు అనుమతులు లేకుండా నడుస్తునటువంటి అమృత న్యూరో హాస్పిటల్ పై మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది వారు పేర్కొన్నారు. వెంటనే ఈయొక్క హాస్పిటల్ ను మూసివేసి పేద ప్రజలకు న్యాయం చేయకపోతే



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు ని కలిసి ఈయొక్క అక్రమంగా నడుస్తున్నటువంటి అమృత న్యూరోహాస్పిటల్ పై మరియు వీరికి సహకరిస్తున్న అధికారులపై ఫిర్యాదు చేయడం జరుగుతుంది అని వారు తెలపడం జరిగింది.




# సాంస్కృతిక సారధి కళాకారుల సమీక్ష సమావేశం

**సిరిసిల్ల, డిసెంబర్ 23,(తెలంగాణ పత్రిక):**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సాంస్కృతిక సారధి కళాకారుల సమీక్ష సమావేశం పాల్గొన్న సారధి చైర్మన్ డాక్టర్ జి వి వెన్నెల గద్దర్.. హైదరాబాదులోని మాదాపూర్ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఈరోజు సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ జి వి వెన్నెల గద్దర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సాంస్కృతిక సారధి పనిచేస్తుందని అందులో కళాకారులు చురుకుగా పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు కళాకారుల జీతాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతినెల 10వ తారీఖు లోపు జీతాలు వేసే బాధ్యత నేను తీసుకుంటున్నానని సారధి చైర్మన్ అన్నారు సారధిలో పనిచేస్తూ చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా అన్నారు సారధిలో పనిచేస్తున్న పురుష కళాకారులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కొనసాగించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా అన్నారు ప్రతి జిల్లాకు వెహికల్ సౌకర్యం అదేవిధంగా సౌండ్ సౌకర్యం కల్పించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ప్రతి సంవత్సరం సాంస్కృతిక సారధిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు స్త్రీ మరియు పురుషులకు రెండు అవార్డులు సారధి నుండి ఇవ్వడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పి అన్నారు ప్రతి జిల్లా నుండి కళాకారులు యూట్యూబ్ ఛానల్ జిల్లాల వారీగా తెరిచి జిల్లాలో పనిచేస్తున్న సాంస్కృతిక సారాదుల ప్రదర్శనలు అందులో అప్లోడ్ చేయవలసిందిగా కోరారు ఉద్యోగుల సాధారణ బదిలీలు 15



రోజుల్లో చేపడుతామని అన్నారు ఆరోగ్యానికి సంబంధించిన మెడికల్ ఇన్సూరెన్స్ గురించి కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో మీరు పనిచేస్తున్న సమయంలో డ్రెస్ కోడ్ మరియు ఐడి కార్డ్స్ తప్పకుండా ధరించవలెనని అన్నారు ప్రతి జిల్లాకు ఒక ఆడిటోరి అని ఏర్పాటు చేసి సాంస్కృతిక సారధికి ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు సాంస్కృతిక సారథులు వివిధ పార్టీలకు ప్రచారం చేయొద్దని ఒకవేళ ప్రచారం చేసినట్టుంటే వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి టీం లీడర్ పొత్తూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి హెూదాలో మొదటిసారి జిల్లా పర్యటనకు వస్తున్న

## రేవంత్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలకాలి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు

**నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:23( తెలంగాణ దినపత్రిక )**నర్సాపూర్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ఈనెల 25న మెదక్ జిల్లాలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో సమావేశం నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి హెూదాలో మొదటిసారి జిల్లా పర్యటనకు వస్తున్న రేవంత్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మెదక్ చర్చి వందేళ్ల వేడుకలో పాల్గొననున్నారు. వందేళ్ల మహాదేవాలయ సన్నిధికి రూ. 29.18 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని మాతా ఆలయాన్ని సందర్శిస్తారు. ఏడుపాయల అభివృద్ధికి రూ. 35 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏడుపాయలను పర్యాటక క్షేత్రంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటారని తెలిపారు. రాజకీయాలు మాని అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సీఎం పర్యటనను విజయవంతం చేయడానికి కార్యకర్తలు, అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, టిపీసీసీ రాష్ట్ర నాయకులు సుప్రభతరావు, మైపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు







**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 23**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టిజేఏ) ప్రెస్ క్లబ్ లో సోమవారం సాయంత్రం బయ్యారపు రవీందర్, కొత్తపల్లి మధుసూదన్, కొత్తపల్లి కుమార్, భీమపంగు వెంకటేశ్వర్లు, కొమ్ము మహేష్ తదితరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకల నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ...

కుల మతాలకతీతంగా జర్నలిస్టులు అందరూ కలిసి క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో షేక్ నవాబ్ జానీ,మహమ్మద్ యాసిన్ బాబా,నందిగామ నాగేందర్, కోల్లోజు నాగేంద్రా చారి, కొండమీది నరసింహ రావు,పెందుర్తి సతీష్, షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ వేగవంతం చేయండి**






**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 23:-** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మూడు పూటల కామన్ డైట్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ప్రత్యేక అధికారులంతా నిరంతరం వసతి గృహాల్లో అమలవుతున్న కామన్ డైట్ విధానాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఆ తర్వాత ఇటీవలే జాతీయ స్థాయిలో అవార్డులు సాధించిన గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ముమ్ముందు జిల్లా ఖ్యాతిని మరింత చాటాలని ఆకాంక్షించారు. అధికారులు, సిబ్బంది మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో అవార్డు సాధించడానికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపి అవార్డు స్వీకరణ సందర్భంగా కలిగిన అనుభవాలను అధికారులతో పంచుకున్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోజు రోజుకు పెరుగుతున్న అక్రమ మట్టి రవాణా

**- దీనికి అడ్డుకట్ట వేసేది ఎవరు**

**- మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు**

**-ప్రభుత్వ భూమి అన్యాకాంతమైపోతుంది**

**- భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉంది**

**-దళారులకు కొమ్ముకాస్తున్న అధికారులు**

**- ఇప్పటికైనా అక్రమ మట్టి రవాణాను ఆపేయాలని పలు గ్రామాల రైతులు వేడుకుంటున్నారు**

**- లేనిఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు**





**తెలంగాణ పత్రిక ఉమ్మడి పుల్కల్ మండలం డిసెంబర్ 23** ఉమ్మడి మండల పరిధిలోని తార్ధాన్ పల్లి గొంగులూరు. న్యూ ఒన్నపూర్ శివంపేట. సుల్తాన్పూర్. సారాపల్లి తదితర గ్రామాల నుండి రాత్రి వేళల్లో ప్రభుత్వ భూమిలో నుంచి తమ స్వార్ధ ప్రయోజనాల కోసం సంగారెడ్డి. ఎమ్మెన్నార్ ఆసుపత్రి పక్కనగల ఇటుక బట్టీలకు రాత్రి వేళల్లో సుమారు 50 నుండి 90 డంపర్ ల ద్వారా మట్టిని సరఫరా చేస్తున్నారు ఒక్కొక్క డంపర్ కు సుమారు 8 వేల నుండి పదివేల వరకు విక్రయించి ఇక్కడి దళారులు అనునిత్యం లక్షల రూపాయలను సంపాదిస్తున్నారు ఇదేంటని ఎవరైనా విలేకరి ప్రశ్నిస్తే నీవు ఎవరవు మా బండ్లను ఆపే అక్కు లేదు మీరు ఎక్కువ మాట్లాడితే అదే డంపర్లా టైర్ల కింద వేసి తొక్కిస్తాం అంటూ విలేకరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు కానీ వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది గతంలో ఎన్నిసార్లు ఇట్టి అక్రమ రవాణా మట్టి గురించి రాసిన ఏ ఒక్క అధికారి స్పందించిన పాపా నా పోలేదు వీరు నడిపే వ్యాపారం వెనుక ఉన్నతాధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమా మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు ఈ వ్యాపారం ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయే ప్రమాదం లేకపోలేదన్నారు కావున చుట్టుపక్కల గ్రామ ప్రజలు బోరు బావులపై ఆధారపడి తమ బోరు బావుల వద్ద వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నామని వారు అన్నారు కావున ప్రభుత్వ భూమిలో నుండి అధిక లోతుతో మట్టి తీయడం వల్ల పక్కనే ఉన్న తమ బోరు బావు లలో ఉన్న నీరు అడుగంటిపోయి కనీసం రోజుకు రెండు ఎకరాల పాటు పారే నీరు ఇప్పుడు కేవలం అరా ఎకరం కూడా పారాడం లేదని చుట్టుపక్కల గ్రామాల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడ జరిగే అక్రమ మట్టి రవాణా ఆపివేసి ఇక్కడున్న చుట్టుపక్కల గ్రామాల. రైతులను ఆదుకోవాలని వారు జిల్లా కలెక్టర్ కు పదేపదే కోరుతున్నారు పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇక్కడి రైతులకు ఆత్మ హత్తే శరణ్యమని వారు లబోదిబో మంటున్నారు కావున ఇప్పటికైనా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి స్పందించి తమకు న్యాయం చేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు

# అంగన్వాడి పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

జిల్లాలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లలు, మహిళల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సి. డి. పి. ఓ. లు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, అవసరమైన మందులను అందిస్తూ సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని. సి డి పి ఓ లు, సూపర్ వైజర్ లు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం సందర్శించి పిల్లల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 4 బాల్య వివాహాలపై సమాచారం అందగా 4 బాల్య వివాహాలను నిలుపుదల చేయడం జరిగిందని, మిస్సింగ్ / రన్ అవే లో 10 మంది పిల్లలకు కౌన్సిలింగ్ అందించి తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. పాఠశాలల నుండి డ్రాప్ అవుట్ అయిన పిల్లలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ అందించి తిరిగి పాఠశాలలకు వచ్చే విధంగా తల్లిదండ్రుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన 147 కేసులలో ఉన్న పిల్లల సంరక్షణకు హెూం విజిట్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మికుల వ్యవస్థను రూపుమాపేందుకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో జనవరి నుండి 15-18 సంవత్సరాల వయసు గల బాల కార్మికులను గుర్తించడం జరిగిందని తెలిపారు. పోక్సో కింద జనవరి నుండి 20 కేసులు గుర్తించడం జరిగిందని, గృహహింసకి సంబంధించి బాధితులకు, కారకులకు కౌన్సిలింగ్ అందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబర్-2023 నుండి ఇప్పటివరకు జిల్లాలో 308 అవగాహన శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఊబకాయం సమస్యకు సంబంధించి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను గమనించాలని, అంగన్వాడీ కేంద్రాలలో విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే నిబంధనలకు లోబడి సంబంధిత సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచే విధంగా టీచర్లు కృషి చేయాలని తెలిపారు. సఖి కేంద్రం ద్వారా లైంగిక, గృహహింస బాధితులకు ఆశ్రయం కల్పించి కౌన్సిలింగ్ అందించడం ద్వారా వారి సంక్షేమంపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షకు మద్దతిచ్చిన ఎంపీ డీకే అరుణ

**సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా హర్షవర్ధన్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 24** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్షకు మద్దతుగా మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ వారి దగ్గరికి చేరుకొని వారి డిమాండ్లను నెరవేర్చాలని ఎస్ఎస్సి ఉద్యోగుల శ్రమ దోపిడీ జరుగుతుందని, డిమాండ్లు న్యాయపరమైనవిగా ఆమె తెలియజేశారు. సమగ్ర శిక్షా అభియాన్ లో పని చేసే ఉద్యోగుల కు టిపిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి మద్దతు తెలిపారు.సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయడం గురించి మాట్లాడడం జరిగింది.భీహార్ లో 30,000 మరియు అసంలో 33,000 ఉద్యోగులను క్రమభద్ధీకరించడం జరిగిందని తెలియజేశారు.బుదవారం రోజు సీఎం రేవంత్ రెడ్డితో చర్చలు జరుగుతాయని టీపిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.మీ సమస్యలు గురించి మాట్లాడతానని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు రావడానికి కారణం అయిన మీకు నాయం జరిగల చూసి మీరు త్వరలోనే మీకు తీపి కబురు అందుతుంది అని చెప్పడం జరిగింది.దేశంలో పని చేసే మహిళా ఉపాధ్యాయుల కు ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఇచ్చిన మాట తీర్చలేదని వారి యొక్క ఆవేదన చెందుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరడం జరిగింది.గత రెండు రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగులకు ఇచ్చిన హామీల గురించి ఏమి మాట్లాడకపోవడం మరియు వాళ్ళు దీక్ష చేస్తున్నారు అన్న విషయం మన ప్రియతమ నేత సీఎం రేవంత్ రెడ్డి మరిచిపోనటున్నారు.అని అన్నారు .వివిధ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులు ఉన్నారు వారికి 7000 నుండి 32000 వేతనం మాత్రమె ఉందని రేవంత్ రెడ్డి స్పందించి వారికి సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చూడాలని సభాముఖంగా తెలుపడం జరిగింది .కాంగ్రెస్ పార్టీ రథసారథి గా ఉన్నపుడు హన్మకొండ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న జీతం తో వారి కుటుంబాలు గడుస్తున్నా వారు ఏ రోజు కూడా సమ్మె బాట పట్టింది లేదు,కాబట్టి ఈ రోజు ప్రతిపక్షాలు వారికి సంఘీభావం తెలుపడానికి వచ్చారు అంటే వారి యొక్క అత్యంత విలువైన హామీలను వెంటనే నెరవేర్చి వారి దీక్షను విరమింప చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# ముఖ్యమంత్రి కి కనువిప్పు కలగాలనీ సమగ్ర శిక్ష ఉద్యోగుల మహా యజ్ఞం

**- జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ**





**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23:**జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం 14 వ రోజు నిరవధిక సమ్మె నిరసన కార్యక్రమంలో భాగంగా తమ రెగ్యులేషన్స్ సాధనకై మహా యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ కామారెడ్డిలో నిర్వహించిన మహాయజ్ఞం అన్ని జిల్లాలలో నాయకులకు మరింత బలం చేకూరాలని ఆశించారు. హనుమకొండ లో సీఎం హామీ ఇచ్చిన మహా యజ్ఞం ద్వారా పంచభూతాల సాక్షిగా గుర్తుకు వచ్చేలా చేసి తమకు న్యాయం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అప్పటివరకు పేస్కిల అమలు చేయాలని కోరుతున్నామన్నారు. వందరోజుల గ్యారెంటీ ఏమైందని, ఇప్పటికీ సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వం ప్రజా పాలనలో ఆడపడుచులు రోడ్లమీద ఎక్కి నిరసన కార్యక్రమాలు చేపడుతున్న న్యాయం జరిగేది ఎప్పుడు అని, ఇది నా ప్రజాపాలనని ప్రశ్నించారు. లక్షల మంది విద్యార్థులు విద్యా, భోజనం దూరమై, విద్యా వ్యవస్థ ఆగిపోయిన ప్రభుత్వం పట్టించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే బోధన, ఇతర పనులు ఆగిపోయినయని, ఎంఈఓ కార్యాలయాలకు తాళాలు పడ్డాయని, భవిత సెంటర్లు బంద్ అయ్యాయని, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే కేజీబీవీ నాన్ టీచింగ్ వాళ్లను వస్తే విద్యార్థులను ఇంటికి పంపించి డిఇఓ కు తాళాలు ఇస్తామని. విద్యార్థుల పట్ల, కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న వైఖరి సరికాదని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పోరాటంలో పాల్గొంటే జరగబోయే పరిణామానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు రాములు, సంతోష్ రెడ్డి,శైలజ, దామోదర్, వీణ,సాయిలు లావణ్య, శ్రీను,స్వప్న మాధవి,రాధికా, కళ్యాణ్,దినేష్,లింగం,కృష్ణ, 500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**108 అంబులెన్స్ సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి**

**83 ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**తెలంగాణ పత్రిక నల్లగొండ డిసెంబర్ 23:**పెండింగ్ లో ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ఎక్కువ దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లాలో మాత, శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు నెలవారి క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని, నవజాత శిశు కేసులను ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిలోఫర్ కి పంపించే సమయంలో ఆలస్యం కాకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇటీవల జిల్లాకు అదనాతన 108 అంబులెన్స్ లు మంజూరు చేసిందని వాటిని ఉపయోగించుకోవాలని చెప్పారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో కవల పిల్లల ప్రసవాలు నిర్వహించవద్దని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులు, లేదా ఏరియా ఆసుపత్రులకు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డి సి హెచ్ ఎస్ మాత్రు నాయక్ లకు సూచించారు.ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ఆమె సమీక్షించారు.కాగా సోమవారం (83) మంది పిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు.ఈ సోమవారం సైతం వ్యక్తిగత అంశాలు,పెన్షన్లు భూమికి సంబంధించిన అంశాల పై ఎక్కువ ఫిర్యాదులు ఉన్నాయి.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరవీందర్,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# వన్య ప్రాణాలను కాపాడండి

**రైతులకు అవగాహన**

**కల్పించిన సెక్షన్ అధికారి అనుష**



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ లింగాపూర్ డిసెంబర్ 23,తెలంగాణ పత్రిక** లింగాపూర్ మండలంలోని కొత్తపల్లి, పిక్లతండా గ్రామంలో సెక్షన్ అధికారి అనుష రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది,అనూష మాట్లాడుతూ వన్య ప్రాణాలకు విద్యుత్ ఘాతానికి గురిచేస, ఈటెలతో లేక మరి ఏ ఇతర విధముగా అక్రమంగా వన్య ప్రాణాలకు చంపుతే వన్య ప్రాణాల సంరక్షణ చట్టం 1972,(సెక్షన్ 3)క్రింద మూడేళ్ల తగ్గకుండా 7 ఏళ్ల వరకు జైలు శిక్ష, 25,000/-రూపాయలు జరిమానా విధింపబడుతుందని వారు అన్నారు, ఈ కార్యక్రమం లో బిట్ అధికారి మహేష్, కాగ్రెస్ మండల అధ్యక్షులు లోకేందర్, మాజీ-తాజా ఎంపిటిసి ఆడే, ఆత్మరాం,మాజీ-తాజా సర్పంచ్ రాథోడ్ లక్ష్మి ఉదవ్, గ్రామస్తులు పాలుగోన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి వంశీ కి ఉపాధ్యాయుల ఆర్థిక సాయం

**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్23 తెలంగాణ పత్రిక**రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఒక విద్యార్థికి ఉపాధ్యాయులు అండగా నిలిచారు. వెల్దుర్తి మండలం మంగల్ పర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న యశ్వంత్ రావు పేట గ్రామానికి చెందిన వంశీ అనే విద్యార్థి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో వైద్యం చేసుకుంటున్నారు నిరుపేద కుటుంబం కావడంతో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తలా కొంత డబ్బు పోగుచేసి మొత్తం 1,03000 వంశీ తండ్రి శ్రీనివాస్ కు ఉపాధ్యాయులు ఎన్. రామా గౌడ్, నవీన్ ,లు అందజేశారు. విద్యార్థికి సరైన వైద్యం అందించడం కోసం ఉపాధ్యాయులు అందించిన సహకారానికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు



# గంగాధర పోలీసు స్టేషనుని సీపీ మొహంతి ఆకస్మిక తనిఖీ





**గంగాధర డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక) :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గంగాధర పోలీస్ స్టేషన్ ను సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా డ్యూటీలో ఉన్న సిబ్బందితో మాట్లడి, వారు చేస్తున్న విధులు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని, త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడాలన్నారు. పోలీసుస్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామానికి పోలీసు సిబ్బందిని కేటాయించాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర ఎస్సై నరేందర్, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి

## -టెండర్ డెలివరీస్ పై సమీక్షలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**సిరిసిల్ల, డిసెంబర్23,(తెలంగాణ పత్రిక):** రబీ 2022-23 టెండర్ డెలివరీస్ ను ఈ నెల 31 వ తేదీలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మిల్లుల వారీగా పెండింగ్ డెలివరీస్ మాట్లాడారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ పి. వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, డిప్యూటీ తహసీల్దార్లు (సివిల్ సప్లయ్) నవీన్ కుమార్, రవీందర్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు స్థానిక అధికారులకి కూడా అందివ్వచ్చు

## -అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 23:-** ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునే వారి వివరాలు ఆన్ లైన్ లో లభ్యంగా లేనట్లయితే, ఆఫ్ లైన్ విధానంలో సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి ఫైజాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనప్పటికీ సర్వేలో తమ పేర్లు లేనివారు, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లకై దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్ లైన్ లో నమోదు కాని యెడల తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పుడు ఇచ్చిన రశీదు జిరాక్స్ కాపీని దరఖాస్తునకు జత చేసి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంపీడీవో కార్యాలయాలలో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చునన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొరకై పరిగణలోకి తీసుకుంటామని ఆ ప్రకటనలో తెలిపారు.

# నేడే బహుజన్ సమాజ్ పార్టీ(బి.ఏస్.పి )ధర్నా నిరసన కార్యక్రమంవిజవంతం చేయాలి,జిల్లాఅధ్యక్షుడు కాడపాక.రాజశేఖర్ వర్మ,



**తెలంగాణ పత్రిక దిశంబర్ 23,(ములుగు జిల్లా ప్రతినిధి )**బహుజన్ సమాజ్ పార్టీ(బి ఎస్.పి )జాతీయ అధ్యక్షురాలు బెహన్ జీ కుమారి మాయావతి ఆదేశాల మేరకు బహుజన్ సమాజ్ పార్టీ(బి ఎస్ పి ) రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ సర్ సూచనల మేరకు మొన్న పార్లమెంట్ లో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమాన పరుస్తూ మాట్లాడిన తీరు కు నిరసనగా ఈ కార్యక్రమం చేయాలని నిర్ణయించడం జరిగిందిఈ కార్యక్రమానికి కనీసం ఒక్కో మండలం నుండి 10 మందికి తగ్గకుండా బీఎస్పీ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు.కావున బహుజన నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాల్లు, అంబేద్కరిస్టు,ఉదయం 10:00 గంటల వరకు ములుగు కి రాగలరు.స్థలం:- ములుగు బస్టాండ్ బాబాసాహెబ్ డాక్టర్ %డీ.=%. అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది,రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగా అంబేద్కర్ ని అవమాన పరుస్తూ మాట్లాడిన మనవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిద్దాం!

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్,23)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో బోయినిపల్లి రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ నాగ మల్లేశం, అధ్యక్షతన జాతీయ రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు గుంటి శంకర్, కోరే కొమురయ్య, మెరుపుల గంగాధర్, ధ్యావ నరేందర్ రెడ్డి, నాగం అనిల్, గుంటి తిరుపతి, పెగ్గర్ల శంకర్, దాసరి సుధాకర్, సాంబ కొమురయ్య, లక్ష్మీనారాయణ, మల్లేశం, రాజు, శ్రీనివాస్, మరియు నాయకులు సత్యనారాయణ, రెడ్డి మరియు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొనడం జరిగింది

## సిఎస్ఏ సంస్థ సేవలు అభినందనీయం

# మార్కెట్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి

**నూతనకల్ డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)** నూతనకల్ మండల కేంద్రంలో %జూూ% సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా వికాస వృద్దుల ఆదరణ వేడుక నూతనకల్ మండల కేంద్రంలోని విజయ మేరీ పాఠశాలలో జరిగిన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి గారు పాల్గొని నిత్యవసర వస్తువులు, నూతన వస్త్రాలు ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో విజయ మేరీ స్కూల్ హెచ్ఎం సబీనా సిస్టర్, బోనజ్ అమ్మగారు, సాబాది రమణ, ఇరుగు శిరీష పాల్గొన్నారు



# తప్పులు లేని ఓటర్ జాబితాను రూపొందించాలి

## రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి. బాలమాయాదేవి ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ -కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తెలంగాణ పత్రిక,నల్గొండ డిసెంబర్ 23:**జనవరి 1, 2025 ఆధారంగా తయారు చేస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు,రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి. బాలమాయాదేవి ఆదేశించారు.సోమవారం ఆమె నల్లగొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక ఓటరు జాబితా పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ ,ఆర్డీవోలు,తహసిల్దారులతో సమీక్షించారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై నిర్వహించే సమావేశాలనన్నింటిని వెబ్ సైట్ లో ఉంచాలని చెప్పారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు చాలా ముఖ్యమని, కార్డులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని, కార్డులలో ఒకరి ఫోటో బదులు ఇంకొకరి ఫోటో రాకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశిస్తూ మాదిరి ఫోటో ఓటరు గుర్తింపు కార్డును పరిశీలించారు. ఓటరు జాబితా లో ఎలాంటి తప్పులు లేకుండా పోలింగ్ కేంద్రం వారిగా పరిశీలన చేయాలని, ముఖ్యంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనవరి 6 ,2025 న తుది ఓటరు జాబితా ప్రచురించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, వాటి పరిష్కారం తదిత అంశాలపై ఆమె సమీక్షించారు. పిడబ్ల్యుడి మార్కింగ్స్ జాగ్రత్తగా చేయాలని ,అదేవిధంగా గత సంవత్సరం గుర్తించిన చనిపోయిన అన్ని కేసులను ఎన్నికల ప్రకటన వల్ల తొలగించలేకపోయామని అలాంటివిఈ విడత పూర్తిగా తొలగించాలని అన్నారు .ఎక్కడైనా ఎక్కువ మొత్తంలో ఓటరు జాబితా సవరణ దరఖాస్తులు వచ్చినట్లయితే అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించాలని, చనిపోయిన కేసుల తొలగింపు పై మరింత దృష్టి సారించాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ,తుది జాబితా తయారు లో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా తనిఖీ చేస్తున్నామని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులు, మార్పులు, చేర్పులపై తనతో పాటు, డిఆర్ఓ సైతం పరిశీలన చేయడం జరుగుతున్నదని తెలిపారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ప్రత్యేక ప్రచార దినాల నిర్వహణ, తదితర అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని ఆమె వెల్లడించారు.ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 7 లక్షల 40971 మంది పురుష ఓటర్లు,7 లక్షల 61105 మంది మహిళ ఓటర్లు,127 మంది ట్రాన్స్ జెండర్లు, మొత్తం 15 లక్షల 2203 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల తయారీ తుది జాబితా తయారీకి సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆమె ఓటర్ జాబితా పరిశీలకు రాలికి వెల్లడించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, ఆర్డీవోలు ఎస్. రమణారెడ్డి, వై. అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు ,సంబంధిత తహసిల్దార్లు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# న్యాయవాద పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా సంతోష్ శర్మ



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23:కామారెడ్డి జిల్లా న్యాయవాద పరిషత్ ఎన్నికలను ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ కార్యాలయంలో నిర్వహించారు. బిక్నూర్ మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన యువ న్యాయవాది సంతోష్ శర్మ ను జిల్లా న్యాయవాద పరిషత్ ప్రధాన కార్యదర్శి గా రాష్ట్ర న్యాయవాద పరిషత్ అధ్యక్షుని ఆదేశాల మేరకు రాష్ట్ర కోశాధికారి మంగులాలు సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది బి.దామోదర్ రెడ్డి , కోశాధికారిగా గంగరాజు, సెక్రటరీగా భార్గవ్ చంద్ర భూపాల్, వైస్ ప్రెసిడెంట్స్ గా సందీప్ రెడ్డి,మనోజ్ రాథోడ్ లను ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా సంతోష్ శర్మ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం , ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించడానికి తన వంతు కృషి చేసి జిల్లా న్యాయవాద పరిషత్ కు పేరు తెస్తానన్నారు.

# శివశక్తి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది



**తెలంగాణ పత్రిక డిసెంబర్ 23** సోమప్ప రిటైర్డ్ టీచర్ ఇంట్లో దత్తగిరి కాలనీ లో భగవద్గీత పారాయణం లో శివశక్తి మండల అధ్యక్షులు ఎం పల్లి సంగమేశ్వర్ శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు పాల్గొనడం జరిగినది కార్యక్రమంలో భగవద్గీత పారాయణ అధ్యక్షులు నారాయణరెడ్డి బాలచందర్ రేఖ విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సత్సంగ్ ప్రముఖ రామ్ రెడ్డి పాల్గొనడం జరిగినది భగవద్గీతలో ఆరు అధ్యాయాలు పారాయణం విష్ణు సహస్రనామం పారాయణం గీతా హారతి ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది సోమప్ప మిత్రులు శ్రేయోభిలాషులు కాలనీ మహిళలు పిల్లలు పాల్గొనడం జరిగినది

# రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు...



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:** 23తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వేడుకల్లో రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, టీఎన్జీవోస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



**నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:23( తెలంగాణ దినపత్రిక )**వైర్ వేయడానికి జంపర్ ఆఫ్ చేస్తుండగా అదుపుతప్పి ట్రాన్స్ఫార్మర్ పై రైతు పడడంతో విద్యుత్ ఘాతం తో మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం కొల్చారం మండలం సంగయ్యపేట శివారులో జరిగింది. మృతుని బంధువుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ముకిరే మల్లయ్య (60) తన వ్యవసాయ పొలం వద్ద వరి నారుకు నీరు పారించడానికి వెళ్లగా ఒక ఫేజులో కరెంటు రాకపోవడంతో విద్యుత్ ట్రాన్స్ఫారం వద్దకు వెళ్లి చూస్తుండగా ఫేజు వైరు పోవడంతో ఏ బి స్విచ్ జంపర్ ఆఫ్ చేస్తుండగా అదుపుతప్పి ట్రాన్స్ఫార్మర్ పై పడిపోయాడు. దీంతో విద్యుత్ ఘాతానికి గురైన మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య సత్యమ్మ, కుమారుడు నరసింహులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై గౌస్ పాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బయటికి వెళ్లి వస్తానని చెప్పిన భర్త,కనబడుటలేదు



**తెలంగాణ పుత్రిక ప్రతినిధి 24** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం. బయటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన భర్త నేటికీ తిరిగిరాని ఘటన నవాబుపేట మండలం పరిధిలోని తీగలపల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల సత్యనారాయణ వయసు 36 సంవత్సరాలు. భార్య పిచ్చకుంట్ల అనితకు ఈనెల 16వ తారీకున ఉదయం 11 గంటల సమయంలో బయటకు వెళుతున్న అని చెప్పి వెళ్లి రాత్రి సమయానికి కూడా ఇంటికి రాకపోవడంతో, భయాందోళనకు గురైన అనిత వారి దగ్గరి బంధువులందరికీ ఫోన్ చేసి గాలించింది. ఎవరి దగ్గరకు వెళ్లకపోవడంతో నేటికీ 8 రోజులు అవుతున్న తిరిగి రాకపోవడంతో భయాందోళనకు గురైన అనిత పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పై ఫోటోలో కనబడే వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే కింది నంబర్ 8019348384 కు తెలియజేయాలని కోరారు.

# టెండర్ల పేరుతో దోపిడీల పర్వం

**- కొండ పోచమ్మ తల్లి సాక్షిగా భక్తుల జేబులు గుల్ల - తూ.. తూ.. మంత్రంగా వ్యవహరిస్తున్న దేవాదాయశాఖ అధికారులు - ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక): బహిరంగ టెండర్ల పేరుతో కొండ పోచమ్మ అమ్మవారి సాక్షిగా భక్తుల జేబులు గుల్ల చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మొక్కిన మొక్కులు తీరడంతో అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడానికి వచ్చిన భక్తుల భక్తిని ఆసరాగా చేసుకొని భక్తుల జేబులు చిల్లు చేస్తున్నారని ఆలయ సందర్శకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా వారి గోడును వినేవారే కరువయ్యారని వాపోతున్నారు. గతంలో దేవదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని మండిపడుతున్నారు. జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి సమీప గ్రామాల ప్రజలతో పాటు రాష్ట్ర రాజధాని జంటనగరాల నుండి ఎందరో భక్తులు నిత్యం వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు మొక్కి వెళుతుంటారు. వారి మొక్కలు తీరడంతో తిరిగి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు రావడం ఆనవాయితీగా కొనసాగుతుంది. భక్తుల నిస్సహాయతను ఆసరాగా చేసుకొని వాటర్ బాటిల్ నుండి మొదలు పెడితే సర్వస్వం ఇక్కడ అధిక ధరలకు భక్తులకు అంటగడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తుల వద్ద నుండి ముక్కుపిండి మరీ డబ్బులను వసూలు చేసి వారీ జేబులు చిల్లులు పడేలా చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. మొక్కు తీర్చుకోడానికి కొబ్బరి కాయ నుంచి మొదలు పెడితే అమ్మవారిని దర్శించుకుని మొక్కు తీరే వరకు దోచుకుంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. నిబంధన ప్రకారమే విక్రయించాల్సిన కొబ్బరి కాయలకు డబ్బులు అదనంగా వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. అంతే కాకుండా కొబ్బరి కాయలు కొట్టే చోట కూడా డబ్బులను వసూలు చేస్తున్నారని స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై భక్తులు ప్రశ్నించడంతో మీకు నచ్చిన చోట చెప్పుకోండి



మేం ఇలాగే అమ్ముతాం అంటున్నారని పలువురు చెపుతున్నారు. ఈ విధంగా భక్తుల వద్ద నుండి ఉన్నకాడికి దోచుకొని వారి జేబులు ఖాళీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన

### నిబంధనల ప్రకారమే విక్రయించాలి..!
### ఆలయ ఈవో రవికుమార్

దేవస్థానము నిర్ణయించిన ధరలకే ప్రతీదీ విక్రయించాలి. వేలంపాటలో ఉన్న షరతుల ప్రకారమే ప్రతీదీ విక్రయించాలి. షరతులను అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.



భక్తులు ఇక్కడ జరుగుతున్న వ్యవహారంపై మండిపడుతున్నారు. ఇకనైనా దేవాదాయ అధికారులు పట్టించుకొని దోపిడీదారుల నుండి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులను కాపాడాలని కొండపోచమ్మ అమ్మవారిని వేడుకుంటున్నామని అంటున్నారు. కొండపోచమ్మ ఆలయ ఈవో రవికుమార్ ఆధ్వర్యంలో ఇటీవల వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో భాగంగా కొబ్బరి కాయలు, కొబ్బరి ముక్కలు, తడకల పందిరి, రోజువారి పూల దండలు, అమ్మవారి సన్నిధిలో ఉన్న షట్టర్లను వేలం వేశారు. ఈ వేలం పాటలో కొబ్బరికాయలను 18 లక్షలకు, కొబ్బరి ముక్కలను 5 లక్షల 61వేయిలు, తడకల పందిరిని 95 వేయిలు, రోజువారి పూలదండలను 1 లక్ష 30 వేయిలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ ప్రస్తుతం దేవస్థానం నిర్ణయించిన ధరలకే విక్రయిస్తారో లేక గతంలో విక్రయించిన వారిలాగే వీరు కూడా అధిక వసూళ్లకు విక్రయించి భక్తుల జేబులు గుల్ల చేస్తారో వేచి చూడాలని పలువురు పేర్కొంటున్నారు. సిద్ధిపేట దేవాదాయశాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు ఈ వేలం పాటలో పాల్గొన్నారు. వేలం పాటను విజయవంతంగా పూర్తిచేశారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆవిష్కరించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మామిళ్ళ విఠల్**

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 23 తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మామిళ్ళ విఠల్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య వైజ్ఞానిక మహాసభలు విజయవంతం కావాలని కోరారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ తంగళ్లపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28,29 మరియు 30 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందన్నారు. రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం మరియు ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి లు హాజరవుతారని తెలియజేశారు. అదేవిధంగా1. "భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది?" అనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ ప్రసంగం ఉంటుందని తెలియజేశారు. 2.



"విద్యలో రాజ్యాంగ విలువలు"అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ ప్రసంగం ఉంటుందని తెలియజేశారు .3."జాతీయ విద్యా విధానం- ప్రభుత్వ విద్య పై ప్రభావం"అనే అంశంపై ఎస్ఎఫ్ఐ జె ఎన్ యు జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎంఎస్ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బేజగం సురేష్ ,ప్రధాన కార్య దర్శి గొల్లపల్లి శ్రీనివాస్ టీఎస్ యుటిఎఫ్ తంగళ్ళపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చింతకింది నాగరాజు, కోప్పుల బాలరాజు ఉపాధ్యాయులు మురళి రమేష్ ఆరవింద్ స్వామి రజిత శ్రీనివాస్ శైలజ హనిఫ్ సాయినవ్వ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి నిర్మాణం ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక) అశ్వారావుపేట నియోజకవర్గంలో త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి నిర్మాణాన్ని అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో భూమిపూజ శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలని నిజం చేయటానికి వారి ఆశను నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా త్వరలోనే ఈ నియోజకవర్గానికి 3500 ల ఇండ్లు నిర్మించి పేదలకు అందిస్తామన్నారు అలాగే ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు షరతులు లేవని లబ్ధిదారులు వారి ఆర్థిక వెసులుబాటును బట్టి నిర్మించుకో వచ్చున్నారు. ఈ ఇందిరమ్మరాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిఒక్కరికీ న్యాయంజరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ



నెరవేర్చుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ మరియు,అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,, ఇనుగంటి ప్రసాద్, యధాల వెంకన్న, కారం శివ, కుర్సం నాగరాజు, కోర్స నాగరాజు, మరియు ప్రభుత్వఅధికారులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

# దుబ్బాకలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్

## - శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా ఫ్లాగ్ మార్చ్



దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్23(తెలంగాణ పత్రిక):భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ముఖ్య ఉద్దేశం. తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాద్ నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకలింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సోమవారం దుబ్బాక సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుబ్బాక మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దుబ్బాక సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడంకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల,సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడంకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్ఐ గంగరాజు, మిరుదొడ్డి ఎస్ఐ పరశురామ్, భూంపల్లి ఎస్ఐ హరీష్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, ఆర్ఎఎఫ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది 75 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

# మోకుదెబ్బ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా భరత్ గౌడ్ నియామకం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక):గౌడజన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా వేముల భరత్ గౌడ్ నియామకమయ్యారు. సోమవారం చేగుంట మండలం కర్నాల్ పల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సింలుగౌడ్ ఆధ్వర్యంలో వేముల భరత్ గౌడ్ కు గజ్వేల్ మండల అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముత్యం నర్సింలుగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు సంఘటితం కావాలని మన హక్కులు కాపాడుకోవడం కోసం ఐకమత్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, నూతనంగా ఎన్నికైన భరత్ గౌడ్ కు అభినందనలు తెలిపి గౌడ సమాజం కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం భరత్ గౌడ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ జనరల్ సెక్రెటరీ సిద్దిరాములుగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండాపురం బాలరాజ్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ మహిళా ప్రెసిడెంట్ బాలగోని రేఖగౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పచ్చిమట్ల స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో కూలి మృతి

దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్23(తెలంగాణ పత్రిక): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో కొండపోచమ్మ కాలువ నిర్మాణకూలి మృతి చెందిన సంఘటన దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం వీరానగర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథన ప్రకారం వివరాలు ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా వినుకొండ గ్రామానికి చెందిన ఈర్ల కోటి,ఈర్ల అంజిబాబు (19) ఇద్దరు అన్నదమ్ములు రాయపోల్ మండలం వీరానగర్ గ్రామంలో గత మూడు నెలలుగా నివాసముంటూ కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులలో సెంట్రింగ్ కూలీలుగా పనిచేస్తున్నారు.సోమవారం ఉదయం ముంగిస్ పల్లి గ్రామ పరిధిలో కాంక్రీట్ లోడ్ వాహనం కాంక్రీట్ ఖాళీ చేసే సందర్భంలో ఆరేపల్లి నుంచి ముంగిస్ పల్లి వెళ్లే ఎల్ టీ 3 లైన్ 11 కెవి విద్యుత్ తీగ కాంక్రీట్ వాహనానికి తగిలింది. అదే సమయంలో అంజిబాబు వాహనమును



ముట్టుకోవడంతో విద్యుత్ షాక్ కు గురయ్యాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ అంజిబాబు మృతి చెందాడు.మృతుడి సోదరుడు ఈర్ల కోటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఏఎస్ఐ కృష్ణంరాజు తెలిపారు.

# చంద్రుగొండ కేజీబీవీ విద్యార్థినుల వినూత్న ప్రదర్శన

చంద్రుగొండ మండలం డిసెంబర్ 23.(తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థినులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పాఠశాల గేట్ ఎదురుగా కూర్చుని దండం పెడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత 15 రోజులుగా టీచర్లు లేక విద్యా బోధన ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలు దగ్గర పడుతుండగా సిలబస్ పూర్తి కాకపోతే తమ పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత 15 రోజులుగా టీచర్లు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే.



# పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 23:మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఈ సందర్భంగా వారు క్రైస్తవ సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం కేక్ కటింగ్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంవారు మాట్లాడుతూ క్రైస్తవ సోదరుల ఆరాధ్య దైవం క్రీస్తు జన్మదిన సందర్భంగా నిర్వహించుకునే క్రిస్మస్ వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తూ ప్రేమతో విందుఏర్పాటు చేసి ప్రభువు ఆశీస్సులు మీ అందరికీ చేరేలా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధైవజనులకు మిర్యాలగూడ నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. డిఎస్పి రాజశేఖర్ రాజు ఎమ్మార్వో హరిబాబు ఇతర అధికారులు, ధైవ జనులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరాంజనేయ 8 వ వార్షికోత్సవ వేడుకలు







నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 23:- నిర్మల్ పట్టణం శ్రీనగర్ కాలనీలోని శ్రీ అభయ వీరాంజనేయ స్వామి ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఉదయం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు చేపట్టి వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం హారతి కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసిన అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొద్దుల భానుచందర్, ఠాకూర్ రాకేష్ సింగ్, కోశాధికారి కొత్తూరు సాయినాథ్, తిరుపతి, బ్రహ్మయ్య, గురువుల భూమయ్య, భూమేష్, రాము, సంతోష్, సాయి ప్రసాద్, రాజు, లక్ష్మణ్ అయ్యప్ప స్వాములు శ్రీనగర్ కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నంగునూరు, డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన మామిడి తిరుపతి గౌడ్ అనారోగ్యంతో ఆదివారం రోజున మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి నంగునూరు మండల హార్వెస్టర్ యూనియన్ తరుపున 10,000/- రూపాయలు, గ్రామ గౌడ సంఘం తరపున 5000/- రూపాయలు, గ్రామ ట్రాక్టర్ యూనియన్ తరుపున 5,000/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అందుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో హార్వేస్టర్ యూనియన్ అధ్యక్షులు కొల్ల నరేందర్ రెడ్డి, యాదవరెడ్డి, కనుకయ్య, పరమేశ్వర్ రెడ్డి, సంపత్, కత్తుల తిరుపతి రెడ్డి, సదానందం, సంపత్, పరుశురాములు, మల్లేశం, గౌడ సంఘం అధ్యక్షుడు యాదగిరి గౌడ్, రాజు గౌడ్, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, మల్లేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి పెండ్లికి ఆర్థిక సహాయం



నంగునూరు, డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పాకాల పావని అనే నిరుపేద యువతి వివాహానికి నంగునూర్ మండల మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. తల్లిదండ్రులు రైతు కూలీలై, నిరుపేద కుటుంబం కావడం, వివాహం ఈ నెల 26 న ఉండటంతో విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులు జేఎస్ఆర్ దృష్టికి తేవడంతో ఆయన స్పందించి రూ.5 వేలు నగదును పంపించారు. గ్రామ పెద్దలు మయోజు చక్రపాణి, బట్ట బాల్ రత్నం, బండారు రంజిత్ రెడ్డి, చిట్యాల సురేశ్, పాలారపు భగత్ రెడ్డి, జాప నర్సింలు, తాటికొండ రాజు నగదును యువతి తల్లిదండ్రులకు అందజేశారు.

## సాంస్కృతిక సారథి చైర్మన్ ను కలిసిన కళాకారులు



కొండపాక, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక):సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెలను సిద్దిపేట జిల్లాకు సంబంధించిన కళాకారులు హైదరాబాదులోని ఆమె నివాసంలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిలా పనిచేస్తున్న కళాకారులను అభినందించారు. ప్రభుత్వ పథకాల అమలులో కళాకారులను కీలక బాధ్యత పోషిస్తున్నారని, ఇదే విధంగా ప్రజల్ని చైతన్య పరుస్తూ ముదుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పిల్లుట్ల శ్యాంసుందర్, సన్వాల కనకయ్య, పిల్లుట్ల ప్రకాష్, గంటె ప్రసాద్, తండా బిక్షపతి, రాచపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే రేవంత్ సర్కారు లక్ష్యం

### కాంగ్రెస్ నాయకుల స్పష్టీకరణ

కుకునూరుపల్లి, డిసెంబర్ 23,(తెలంగాణ పత్రిక):పేద ప్రజల అభివృద్ధి లక్ష్యమని కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేసారు. సోమవారం కుకునూరుపల్లి మండల కేంద్రం బొబ్బాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఈ మండల పరిధిలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూం ఇవ్వలేదని వారు దుయ్యబట్టారు. ఇల్లు లేని ప్రతి లబ్ధిదారునికి ఇల్లు నిర్మాణం చేసి ఇచ్చే విధంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుం దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రెడ్డమైన రవీందర్, తూమ్ మహేందర్, మాజీ ఉప సర్పంచ్ కోల ఉపేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్, నాయకులు రవి, యాదయ్య, కనకయ్య, పంచాయతీ సెక్రటరీ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## టీ.ఎస్.యూ.టీ.ఎఫ్ -తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభల గోడపత్రికఆవిష్కరణ

తుంగతుర్తి : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 23:తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను, కరపత్రాలను తుంగతుర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శేషుకుమార్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు నన్నబోయిన సోంబాబు గారు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానికమహాసభలను నల్లగొండ జిల్లా కేంద్రంలో అమరజీవి కామ్రేడ్ షేక్ మహబూబ్ అలీ ప్రాంగణంలో కామ్రేడ్ ఎన్ బలరాం వేదికగా(లక్ష్మీ గార్డెన్స్ నల్గొండలో)ఈనెల 28,29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యా రంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందని రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం,ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు,సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిగారు, రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య గారు, చావరవి గారు హాజరవుతారని అదేవిధంగా భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది అనే అంశంపై ప్రొఫెసర్ కె నాగేశ్వర్ రావు



గారు, విద్యలో రాజ్యాంగ విలువలు అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ గారు, జాతీయ విద్యా విధానం ప్రభుత్వ విద్య పై ప్రభావం అనే అంశంపై ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషి ఘోష్ ప్రసంగం ఉంటుందనిఇంకా అనేక మంది ముఖ్య అతిథులు, మేధావులువిచ్చేస్తున్నారని అన్నారు జిల్లా కార్యదర్శి మల్లెపాక రవీందర్ గారు మాట్లాడుతూ మహాసభలలో మొదటి రోజు జరిగే ఉపాధ్యాయుల మహా ప్రదర్శన ప్రారంభ సదస్సు మరియు విద్యా సదస్సులో జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మందడి సూర్యప్రకాష్, మండల కోశాధికారి మిట్టగడుపుల రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలు చిత్తలూరి కలమ్మ, మండల వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రిక కన్వీనర్ పాలవెల్లి ప్రేమయ్య, పాలకుర్తి ఎల్లయ్య,గుండగాని సుధాకర్లు పాల్గొన్నారు

## శ్రీ వేద హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై సందీప్



కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 23 . కోటగిరి మండల కేంద్రంలోని శ్రీవేద హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ ను ఎస్సై సందీప్ సోమవారం ప్రారంభించారు .పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై విద్యార్థులు తయారుచేసిన వంటకాలను పరిశీలించారు. ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా ఏర్పాటుచేసిన స్టాళ్లను ఆయన పరిశీలించి విద్యార్థులు తయారుచేసిన వివిధ వంటకాలను రుచి సుశారు. ఇలాంటి కార్యక్రమాల పాఠశాలల్లో నిర్వహించడం వల్ల విద్యార్థిని విద్యార్థులకు సృజనాత్మకత పెరుగుతుందన్నారు. చదువులతో పాటు నైపుణ్యత పెరుగుతుందని చదువుల నుంచి ఒత్తిడి బరం తగ్గుతుందని అన్నారు. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఆహారపు అలవాట్లు నాణ్యమైన ఆహారము ఇతర అంశాలపై అవగాహన పెరుగుతుందన్నారు. విద్యార్థులు తయారుచేసిన వంటకాలను తోటి విద్యార్థులకు విక్రయించడం జరిగింది విద్యార్థులు సుమారు వివిధ వంటకాలతో ఏర్పాటు చేసిన 200 వరకు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తెల్ల రవికుమార్ ప్రిన్సిపాల్ అక్షర ఉపాధ్యాయ బృందం నిర్మల రేష్మా బేగం షామిలి చంద్రకళ నఫీస్ సాయి పవన్ సాయిరాం గంగాసాగరి నందిని సంధ్య రమ్య శ్రీలత ప్రవళిక సంగీత తదితరులు పాల్గొన్నారు.

## గేమ్స్ స్పోర్ట్స్ మెటీరియల్ క్రికెట్ కిట్టులను అంద చేసిన గుడిపూడి వెంకటేశ్వరరావు, మదన్ మోహన్ రావు

తుంగతుర్తి : ప్రతినిధితెలంగాణ పత్రిక డిసెంబర్ 23. తుంగతుర్తి మం డల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున గుడిపూడి వెంకటేశ్వరరావు అడ్వకేట్ తుంగతుర్తి వాస్తవిలు వారి సారధ్యంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట బృందం జెడ్పిహెచ్ఎస్ తుంగతుర్తి పాఠశాలకు సుమారు పదివేల విలువచేసే గేమ్స్, స్పోర్ట్స్ మెటీరియల్. క్రికెట్ కిట్టులను విద్యార్థులకు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బృందం గుడిపూడి వెంకటేశ్వరరావు, మదన్మోహన్ రావు , మరియు వారి బృంద సభ్యులు పాఠశాల ఇన్చార్జి. హెడ్మాస్టర్, కోట. సహదేవ్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల. యాకయ్య, మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది ఎంతగానో సంతోషించి లయన్స్ క్లబ్ వారు కృతజ్ఞతలు తెలియజేసి వారికి ఘనంగా సన్మానించడం జరిగింది. లయన్స్ క్లబ్ వారు ఇంకా పది లక్షలకు విలువ చేసే జిమ్ము పరికరాలను మరియు క్రీడాకారులకు క్రీడా దుస్తులను ఉచితంగా పంపిణీ చేస్తామని అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్య సమస్యలకు మరియు కంటి సమస్యలకు డాక్టర్ బృందాన్ని కూడా పిలిపించి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని గుడిపూడి వెంకటేశ్వరరావు తెలియజేశారు. తాను చదివిన పాఠశాల విద్యార్థులకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషిస్తున్నానని, గర్వపడుతున్నానని అడ్వకేట్ వారి మాటల్లో తెలియజేశారు. ఫిజికల్ డైరెక్టర్ యాకయ్య మాట్లాడుతూ మీరందించిన క్రీడ సామాగ్రిని సమర్థవంతంగా వినియోగించుకొని విద్యార్థులకు క్రీడా




నైపుణ్యాలను పెంపొందిస్తానని జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, క్రీడాకారులను తయారు చేయడానికి విశేష కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల యొక్క శారీరక, మానసిక, వికాసానికి తోడ్పాటు అందిస్తానని వారి మాటల్లో తెలిపారు. కోట సహదేవ్, ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల. యాకయ్య పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కళాశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి ఆలీం అహ్మద్



కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 23.కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్సియల్ బాలుర కళాశాలను కోటగిరి మండల ప్రత్యేక అధికారి ఏం.ఏ. అలీం అహ్మద్ ఏ డి సి(అగ్రి) మండల అభివృద్ధి అధికారి కే.శ్రీనివాస్ రెడ్డి కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. వారు కళాశాలలో వంటగది, వసతిగృహం, స్టోర్‌రూమ్, బాత్‌రూమ్‌లు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో పరిశుభ్రత, శుభ్రతలను పరిశీలించారు. మెనూ చార్ట్‌ను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా ?అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ సానుకూలంగా అభిప్రాయాన్ని తెలిపారు. విద్యార్థుల ప్రతి స్పందనలతో వారు చాలా సంతోషించారు.అనంతరం ఆహార కేటాయింపుల గ్రౌండ్ బ్యాలెన్స్ , స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. రికార్డ్స్ మెయింటెయిన్ చేయడం పై అభినందనీయం. అని కొనియాడారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు, ఆరోగ్య రికార్డుల నిర్వహణపై ఆరా తీసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.కళాశాలలో అన్ని సౌకర్యాలు కళాశాల క్యాంపస్ నిర్వహణ పట్ల చాలా సంతోషంగా వ్యక్తపరుస్తూ సంతృప్తిగా ఉందన్నారు.ఆయన వెంట ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ ముబీన్. కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీటీ రోడ్లు నిర్మించేందుకు జిల్లా స్థాయి ఫారెస్ట్ కమిటీ

### పిఆర్ రోడ్డు నుండి అంజనగిరి తండా వరకు బీటీ రోడ్డు వేసేందుకు 0.69 హెక్టార్ల భూమి

ఎపెద్ద తాండ రహదారికి 0.91 హెక్టార్ల అటవీ భూమి వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా వనపర్తి మండల పరిధిలోని అంజనగిరి తండా,చెరువు ముందరి తండాలకు అటవీ భూముల గుండా బీటీ రోడ్లు నిర్మించేందుకు జిల్లా స్థాయి ఫారెస్ట్ కమిటీ ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఫారెస్ట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మండల పరిధిలోని అంజనగిరి తండా,చెరువు ముందరి తండాలకు అటవీ భూముల గుండా బీటీ రోడ్లు నిర్మించేందుకు జిల్లా స్థాయి ఫారెస్ట్ కమిటీ ఆమోదిస్తున్నట్లు చెప్పారు. పిఆర్ రోడ్డు నుంచి అంజనగిరి తండా వరకు బీటీ రోడ్డు వేసేందుకు 0.69 హెక్టార్ల భూమి, అదేవిధంగా



చెరువు ముందలి తండాకు వయా పెద్ద తాండ రహదారికి 0.91 హెక్టార్ల అటవీ భూమి కేటాయించేందుకు కమిటీ ఆమోదం తెలిపింది అన్నారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి తిరుమల రావు,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి సురేష్,గిరిజన శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జాతీయ రైతు దినోత్సవం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక):జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రైతులకు అధిక ప్రాధాన్యం కల్పించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నేతల మాటలను ఎవరు నమ్మవద్దని రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ డైరెక్టర్లు నరసింహారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, యాదయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాముడు గౌడ్, శివారెడ్డి, అజ్గర్, బాలు, బాలా గౌడ్, గణేష్, జమీర్ బేగ్, అరుణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక నిల్వలు సీజ్.



పోతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్23.పోతంగల్ మండలంలోని రాత్రి 2 గంటలకు అక్రమ ఇసుక రవాణా నివారించే పెట్రోలింగ్ అధికారుల బృదం పెట్రోలింగ్ చేస్తుండగా కోడిచర్ల గ్రామంలోని మంజీరా వాగు వెళ్లే దారిలో ఉన్న 50 ట్రిప్పుల అక్రమ ఇసుక నిల్వలను గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. నేషనల్ హైవే రోడ్డు పనులు అనుమతులు ఇచ్చి ఇసుకను సరఫరా చేస్తామని తహసిల్దార్ మల్లయ్య తెలిపారు.

## బహిరంగ ప్రదేశాలలో వ్యర్థ పదార్థాల పారబోత

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు



కుకునూరుపల్లి, డిసెంబర్ 23,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల కేంద్రంలో తిప్పారం రోడ్డుకు వ్యర్థ పదార్థాలు పారబోయడం వలన ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగడమే కాకుండా, పాదచారులకు దుర్వాసన రావడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అనారోగ్యం బారిన పడతామేమోనని ఆందోళన చెందుతున్నారు. చెత్త కుప్పలలో కుక్కలు పడుకొని వచ్చే పోయే వాహదారుల వాహనాలకు అడ్డుగా రావడం వలన వాహన దారులు అదుపు తప్పి కిందపడిపోయిన సంఘటనలు ప్రతి రోజు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. చెత్తను బయట కాకుండా డంపింగ్ యార్డులో పోసే విధంగా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## దుబ్బాకలో 42వ బూత్ కమిటీ ఎన్నిక



దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్23(తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపల్ లో పార్టీ సంస్థాగతంగా ప్రతి బూత్ బలోపేతంకు సోమవారం బూత్ కమిటీ ఎన్నికల నిర్వహణ అధికారి గొల్ల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో 42వ బూత్ అధ్యక్షులుగా బెల్ల సంజీవులుని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శక్తి కేంద్రం ఇంచార్జ్ రమేష్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి బాబు, సుంకోజి ప్రవీణ్ కుమార్, బ్రహ్మ స్వామి , మరాఠీ స్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

కుకునూరుపల్లి, డిసెంబర్ 23,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి గ్రామానికి చెందిన ఎలగారి బాలయ్యకు రూ.37500, విజయలక్ష్మికి రూ.15000, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కోల సద్గుణ రవీందర్ పాల్గొన్నారు.



## హమాల్ వాడిలో దొంగల హల్ చల్ పది రోజుల్లో మూడు చోట్ల దొంగతనలు...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)జిల్లా ప్రతినిధి డిసెంబర్: 23 నిజామాబాద్ నగరంలోని హమాలవాడిలో దొంగలు అలజడి రేపారు. ఆదివారం అర్ధరాత్రి మూడో టౌన్ ప్రాంతంలోని రెండు చోట్ల దొంగతనాలకు పాలుపడ్డారు. హమాల్ వాడిలోని ముదిరాజ్ సంఘంలో దొంగతనానికి ప్రయత్నించారు. కానీ లోపల నుండి కుర్చీలు డోర్ కి అడ్డంగా సంఘం సభ్యులు పెట్టి ఉంచారు. దొంగలు విసిగిపోయి. అదే వీధిలో మల్లారి అనురాధ అనే మహిళ ఇంటికి తాళం వేసి ఉండడం చూసి తాళం పగలగొట్టి ఐదు తులాల బంగారు నగలు. 25 తులాల వెండి నగలు రూ. 20వేల నగదు సాన్యో కంపెనీ టీవీ ని ఎత్తుకెళ్లారు. ఈ విషయం మల్లారి అనురాధకు కాలనీవాసులు తెలియజేయగా ఆమె ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో సామాన్లు చిందర వందరగా పడి ఉన్నాయి. వెంటనే మూడవ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా. ఎస్సై హరిబాబు, సీఐ, శ్రీనివాసరాజు, మరియు టౌన్ సిబ్బంది స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీం ని పిలిపించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పర్యటనను విజయవంతం చేయాలి -జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):-ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం చేగూరులోని కన్హా శాంతి వనంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఈనెల 25,26వ తేదీల్లో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ జిల్లా పర్యటన సందర్భంగా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి పర్యటనలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు తమకు కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా అధికారులు, పోలీసు అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కాంగ్రెస్ లో చేరారు...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతి డిసెంబర్: 23ఈరోజు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాబీ ఆర్ భూపతి రెడ్డి. ఆధ్వర్యంలో మల్లారం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గాజుల శంకర్ మరియు టీఆర్ఎస్ యూత్ నాయకులు గాజుల అబ్బారెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ డీసీసీ డెలికేట్ మెంబర్ జవాజి రమేష్ గారు, నిజామాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పైసా ఎల్లయ్య గారు, నిజామాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాస్కంటి లక్ష్మణ్ మరియు మసూద్, శ్రావణ్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్కు గురై పాడి గేదె మృతి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో సోమవారం సాయంత్రం విద్యుత్ షాక్కు గురై పాడిగేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన చాడా బాల్రెడ్డికి చెందిన పాడిగేదె సాయంత్రం మేతకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి చనిపోవడం జరిగిందని బాధిత రైతు పేర్కొన్నారు. ఈ పాడిగేదె తనకి ఎంతో జీవనాధారమని, గేదె మృతి చెందడంతో తనకు ఆర్థికంగా నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల డిసెంబర్ 23( తెలంగాణ పత్రిక): ఇబ్రహీంపట్నం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వరరావు పేటకు చెందిన జంగిటి చిన్న నర్సయ్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అనిల్ సోమవారం తెలిపారు. అడవి జంతువుల షికారు కోసం చిన్న నర్సయ్య ఫెన్సింగ్ తీగకు కరెంట్ షాక్ పెట్టగా అది తాకి అదే గ్రామానికి చెందిన నవీన్ శనివారం మృతి చెందాడు. నవీన్ మృతితో భయపడి నర్సయ్య ఆత్మహత్యకు పాల్పడినట్టు పేర్కొన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరిత వ్యాఖ్యాలకు నిరసనగా దళిత సంఘాల మౌన ర్యాలీ

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 23డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యాలకు నిరసన వ్యక్తం చేస్తూ హుజూర్ నగర్ పట్టణ అంబేద్కర్ సంక్షేమ సంఘం మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మౌన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మీసాల శరత్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను ప్రతిష్టించి ఆయన ఔన్యత్యాన్ని కొనియాడుతుంటే కేంద్రమంత్రి అమిత్ షా ఒక భారతీయ పౌరుడై ఉండి రాజ్యాంగ నిర్మాతపై చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను ఖండిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో మౌన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింతిరాల నాగయ్య, మంద నాగరాజు,ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రెడపుంగు రాము, కందుకూరి రాము,మున్సిపాలిటీ కౌన్సిలర్ కస్తాల శ్రవణ్ కుమార్, మాజీ జడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, మీసాల కిరణ్, ఎం జె ఎఫ్



నియోజకవర్గం అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర, మేళ్లచెరువు ముక్కంటి, కస్తాల రవి మేళ్లచెరువు చిన్న లక్ష్మయ్య, పెదబాబు, రాజేష్,మేరిగ సాయి, మేళ్లచెర్వు సురేష్, నూకపంగు ప్రసాద్, చింతల వెంకటేశ్వర్లు, మీసాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ ఆడిటోరియం ముందు నిర్వహించిన క్రిస్మస్ కార్నివాల్ కు జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి





కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 23: కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం ముందు నిర్వహించిన క్రిస్మస్ కార్నివాల్ కు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి క్రిస్టమస్ కేక్ కట్ చేసి పిల్లలకు అందించారు .కార్నివాల్ నీ ఉద్దేశించి పిల్లలను అభినందించారు, అంతే కాకుండా కేజీబీవీ పిల్లల చేత తయారు చేసిన వస్తువులు ఇందులో ప్రత్యేకం క్రిస్టమస్ స్టార్స్, క్రిస్టమస్ ట్రీస్, క్రిస్టమస్ బెల్స్, సతక్లాస్ హాండ్ కర్చీఫ్ క్యాండిల్ స్టాండ్స్ బెల్స్ బాల్స్ మరియు పూలదండలు డెకొరేటెడ్ ఐటమ్ ప్రదర్శన మరియు అమ్మటం జరిగినది. వీటి ద్వారా పిల్లలకి విద్యతో పాటు బిసినెస్ స్కిల్స్ అలవాటు తో కే జి బి వి పిల్లల్లో ఆత్మ స్థైర్యం కూడా పెంపొందుతుందని డిఇఓ సిహెచ్ వీఎస్ జనార్ధన్ రావు, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేట్ డాక్టర్. కృపారాణి తెలిపారు.కార్నివాల్ ని అడిషనల్ కలెక్టర్,మున్సిపల్ కమిషనర్,ట్రైనీ కలెక్టర్ విచ్చేశారు విద్యార్థినలను ప్రత్యేకంగా అభినందించారు.

## భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 23ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి ఆర్ శివప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ అమిత్షా గారు మాట్లాడిన మాటలను వక్రీకరించి దళిత సమాజాన్ని భారతీయ జనతా పార్టీకి దూరం చేయాలని ప్రయత్నం చేస్తా ఉన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఉడగొట్టినటువంటి చరిత్ర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి యొక్క అంతక్రియలు ఢిల్లీలో కాకుండా బాంబేలో చేసినటువంటి చరిత్ర ముఖ్యంగా కాంగ్రెస్ అధినాయకత్వానికి ఎవరినైనా ఇష్టం లేకపోతే ఇలా అవమానించడం పరిపాటే ఈ రాష్ట్రంలో పీవీ నరసింహారావు అంతక్రియలను కూడా దేశ రాజధానిలో కాకుండా హైదరాబాదులో నిర్వహించడం జరిగింది ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఎప్పుడు కూడా దళిత నాయకునిగా కాకుండా ప్రపంచ మేధావిగా గుర్తిస్తా ఉంది ఇంతకుముందు జరిగిన పార్లమెంట్ ఎలక్షన్స్ లో కూడా భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తదని ఒక ప్రచారాన్ని నిర్వహించి దళిత ఓట్ బ్యాంక్ ని కులగొట్టాలని కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నింది కానీ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినంక ఎప్పుడూ కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేయలేదు రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ వస్తుంది ముఖ్యంగా ఒక చాయ్ వాలా ఒక బీసీ బిడ్డ ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రధానమంత్రి కాగలిగిండు అంటే దానికి కారణం భారత రాజ్యాంగం ఆ భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అనే విషయాన్ని నరేంద్ర మోడీ గారు అనేక సార్లు చెప్పారు ఈరోజు భారతీయ జనతా పార్టీ దళితులకు వ్యతిరేకమైతే %ఎంఎవ% కింద అనేకమంది దళిత మహిళ లకు లోన్లు ఇచ్చి వారిని కాబోయే పరిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతా ఉన్నాం. అలాగే డిక్కీ పేరు మీద యువతి యువకులకు ఆర్థిక తోడ్పాటు అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా అవకాశాన్నిస్తున్నాం అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు నడివాడిన ప్రదేశాన్ని పంచ తీర్థాలు పేరుతో క్షేత్రాలుగా నిర్మిస్తాం వున్నాం అలాగే ఒక ఎస్టీ మహిళను రాష్ట్రపతిగా చేసినటువంటి పార్టీ ఒక ఎస్సీ రామ్నాథ్ కోవింద్ రాష్ట్రపతిగా చేసినటువంటి పార్టీ కొత్తగా మంత్రివర్గంలో పది మందిని ఎస్సీలను కేంద్ర మంత్రులుగా చేసినటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ ,ముఖ్యంగా భారతరత్న ఇచ్చి గౌరవిం వించాలని నినదించినటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ ఈ పార్టీ దళితులకు ముఖ్యంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు మరియు రాజ్యాంగానికి వ్యతిరేకం మ ఒక్కసారి ఆలోచించాల్సిందిగా దళిత వర్గాలను కోరుకుంటా ఉనము అలాగే మొన్న జరిగినటువంటి మహారాష్ట్ర ఎలక్షన్స్ లో దళితులంతా భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగింది. దీన్ని ఓర్వలేక ఇటువంటి కుట్రలను కుతంత్రాలను కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుమార్ ,సందీప్, కెప్టెన్ రాజు ముత్యాలు సంజీవ్ బాలకృష్ణ మరియు పవర్ పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### -గ్రీవెన్స్ డే లో 45 ఫిర్యాదులు స్వీకరణ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 23:ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా



బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టై బెల్టులు అందజేత

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్టులు, ఇంగ్లీష్ ల్యాబ్ మెటీరియల్, స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కిష్టారెడ్డి, పాఠశాల అధ్యాపకుడు, లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టీచర్ సత్యనారాయ ణ మాట్లాడుతూ మానవ సేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బుక్స్, బుక్స్ మెటీరియల్ అందజేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో బూరుగుపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, టై, బెల్టులు, బుక్ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్




చైర్మన్ గోలి సంతోష్, లయన్ సంజయ్ గుప్తా, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ పరమేశ్వర చారి, లయన్ మల్లేశం గౌడ్, లయన్ దొంతుల సత్యనారాయణ, టీచర్లు శ్రీనివాస్, అర్జున్, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రఫీఖ్, కవిత, లక్ష్మీ ప్రసన్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మైనారిటీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



తుంగతుర్తి: తెలంగాణ పత్రిక డిసెంబర్ 23 తుంగతుర్తి మండల కేంద్రం లోని మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి రికార్డులు తనిఖీ చేసి పిల్లలకు నాణ్యతమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ కబడ్డీ, వాలీబాల్, కోకో, సూర్యాపేట జిల్లా నుండి తుంగతుర్తి మైనార్టీ స్కూల్ నుంచి సెలక్షన్ అయినా విద్యార్థులకు డ్రెస్ మెటీరియల్ కోసం 15000. వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన తుంగతుర్తి శాసనసభ్యులుగౌరవ శ్రీ మందుల సామేలు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీనరసింహస్వామి ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ వినోద్ కుమార్



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 23 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇట్టి బ్రహ్మోత్సవాల్లో మాజీ కరీంనగర్ ఎంపీ వినోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం తమ అదృష్టంగా భావించి దేవుడిని దర్శించుకోవడం జరిగిందని ప్రజలందరూ పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వేడుకోవడం జరిగిందని తెలియజేశారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న వారిలో టెక్స్టైల్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజన్న, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోర రాజు,తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ అంకారపు అనిత రవీందర్ , కోడం సంధ్యారాణి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి జగన్, క్యారం జగత్, లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్ అధికారులతో సమీక్షా నిర్వహించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 23 నిజామాబాద్ మున్సిపల్ శాఖ కార్యాలయంలో కమీషనర్ ఛాంబర్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ అధికారులతో సమీక్షా నిర్వహించడం జరిగింది. నగరంలో అహ్మద్ బజారు లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భారీ వ్యయంతో నిర్మించి నిరూపయోగంగా మారిందని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని అన్నారు, నెల రోజుల సమయంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించి ప్రజా ఉపయోగంలోకి తీసుకురావాలని మున్సిపాల్ కమీషనర్ ను ఆదేశించడం జరిగింది. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ఫుట్ ఫాత్ కబ్జాలు, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని వాటికీ తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించినట్లు తెలియజేసారు నగరం స్వచ్ భారత్ దిశగా క్లీన్ సిటీ చేసే బాధ్యత అందరు తీసుకోవాలని నిజామాబాదు కార్పొరేషన్ ను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టాలని అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలన్నారు. కార్పొరేటర్ల పదవి కాలం ముగుస్తుండటంతో కౌన్సిల్ సమావేశాలు త్వరలో నిర్వహించి డివిజన్ వారిగా ఉన్న రోడ్స్, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తగిన నిధులు మంజూరు చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమీషనర్ రాజేందర్,అసిస్టెంట్ కమీషనర్ శంకర్, మురళి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి-నిర్మల్ కాంగ్రెస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 23:- భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్ అంబేద్కర్ గారిపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోరుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. దేశానికి మార్గం చూపిన మహనీయుడు అంబేద్కర్ గారిని అవమానిస్తే దేశం సహించబోదని హెచ్చరించారు. వెంటనే అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.



# మైనార్టీ గురుకుల పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు భర్తీ

## -ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

## -మైనారిటీస్ సంక్షేమ అధికారి టి. విజయేందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 23:రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న నల్లగొండ జిల్లా మైనారిటీ గురుకుల పాటశాలలు /కళాశాల లో ఔట్ సోర్సింగ్ పద్ధతిన టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులో పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు నుండి దరఖాస్తులను ఆహ్వానించబడుచున్నవి.ఖాళీల వివరాలు:దేవరకొండ బాయ్స్ స్కూల్ లో పి.జి.టి–తెలుగు ,ఇంగ్లీష్ , బయో సైన్స్ ,టీ.జి .టి–మ్యాథ్స్(జనరల్ ) ,నకిరేకల్ గర్ల్స్ స్కూల్ లో టీ.జి .టి – సైన్స్ (మహిళ) నల్గొండ బాయ్స్ కాలేజీ లో–స్టాఫ్ నర్స్(జనరల్1) ,అనుముల హాలియా బాయ్స్ స్కూల్ లో – స్టాఫ్ నర్స్(జనరల్1) నల్గొండ గర్ల్స్ స్కూల్ లో – డేటా ఎంట్రీ ఆపరేటర్(మహిళ) , కొరకు మహిళ ,పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడును.అభ్యర్థుల విషయ పరిజ్ఞానం బోధనా నైపుణ్యం అనుభవం ఆంగ్ల భాషా పరిజ్ఞానం డెమో ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేసి అవుట్ సోర్సిగ్ విధానం లో అవకాశం కల్పించబడును. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను, హెచ్ కంప్యూటర్స్ సర్వీసెస్



,సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా , మైసయ్య కాంప్లెక్స్, నల్గొండ, లో 27 వ తారీకు సాయంత్రం 5 గంటల వరకుసమర్పించగలరు. ఈ అవకాశమును సద్వినియోగపర్చుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి టి. విజయేందర్ రెడ్డి తెలిపారు.

# ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టి సర్వే వేగంగా పూర్తయ్యేలా చూడాలి

## - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్



వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వేపై మండలాల ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టి సర్వే వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రత్యేక అధికారులతో వీసీ ద్వారా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలాల ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టి సర్వే వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.సర్వే నెమ్మదిగా జరుగుతున్న చోట ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.సర్వే వేగంగా పూర్తయ్యేలా సర్వేయర్లకు దిశ నిర్దేశం చేయాలన్నారు.నిర్దేశించిన గడువులోగా సర్వే పూర్తి కావాలని ఆదేశించారు.ప్రతిరోజు ప్రతి సర్వేయర్ 25 ఇండ్లను సర్వే చేయడం లక్ష్యంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. సమావేశంలో మండలాల ప్రత్యేక అధికారులు,ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు,తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటర్ జాబితాను రూపొందించాలి

## రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి. బాలమాయాదేవి

## ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ-కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్గొండ డిసెంబర్ 23:జనవరి 1, 2025 ఆధారంగా తయారు చేస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు,రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి. బాలమాయాదేవి ఆదేశించారు.సోమవారం ఆమె నల్లగొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక ఓటరు జాబితా పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ ,ఆర్డీవోలు,తహసిల్దారులతో సమీక్షించారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై నిర్వహించే సమావేశాలనన్నింటిని వెబ్ సైట్ లో ఉంచాలని చెప్పారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు చాలా ముఖ్యమని, కార్డులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని, కార్డులలో ఒకరి ఫోటో బదులు ఇంకొకరి ఫోటో రాకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశిస్తూ మాదిరి ఫోటో ఓటరు గుర్తింపు కార్డును పరిశీలించారు. ఓటరు జాబితా లో ఎలాంటి తప్పులు లేకుండా పోలింగ్ కేంద్రం వారిగా పరిశీలన చేయాలని, ముఖ్యంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనవరి 6 ,2025 న తుది ఓటరు జాబితా ప్రచురించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, వాటి పరిష్కారం తదిత అంశాలపై ఆమె సమీక్షించారు. పిడబ్ల్యుడి మార్కింగ్స్ జాగ్రత్తగా చేయాలని ,అదేవిధంగా గత సంవత్సరం గుర్తించిన చనిపోయిన అన్ని కేసులను ఎన్నికల ప్రకటన వల్ల తొలగించలేకపోయామని అలాంటివిఈ విడత పూర్తిగా తొలగించాలని అన్నారు .ఎక్కడైనా ఎక్కువ మొత్తంలో ఓటరు జాబితా సవరణ దరఖాస్తులు వచ్చినట్లయితే అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించాలని, చనిపోయిన కేసుల తొలగింపు పై మరింత దృష్టి సారించాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ,తుది జాబితా తయారు లో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా తనిఖీ చేస్తున్నామని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులు, మార్పులు, చేర్పులపై తనతో పాటు, డిఆర్ఓ సైతం పరిశీలన చేయడం జరుగుతున్నదని తెలిపారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ప్రత్యేక ప్రచార దినాల నిర్వహణ, తదితర అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని ఆమె వెల్లడించారు.ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 7 లక్షల 40971 మంది పురుష ఓటర్లు,7 లక్షల 61105 మంది మహిళ ఓటర్లు,127 మంది ట్రాన్స్ జెండర్లు, మొత్తం 15 లక్షల 2203 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల తయారీ తుది జాబితా తయారీకి సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆమె ఓటర్ జాబితా పరిశీలకు రాలికి వెల్లడించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, ఆర్డీవోలు ఎస్. రమణారెడ్డి, వై. అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు ,సంబంధిత తహసిల్దార్లు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## ఆరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# ఆకట్టుకున్న మాక్ పోలింగ్



మంచాల డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):–మంచాల మండలం,ఆరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు విద్యార్థులు మాక్ పోలింగ్(నమూనా ఎలక్షన్)ను విజయవంతంగా నిర్వహించారు.అందులో భాగంగా ఎన్నికలలో నలుగురు అభ్యర్థులు నామినేషన్ వేసి ఎన్నికలలో పోటీ చేశారు.వారిలో హరీష్,కిరణ్,సంయుక్త,శ్వేత,వినయ్ కుమార్ అభ్యర్థులుగా ఎన్నికలలో నిలబడ్డారు.విద్యార్థులంతా ఓటర్లుగా మారి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.ఎన్నికల ఫలితాలలో వినయ్ కుమార్ విజయం సాధించడం జరిగింది.ఈ మాదిరి ఎన్నికల కార్యక్రమం పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వెంకట్ నరసయ్య,మోతిలాల్ పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్ గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాల లో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఆరుట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిదర్ గౌడ్ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచములోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారత దేశం,ఓటు హక్కు అనేది మనకున్న ఆయుధం అందువల్ల భారతదేశంలోని ప్రతి పౌరుడు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులంతా తమ తల్లి దండ్రులను సమాజంలో ఓటుకు అర్హులైన వారందరిని తమ ఓటు హక్కును వినియోగించుకునే విధముగా ప్రోత్సహించాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ వసతి గృహాలు

# ఆకస్మిక తనిఖీ,రిజిస్టర్లు పరిశీలన

### హాస్టల్లో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి

### బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి. బాలమాయ దేవి

తెలంగాణ పత్రిక, నల్లగొండ డిసెంబర్ 23:ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని బీసీ సంక్షేమ హాస్టల్లో మెనూను తు .చా తప్పకుండా అమలు చేయాలని,వసతి గృహాలు శుభ్రంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి. బాలమాయ దేవి అన్నారు.సోమవారం ఆమె నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా నల్గొండ పట్టణంలోని బాలికల కళాశాల వసతి గృహాన్ని ,బాలుర కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదులను, డైనింగ్ ను, స్టోర్ రూమ్ లను ,స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ముందుగా ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వంటగదిని విద్యార్థులకు భోజనం వండే బియ్యాన్ని తనిఖీ చేశారు. వంటగదిలోకి ఈగలు, పురు గులంటివి రాకుండా మెస్ ఏర్పాటు చేయాలని అన్నారు .కుకింగ్ ఏరియా, వాషింగ్ ఏరియా ను చూశారు.విద్యార్తినిలతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉందని? బాగా వండుతున్నారా ?అని అడిగారు. సోమవారం వారికి ఇచ్చిన అల్పాహారం,మధ్యాహ్నం భోజనాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ ఇవ్వాలని , మరుగుదొడ్లు అన్ని శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెస్ కమిటీల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని బాగా కష్టపడి చదవాలన్నారు. అనంతరం ఆమె బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని తనిఖీ



చేశారు.ఆక్కడ వంటగదిని తనిఖీ చేయడమే కాకుండా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. డిగ్రీలో ఎలాంటి కోర్సులు చేస్తున్నారని? మధ్యాహ్నం భోజనం ఏం తిన్నారని? ఉదయం అల్పాహారం ఏమిచ్చారని? అడిగి తెలుసుకున్నారు వంట పదార్థాలు, వంట సామాగ్రి వృధా చేయకూడదని, అవసరమైనంత మేర మాత్రమే వినియోగించాలని ఈ సందర్భంగా చెప్పారు .ఆదివారం అందరికీ సరిపోయిన విధంగా అల్పాహారం పెడుతున్నారా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు.మెడికల్ చెకప్ గురించి అడిగారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నజీమ్ అలీ, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాసులు, బిసి సంక్షేమ హాస్టల్ ఆర్ సి ఓ, వసతి గృహాల అధికారులు ఉన్నారు.

# తంగళ్ళపల్లి లో క్రిస్మస్ వేడుకలుపాల్గొన్నప్రముఖులు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 23 తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో భాగంగా సోమవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇమ్మానుయేల్ చర్చ్ కాంపౌండ్ లో మండల తహసీల్దార్ జయంత్ కుమార్ అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలు మండల ఫాస్టర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా సిరిసిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్ముల స్వరూప తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ) పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్నేహభావంతో క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం నిధులను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, చిన్నలింగపూర్ మాజీ ఎంపీటీసీ బేరినేని రాము, జిల్లా ఫిషరీస్



ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు మునిగెల రాజు, గుగ్గిళ్ల అభి, రెడ్డి పర్శరాములు, మండల ఫాస్టర్ల అధ్యక్షుడు గట్టు వెంకట్ రెడ్డి, చర్చ్ ఫాస్టర్ జేమ్స్ రెడ్డి, ఫాస్టర్లు నక్క ప్రేమ్, వెంకట రెడ్డి, తిరుపతి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జిపి పారిశుద్ధ్య కార్మికులకు రగ్గులు పంపిణీ



కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 23.కోటగిరి మండల కేంద్రంలో సోమవారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు లైన్స్ క్లబ్ కోటగిరి డైమండ్, తేల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు రగ్గులను అందజేశారు. చలికాలం కావడంతో కార్మికులు ఉదయం వేళ ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రగ్గులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా రవిన్న యువసేన సభ్యులు సేవ దృక్పథంతో మంచి మనసుతో ఆలోచించి ఇలాంటి పనులు చేపట్టడం అభినందనీయమని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. పంచాయతీ కార్మికులకు 20 మందికి రగ్గులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో ముజాఫర్ బేగ్ లైన్స్ క్లబ్ డైమండ్ అధ్యక్షులు తేల్ల రవికుమార్ కార్యదర్శి హనుమంతరావు పటేల్ మాజీ వార్డ్ సభ్యులు అరుణ్ గౌడ్ తెల్ల చిన్న అరవింద్ గజేందర్ గంగా ప్రసాద్ గౌడ్ కప్ప సంతోష్ శ్రీకాంత్ యోగేష్ లక్ష్మీకాంత్ లక్ష్మీ రాజ్ సందీప్ హన్మండ్లు నిఖిల్ రమేష్ బర్ల చిన్న మధు అర్పిత్ అమీర్ హైమద్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి- “మధ్యాహ్న భోజనం బంద్” పేరుతో సమ్మె నిర్వహిస్తాం-పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 23:– మధ్యాహ్న భోజన యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రోడ్డుపై భైఠాయించి ధర్నా నిర్వహించడం జరిగింది. బొమ్మెన సురేష్ సిఐటియు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత నాలుగు నుంచి “మధ్యాహ్న భోజనం బంద్” పేరుతో కార్మికులు సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు 10000, రూపాయలు ఇవ్వాలని కోరుతూ. ముధోల్ నియోజకవర్గ పరిధిలోని తానూరు మండల కేంద్రంలో రోడ్డుపై బెటాయించి ధర్నా నిర్వహించడం జరిగింది.మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకు ఇచ్చే మెను చార్జీలు పెండింగ్ లో ఉన్నాయి. నెలలు తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసే ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, విద్యార్థులకు వంట చేసి పెడుతున్నారు. దీంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో చేసిన వాటికి బిల్లులు రాలేదు, పైగా రాగి జావా పోయాలి. బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా, కనుక ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని 8 డిమాండ్లతో కోరుతున్నామన్నారు. పెండింగ్లో ఉన్న కోడిగుడ్లు బిల్లులు వెంటనే చెల్లించాలి, ప్రభుత్వమే కోడిగుడ్లు నేరుగా అందించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా పిల్లలకిచ్చే మెను చార్జీలు పెంచాలి. తక్షణమే పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.





ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 10000 రూపాయలు అమలు చేయాలి. ప్రతి స్కూలుకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి, అవసరమైన గ్యాస్ను సరిపరి చేయాలి. ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. మధ్యాహ్న భోజనం నిర్వహణను అక్షయపాత్రలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదు. ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు కల్పించాలి. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నభోజన యూనియన్ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు, తానూరు మండల అధ్యక్షులు గంగాధర్, సవితబాయ్, లాలు, గంగాధర్, దోడివా, నాగబాయి, రుక్మబాయి తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ వైన్స్ లో దొంగల హల్ చల్-దర్యాప్తు చేపట్టిన పోలీసులు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోనీ భద్రకాళి వైన్స్ లో ఆదివారం అర్ధరాత్రి చోరీ,గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి పెంకులు తీసేసి లోపలికి చొరబడి 20,000 వేల నగదు,రెండు లక్షల విలువ చేస్తే మద్యం బాటిల్లను ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం షాప్ ఓపెన్ చేయగా ఇంటి పెంకులు తీసేసి ఉండడంతో షాప్ యజమానులకు అనుమానం రాగా సిసి కెమెరా పర్యవేక్షించగా దొంగలు చోరీ చేసినట్లు తెలుసుకున్న యజమాన్యం మరుక్షణమే పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును,సి సీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను పరిశీలించిన పోలీసులు క్లూస్ టీమ్ నీ రంగంలోకి దించి ఫింగర్ ప్రింట్లు ఇతర ఆధారాలను సేకరించారు. చోరీ జరిగిన సంఘటన అర్ధరాత్రి 1 గంటల సమయంలో జరిగినట్లు అనుమానిస్తున్నారు.దుండగులు మాస్కులు పెట్టుకొని వైన్స్ లో చోరబడి చోరీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం పోలీసులు ముమ్మురం చేసి దొంగలను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## నస్పూర్ లో ఉరి వేసుకున్న వ్యక్తి




నస్పూర్, డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక): నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన కోయల శ్రీనివాస్ 43 సంవత్సరములు సోమవారం రోజున మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఉరివేసుకొని చనిపోయినాడు. అప్పుడప్పుడు నా భర్తకు ఫిట్స్ వస్తూ ఉండేది ఏమి పని చేయక తాగుతూ బానిసై జీవితంపై విరక్తి చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని చనిపోయినాడు. అతని భార్య కోయల రూప దరఖాస్తు ఇవ్వగా సిసిసి నస్పూర్ ఎస్సై సుగుణాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.

## అప్పుల బాధ భరించలేక రామయ్య పల్లి లో యువ రైతు ఆత్మహత్య



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక:అప్పుల బాధ భరించలేక ఓ యువ రైతుఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రామయపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. స్థానిక ఎస్సై రాజు కథ నం మేరకు రామయపల్లి గ్రామానికి చెందిన యువ రైతు బత్తులరాజు 34కుతనకున్న వ్యవసాయసాగు కోసం కొన్ని బోర్లువేశారు. ఇతరత్రాచేసిన అప్పులు అధికంకావడంతోఅప్పులు ఇచ్చినవారు తనకు డబ్బులుచెల్లించాలని వేధించడంతో తాను చనిపోతానని తమ్ముడు చెప్పిన ట్లు ఎస్ఐతెలిపారు ఆదివారంరాత్రిరాజుఇంట్లో లేకపోవడంతో భార్యరేణుక కుటుంబ సభ్యుల రాజు కోసం వెతికగాగ్రామసమీపంలోని పటేల్ కుంట వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అన్నారు..

## ..కలెక్టర్ ఆదేశించిన జిల్లా అధికారులు విస్మరించారు....మంగలి చంద్రమౌళి..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 23 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గంభీరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు చంద్రమౌళి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి రెండు రోజుల్లోనే ఎంపీడీవో పై విచారణకు ఆదేశించిన విచారణలో విస్మరించిన జిల్లా అధికారులు విచారణ చేయకపోవడంలో అంతర్యమేమిటో తెలిపాలని మంగలి చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని ప్రజలందరూ కూడా పెద్ద ఎత్తున నిరసన తెలుపాలని దానికి సంపూర్ణం మద్దతు సహకారం అందించి అవినీతి అంతం మన పంతం అనే నినాదంతో ముందుకు ఉండాలని విజ్ఞప్తి చేశారు గ్రామపంచాయతీ కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నా ఇబ్బందుల కూడి చేస్తున్న ఎంపీడీవో పై శాఖా పరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగలి చంద్రమౌళి జిల్లా కలెక్టర్ జెడ్పి సీఈఓ కోరారు

## "పుడమిపుత్ర" పురస్కారాలు- 2023 అవార్డు గ్రహీత

### బండారి విజయ-వెంకటేష్ దంపతులకి అభినందనలు తెలిపిన జడ్పీ ఛైర్పర్సన్ దావా వసంత



సారంగాపూర్ మండల్ (తెలంగాణ దినపత్రిక) డిసెంబర్ 23సారంగాపూర్ మండలం లోని పెంబట్ల గ్రామానికి చెందిన బండారి విజయ – వెంకటేష్ దంపతులు "పుడమి పుత్ర" పురస్కారాలు–2023 అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్పర్సన్ దావా వసంత మాట్లాడుతూ విజయ – వెంకటేష్ దంపతులు చాలా సంవత్సరాల నుండీ పుచ్చకాయ , మస్క్ మిలోన్ మరియు ఎన్నో వినూత్న రకాల పంటలు పండిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఎక్కడో పండించే పుచ్చకాయను మన ఊరిలో మన రైతు పండిచడమే కాకుండా రైతు నుండి వినియోగదారుడికి నేరుగా అందించడమే లక్ష్యంగా విజయ – వెంకటేష్ దంపతులు ముందుకు సాగారు. జగిత్యాల జిల్లాకే ఈ అవార్డు గర్వకారణం అని పేర్కొన్నారు.రైతు దినోత్సవం సందర్భంగా దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్పర్సన్ దావా వసంత, ఒడ్నాల రాజశేఖర్,చిట్ల రమణ, ప్రభాకర్, రాజు,వెంకటేష్,రాజారెడ్డి ,నరేష్,ప్రమోద్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతికి సంతోషానికి నిదర్శనమే క్రిస్మస్...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:23శాంతికి, సంతోషానికి నిదర్శనమే క్రిస్మస్ అని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. భీమ్‌గల్ మండలం మెరిడియన్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ.. హామీలను నెరవేరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ అధికారులు, చర్చి ఫాదర్లు, వేల్పూర్, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్లు ముత్యంరెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసిహా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివా సరావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం వేలాల ఎం. పి. పి. జాడి యేసయ్య వేలాల శివారులో జరుగుతున్న ఇరిగేషన్ వారి ఇసుక క్వారీలో అవకతవకలు నెలకొన్నాయని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అధికారులు నిబంధనలు పాటిస్తూ ఇసుక తీసుకునేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని రామ్ నగర్ కు చెందిన బొమ్మ కంటి శ్రీనివాస్ తనకు మంచిర్యాల శివారులో గల భూమికి సంబంధించి ధరణిలో తన పేరును పట్టాదారుగా నమోదు చేసి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన జాడి కళ్యాణ్ చక్రవర్తి తమకు లక్షెట్టిపేట మండలం వెంకట్రావు పేట గ్రామ శివారులో తమకు వారసత్వంగా వచ్చిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని తప్పుడు పత్రాలు సృష్టించి అసలైన పత్రాలుగా చలామణి చేస్తున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం కాసిపేట గ్రామానికి చెందిన సుంకరి విక్రమ్ తమ తండ్రిగారి పేరిట గల భూమిని గత 50 సంవత్సరాలుగా తమ కుటుంబం సాగు చేసుకుంటూ జీవిస్తుందని, ఇప్పుడు కొంతమంది అక్రమంగా ఇట్టి భూమిని ఆక్రమించుకోవడంతో పాటు తిరిగి మాపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన బి. శ్రీదేవి తనకు ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం కింద సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన పెద్దపల్లి సరస్వతి మండలంలోని వడల్ గ్రామ శివారులో తమ తండ్రి పేరిట గల భూమిని తమకు తెలియకుండా తన సోదరులు విరాసత్ పట్టా చేసుకున్నారని, ఇట్టి పట్టాను రద్దు పరచి తనకు వాటా ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రిని వెంటనే భర్తరఫ్ చేయాలి

### సూర్యాపేట జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరమ్



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 23 రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత షాను వెంటనే భర్తరఫ్ చేయాలని సూర్యాపేట జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటు వంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ ప్రెస్ మీట్ ద్వారా తీవ్రంగా ఖండించిది. సోమవారం సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ లో ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు మాట్లాడుతూ అంబేద్కర్‌ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని వారు ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు .జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు, జిల్లా ఎంజేఎఫ్ అధికార ప్రతి నిధి దేవపంగు బాబు మాదిగ, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ,నేలమరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

### కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం కోసం పనిచేస్తుంది: సురేష్ షెట్కర్. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు

### ఆదర్శ రైతులను సన్మానించిన ఎంపీ సురేష్,షెట్కర్, టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





సంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్. 23 తెలంగాణ పత్రిక:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుంది జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిలు అన్నారు. సోమవారం మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదిన దినోత్సవం , జాతీయ రైతు దినోత్సవం ను పురస్కరించుకొని పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో మంజీర రైతు సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవానికి వారు ముఖ్య అతిథులు గా హాజరై మాట్లాడారు. గత 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం రైతులకు రాయితీ విత్తనాలు రాయితీయంత్ర పరికరాలు ఇవ్వడం మానివేసి రైతులను మోసగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు 2 లక్షల లోపు రుణమాఫీ ఇవ్వడంతో పాటు రాయితీపై ఆధునిక వ్యవసాయంత్ర పరికరాలు, మరి ఇరిగేషన్ పరికరాలు ఇస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుంది అన్నారు. మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినాన్ని జాతీయ రైతు దినోత్సవం గా జరుపుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు రైతులకు రైతు ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, ఈ కార్డుల ద్వారా రైతులకు ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు వందేళ చూడాలని రైతులు ఎంపీటీసీఐసీ చైర్మన్ లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది ఆదర్శ రైతులకు ఎంపీ, టీజీఐఐసి చైర్మన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జెడి ఎంఎల్ఎస్ బండరీ వసంతకుమారి, మంజీరా సమాఖ్య రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లవ్ ఫీస్ట్ కార్యక్రమం

### రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజలను,వారి విశ్వాసాలను సమానంగా అదరిస్తుంది

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లెల చిన్నా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజలను,వారి విశ్వాసాలను సమానంగా అదరిస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లెల చిన్నా రెడ్డి అన్నారు.డిసెంబర్ 25న యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం మధ్యాహ్నం ఆలివ్ మెన్నోనైట్ బ్రెత్లం చర్చిలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రైస్తవులకు ఏర్పాటు చేసిన లవ్ ఫీస్ట్ కార్యక్రమానికి అదనపు కలక్టర్ సంచిత గంగ్వార్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 25వ తేదీన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదర సోదరిమణులు కలిసి ఉత్సవాలు జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లవ్ ఫీస్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యేసు ప్రభు దైవ దూత అని రోగులను,పాపులను,పీడితులను తన ప్రేమతో నయం చేస్తారని చెప్పారు. తాను జరుసలెం,బ్రేతలాం సందర్శించానని తెలిపారు. క్రిస్టియన్ మిషనరీ ద్వారా గొప్ప విద్యాలయాలు వైద్య శాలలు ఏర్పాటు చేశారని కొనియాడారు. పిల్లలను బాగా చదివించుకోవాలలి అప్పుడే అభివృద్ధి సాధిస్తారని సూచించారు. ఆలివ్ యం.బి.చర్చి ప్రాంతంలో ఒకప్పుడు వైద్య శాల,విద్యాలయం ఉండేదని,ప్రస్తుతం ఉన్న పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలోని క్రైస్తవ సోదరులకు క్రిస్ట్ మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పాస్టర్లకు పంచారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఏర్పాటు చేసిన భోజనాన్ని అందరితో కలిసి సహా పంక్తి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ ఛైర్మన్ మహేష్, మాజీ జడ్పి ఛైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కృష్ణ, క్రిస్టియన్ సంఘ నాయకులు ప్రసాద్, జయానంద్, జానప్ప, బెంజమిన్, రొనార్డ్, సుకన్య క్రిస్టియన్ సోదరులు అనేక మంది పాల్గొన్నారు.

## ఎస్సై పి బాబును సన్మానించిన...కుక్కల వెంకన్న



మఠంపల్లి, డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల నూతన ఎస్సైగా పి. బాబు ఇటీవల బాధ్యతలు తీసుకున్నారు. సూర్యాపేట జిల్లాయన్ ఎస్‌యుఐ నాయకులు కుక్కల వెంకన్న ఆధ్వర్యంలో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగత్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణకు అందరూ సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాలోతు ప్రేమ్ కుమార్ నాయక్ మాజీ సర్పంచ్ మాలోతు సక్రు నాయక్ గారు బాణోతు తులసి నాయక్ ,రఘునాధపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ రావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వర్ నాయక్ హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కుక్కల ప్రసన్న కుమార్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు సౌదాసౌత్ రవి నాయక్ పిల్లుట్ల సాయిబాబా గుగులోతు సంతోష్ నాయక్ , జైపాల్ నాయక్,పిల్లుట్ల సాయిబాబా,కుమ్మ రికుంట్లగోపి నాయుడు,మాలోతు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక సమస్యలకు నూతన చికిత్సలు...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 23భారత మానసిక వైద్య సమాజం మరియు జాతీయ యువ మానసిక వైద్యుల సదస్సు మానసిక వైద్య ప్రక్రియలో లైంగిక సమస్యలకు నూతన చికిత్సలు అనే అంశంపై ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నాగపూర్ లో జరిగిన సదస్సుకు ముఖ్య వక్త గా హాజరై ప్రసంగించారు. "అడ్వాన్స్డ్ ట్రీట్మెంట్ ఇన్ సెక్సువల్ డిసార్డర్స్ సైకియాట్రిక్ ప్రాక్టీస్"అనే అంశంపై డాక్టర్: విశాల్ ఆకుల, డాక్టర్: మనస్వి గౌతమ్ జైపూర్, డాక్టర్: నిష్కాసింహ పాట్నా, తదితరులు పాల్గొని విలువైన అభిప్రాయాలను పంచుకున్నామని తెలిపారు. ఈ చర్చ ఆసక్తికరంగా సాగి ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది అన్నారు. ఈ సమావేశానికి డాక్టర్: టి ఎస్ ఎస్ రావు, డాక్టర్: కె. మిశ్రా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్: విశాల్ ఆకుల నిర్వాహకుల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఆయన భారత మానసిక వైద్య సమాజ అధ్యక్షుడు డాక్టర్: లక్ష్మీకాంత్ రాథీ ,నిర్వాహక కార్యదర్శి డాక్టర్: ప్రీతం చండోక్ తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 23( తెలంగాణ పత్రిక)సెమీ క్రిస్మస్ అర్పణపల్లి గ్రామంలో జరిగిన సెమీస్ క్రిస్మస్ వేడుకలకు కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఈ పండుగ అందరికీ సంతోషాన్ని మిగిల్చాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ యువజన జిల్లా నాయకులు గంధసిరి శ్రావణ్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ అని,ఈ పండుగ త్యాగానికి,కరుణకు నిదర్శనమని అన్నారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతోపండగ జరుపుకోవాలని అభిలాషించారు. బత్తుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న,పాస్టర్ జాన్ మైబు, ఫర్జానా ,వేల్పుగొండ ప్రవీణ్,వేల్పుగొండ సురేష్,గుండాల ప్రశాంత్,రాపోలు రమేష్,సూర నరేష్,ఆలకుంట్ల చిన్నరాయుడు,శివరాత్రి సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు మోడం రాజు,బిర్రు సురేష్,వేల్పుగొండ కరుణాకర్,వేల్పుగొండ అశోక్,మరియు హెడ్ కానిస్టేబుల్ సమ్మిలాల్ ,కానిస్టేబుల్ రాజు, శ్రీనివాస్,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# సమయానికి రాని బస్సులు, సమయపాలన పాటించని ఆర్టీసీ అధికారులు

## భైంసా డిపో కి సంబంధించిన బస్సులు చాలా గ్రామాలకి అందించని సేవలు

## సరైన సమయపాలన పాటించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికుల గగ్గోలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 23:– సమయపాలన పాటిద్దాం.. అంటూ టీజీఆర్టిసి బస్సులో రాసి ఉండడం అప్పుడప్పుడు గమనిస్తూ ఉంటాం. కానీ సమయానికి బస్సులు రాక అసలు వస్తుందో రాదో అని సందిగ్ధంలో ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న కూడా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న భైంసా డిపో ఆర్టీసీ యాజమాన్యానికి ప్రజల ఇబ్బందులు పట్టడం లేదని పలువురు ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. భైంసా డిపో కి చెందిన బస్సులు చాలా గ్రామాల ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ఒక్క బస్సు దాదాపు 5 నుండి 15 గ్రామాలను ఇంకా చెప్పాలంటే ఎక్కువ గ్రామాలనే కలుపుతూ వెళ్తుంది. అలాంటి సమయంలో అన్ని గ్రామాల ప్రజలు వారి వారి పనుల కోసం భైంసా పట్టణానికి లేదా వేరే ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉంటున్నారు కానీ బస్సు వస్తుందా రాదా అనేది మాత్రం ఎవరికీ తెలియదు. ఎందుకంటే ఆ డిపో కి సంబంధించిన బస్సులు అన్నీ గ్రామాలకి ఒక ట్రిప్పు వేసేసి వచ్చి అటు నిర్మల్ ఇటు నిజామాబాద్ పట్టణాలకి తిప్పుతున్నారు. ప్రొద్దున ఒకసారి వెళితే గాని మళ్లీ అర్ధరాత్రి వరకు బస్సులు భైంసా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సేవలు అందించలేకపోతున్నాయి కారణం ఏంటని అడిగితే రోడ్లు బాలేక పోవడం వల్ల అని తీరిగ్గా సమాధానం చెప్పుకొస్తున్నారు అధికారులు. అలా భైంసా బస్టాండ్ నుండి భైంసా అబ్దుల్లాపూర్, కౌఠ–సాలాపూర్, మర్లగొండ, సూర్యాపూర్, గడ్ చాంద–బామిని వయా– లు ఈరూట్లలో చాలా గ్రామాలు ఉన్నాయి. ఇలా పలు గ్రామాలకు వెళ్లే బస్సుల రాకపోకల సమయాలను కుదించివేసి పట్టణాలకు ఆ సమయాలను వెచ్చించి ట్రిప్పులు తిప్పుతున్నారు. దీంతో ఉచిత ప్రయాణం పొందలేని ఆడపడుచులు చాలామంది ఆవేదన చెందుతున్నారు. కారణం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తున్నప్పటికీ ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడం మరికొన్ని గ్రామాలకు అయితే అసలు బస్సు సౌకర్యమే లేకపోవడంతో ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. మరోవైపు భైంసా–అబ్దుల్లాపూర్ కి చెందిన బస్సు వయా కారేగాం గ్రామాన్ని కలుపుతూ రోజుకి 6 నుండి 8 సార్లు ట్రిప్పులు వేయాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం ప్రొద్దున ఒకసారి సాయంత్రం 6 గంటలకి మరోసారి అది కూడా ఉదయం అబ్దుల్లాపూర్ నుండి భైంసా వరకు వెళ్లే గ్రామంలో వయా కారేగా గ్రామం నుండి వెళుతుంది. ఆ తర్వాత సాయంత్రం భైంసా నుండి అబ్దుల్లాపూర్ వెళ్లే క్రమంలో కారేగాం గ్రామాన్ని వయాగ తీసుకుంటుంది. దీంతో ఆ గ్రామస్తులకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అలా చాలా గ్రామాలకు ట్రిప్పులు వేయకపోవడం వల్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి చాలా గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా మారిందని చెప్పవచ్చు. బాసర లో ఆర్టీసీ అధికారుల ఇష్టా రాజ్యమే అని చెప్పవచ్చు సమయానికి రాని బస్సులు, వస్తే ఒకే సారి 3 నుండి 4 బస్సులు ఒకేసారి వెళ్తున్న వైనం. ఇబ్బందులు పడుతున్న ప్రయానికులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. అంతటికి కారణం భైంసా కి సంబంధించిన ఆర్టీసీ డిపో యాజమాన్యం సమయపాలన పాటించకపోవడం వల్లే అన్నిటికీ కారణమని చెప్పుకోవచ్చు. ఉదయం పూట బస్సులు సమయానికి రాకపోవడంవల్ల పాఠశాలకు వెళ్లకుండానే వెనుదిరుగుతున్న విద్యార్థులు ఎంతో మంది ఉంటున్నారు. ఒకవేళ ఎలాగోలా పాఠశాల కి వెళ్లినా సాయంత్రం నాలుగు గంటలకు పాఠశాలలు ముగియడంతో, రవీంద్ర





పూర్ శారదానగర్ ల తో పాటు భైంసా, నిజామాబాద్ లకు వెళ్లాలంటే సమయానికి బస్సులు రాకపోవడంతో బాసర బస్టాండ్ లో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని విద్యార్థులు, ప్రయానికులు వాపోతున్నారు. వరుసగా మూడు రోజులు పాఠశాల లకు క్రిస్ మస్ సెలవులు ఉండడం తో బాసర బస్టాండ్ లో వేచి ఉన్న ప్రయానికుల దృశ్యం మీరు చిత్రంలో చూడవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం పూట సరైన సమయం లో బస్సులను నడపాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ప్రయానికులు కోరుకుతున్నారు.

# విశ్వం అబకస్ అండ్ వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీలు:




జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 23:విశ్వం ఎడుటచ్ ఆధ్వర్యంలో అబకస్ అండ్ వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీలు జగిత్యాల లోని ఎస్ వి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి 30 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అబకస్ అండ్ వేదిక్ మాథ్స్ ఎగ్జామ్స్ లో పాల్గొన్న 320 మంది పిల్లల్లో ప్రథమ,ద్వితీయ బహుమతులలో 20 మంది పిల్లలు విజేతలుగా ఎంపికయ్యారు వీరు ఫిబ్రవరి 2 న జరిగే స్టేట్ లెవెల్ లో పాల్గొంటారని అని విశ్వం ఎడుటచ్ రీజనల్ హెడ్ వినాయక్, జోనల్ మేనేజర్ మారుతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్ హాజరయ్యారు. మున్సిపల్ చైర్ పర్స న్ అడువల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ పిల్లల్లో మాథ్స్ అంటే ఎంతో భయం ఉంటుందని ఈ అబకస్ నేర్చుకోవడం వలన పిల్లల్లో సృజనాత్మక శక్తి, జ్ఞాపకశక్తి పెంపొందించేందుకే కాకుండా మాథ్స్ అంటే భయం వీడి ఉన్నతంగ యెదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు,ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు హాజర య్యారు మరియు విశ్వం టీం రాహుల్,శివ, సాయి, స్రవంతి, లక్ష్మీనర్సయ్య,సురేందర్,సాగర్, ఉమా రాణి,మహేష్,కిశోర్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పట్టణంలో భారీ ర్యాలీ

## ఐక్యమత్యంతో ట్రాఫిక్ నిబంధనలు పాటించి భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలి

## శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-డిఎస్పి రాజశేఖర్ రాజు




తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 23:మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో అధికంగా పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యని నియంత్రించేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా పట్టణంలోని వ్యాపారస్తులకు, షాపింగ్ మాల్స్ కి, ప్రజలకు, ప్రయాణికులకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు.మున్సిపల్ సిబ్బంది, పోలీస్ అధికారులు, ప్రజా ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు కలసి పట్టణంలోని ఫ్లైఓవర్ నుంచి బస్టాండ్, డాక్టర్స్ కాలని, గణేష్ మార్కెట్, పెద్ద బజార్ గుండా రాజీవ్ చౌక్ మీదుగా తిరిగి బస్టాండ్ వరకు ట్రాఫిక్ నియంత్రణ అవగాహన ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో రోజు రోజుకు జనాభా, వ్యాపార సంస్థలు పెరుగుతున్నప్పటికి పెరుగుతున్న జనాభా ప్రకారం కావాల్సిన వసతులు మాత్రం గత 20 సంవత్సరాలుగా ఏమాత్రం మారలేదు అని అన్నారు. మన మిర్యాలగూడ పట్టణంలో ఒకే ఒక్క ప్రధాన రహదారి ఉండటం మూలాన, వ్యాపార సంస్థలు అన్ని ఒకే రోడ్డుపై ఉండటం మూలాన రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య అధికమవుతుంది అని అన్నారు. గత వైఫల్యాల గురించి చర్చించుకోవడం మానేసి సమస్య పరిష్కారం కోసం మనం చేయాల్సిన కార్యాచరణ ఏంటి అని ఆలోచించిగత నెల రోజులుగా ప్రతీ రోజూ రోడ్డుపై ఉన్న వ్యాపారస్తులకు , ప్రజలకు తగు సూచనలు చేస్తూ పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు శ్రమిస్తూ ఉన్నారు. కేవలం ప్రజా ప్రతినిధులను, అధికారులను సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నించడం, విమర్శించడం కాకుండా తమ వంతు బాధ్యతగా ప్రతీ పౌరుడు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తూ పరిష్కారం వెతకాలి అని అన్నారు. అందరం బాధ్యతతో కలసి పనిచేస్తేనే ఈ సమస్యకి పూర్తి పరిష్కారం జరుగుతుంది అని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం




మేము చేస్తున్న ఈ కార్యక్రమాలు , మేము తీసుకుంటున్న ఈ నిర్ణయాలు వ్యాపారులను, ప్రజలను తాత్కాలికంగా కొంచెం ఇబ్బంది పెట్టినా.. దీని ఫలితం భవిష్యత్తులో తెలుస్తుంది అన్నారు ఇప్పుడు నన్ను విమర్శించినా పర్వాలేదు కానీ భవిష్యత్తులో నేను తీసుకున్న నిర్ణయాన్ని మీరే అభినందిస్తారు అని అన్నారు. ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారులు ప్రతిఒక్కరూ అధికారులకు సహకరించండి అందరం కలిసి ట్రాఫిక్ సమస్యని సునాయాసంగా పరిష్కరించగలం అనే సందేశాన్ని పంపేందుకే ఈ రోజు ఈ అవగాహన ర్యాలీ నిర్వహించాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ విజయవంతం చేసిన పోలీస్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, సంఘాల నాయకులకు, రైస్ మిల్లర్స్ కి, డాక్టర్స్ యూనియన్ వారికి, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్



వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి:వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం, వారి భవిష్యత్తు కోసం ఎంతో వెచ్చిస్తోందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించారు. వసతి గృహ విద్యార్థినిలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్, బ్లాంకెట్లను, స్వెటర్లు, రింగ్ బాల్స్, చెస్ మెటీరియల్స్, సహా పలు ఆట వస్తువులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాల్ని, సదుపాయాలను చక్కగా వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# .జాతీయస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ప్రోత్సాహకం..

## ..మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 23:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామం త్రో బాల్ ఆటలో ప్రభుత్వ పాఠశాల నుండి త్రో బాల్ ఆటలు ఆడటానికి జాతీయస్థాయిలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుండి జిల్లా పాలనాధికారి సందీప్ కుమార్ జూ క్రీడాకారులను ప్రోత్సహించడానికి సుమారు 40 వేల విలువ కలిగిన క్రీడా సామాగ్రి షూలు మరియు ఆటకు సంబంధించిన డ్రెస్సులు టీ షర్టులను అందించగా క్రీడాకారుల యొక్క ప్రయాణ ఖర్చుల నిమిత్తం తన సొంతంగా కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి 10 వేల రూపాయలు అందించారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలని ఆలోచనతో ఎటువంటి ఆటకు సంబంధించిన క్రీడాకారులను అయినా ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని తెలపారు ఈ సందర్భంగా క్రీడాకారులు కేకే మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ తోపాటు



మండల అధ్యక్షుడు హమీద్ మరియు బీసీ అధికార పర్శ హన్మాండ్లు లకు క్రీడాకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హమిద్ బీసీ అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగి స్వామి కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజా గౌడ్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజనర్సు సీనియర్ కాంగ్రెస్ నేత గోపాల్ రెడ్డి గారు విట్టల్ గౌడ్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆజం రాజ మహిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## -రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):–నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. ఏ ఐ సి సి పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నేడు అనగా ఉదయం 11:00 గం లకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు మేరకు కొంగరలోని అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించు ర్యాలీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శాసనస భ్యులు,శాసనమండలి సభ్యులు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు,మండల పార్టీ అధ్యక్షులు,డివిజన్ పార్టీ అధ్యక్షులు, ఎన్ ఎస్ యూ ఐ విభాగం నాయకులు,యువజన కాంగ్రెస్ విభాగం నాయకులు,మహిళ విభాగం నాయకురాళ్ళు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, ఎస్టి,ఎస్సి, బిసి,మైనారిటీ సెల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ పిలుపునిచ్చారు.



# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్. 23 తెలంగాణ పత్రిక సోమవారం కల్లెక్టరేట్ సమావేశం సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు , అర్జీలు , ప్రజా వినతులను , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,(స్తానిక సమస్థలు ), డి పి ఓ సాయిబాబా, డి ఆర్ ఓ పద్మజ రాణి గార్ల తో కలిసి స్వేకరించారుప్రజా వాణిలో మొత్తం 68 దరఖాస్తులు రాగా, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ స్పెషల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్ర




మం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని, ఈసందర్భంగా ,క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు . ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా ఇసుకసురుల దందా

## నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో ఎంచక్కా రవాణా

### నిద్రమత్తులో రెవెన్యూ అధికారులు

మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23( తెలంగాణ పత్రిక):సొంత ట్రాక్టర్ కలిగి ఉండి,పేరు పలుకుబడి కలిగి ఉన్న నాయకులతో మంచి పరిచయం ఉంటే చాలు ఇసుక దందా రాత్రి పగలు అని తేడా లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఏదేచాగా సాగుతున్న ఇసుక రవాణా దందా.... ఇసుకసురుల ఇసుక ట్రాక్టర్ లను ఏ అధికారి కూడా తనిఖీ చేయకుండా అటుపక్కే ముఖం చూపించకుండా ఏమీ తెలియనట్టు ఉంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా ఆపిన తెలిసిన నాయకులతో అధికారులకు వారి పలుకుబడిన ఉపయోగించి ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ వాహనాలను విడిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ప్రతిరోజు కేసముద్రం ఇనుగుర్తి మండల కేంద్రాలలో చోటు చోటు చేసుకుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. ఇసుకను సమీప వాగుల నుండి నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో రాత్రి పగళ్ళు అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తూ అవసరమైన వారికి 5000/- నుండి 6000/- వరకు అమ్ముకుంటూ సొమ్ము సొమ్ము చేసుకుంటున్నారని. ఇసుక దందాలో మంచి లాభాలు ఉన్నాయని కొంతమంది ప్రత్యేకంగా దండాలు చేయడం కోసమే ట్రాక్టర్లు కొనుగోలు చేస్తున్నారని పలువురు గుసగుసలాడుకోవడం తెలుస్తుంది. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఇసుక ట్రాక్టర్ లను పట్టుకొని సీజ్ చేసిన సంఘటనలు ఇప్పటివరకు జరగలేదని పలువురు ఆశ్చర్యం వ్యక్త పరుస్తున్నారు. కొంతమంది ఇసుక సురులు తమ పలుకుబడి తో పైరవీలు చేసిన వారి దంతాలకు అడ్డు రాకుండా ముడుపులు ముట్ట చెబుతున్నారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఎదోచ్ఛగా ఇసుక దందా లు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై రెవెన్యూ అధికారులపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ప్రజలు చర్చ నీ అంశంగా భావిస్తున్నారు.. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న బడా బాబులపై అదేవిధంగా వారికి సహాయ సహకారాలు అందిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ)100 సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయండి



**తుర్కయాంజల్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):**–భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాల గోడపత్రికను సోమవారం రోజు తుర్కయాంజల్ చౌరస్తాలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పి శివకుమార్ గౌడ్ అధ్యక్షతన విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ సిపిఐ 1926 డిసెంబర్ 26 న ఆవిర్భవించి అనేక పోరాటాలు చేసిందన్నారు.భారత స్వాతంత్రోద్యమం లో పాల్గొని ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసి దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిందని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం,భుక్తి కోసం అనే నినాదంతో గెరిల్ల దలాన్ని నడిపి 4000 మంది ప్రాణ త్యాగం చేసిన ఘనత సిపిఐ పార్టీది అని అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సిపిఐ ఎక్కడా రాజీపడకుండా రాష్ట్ర ఏర్పాటు కచ్చితంగా జరగాలని నిరంతరం పోరాటం చేసిందని అన్నారు.సాధించుకున్న తెలంగాణలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు చేస్తుందని తెలిపారు.ఈ తరుణంలోనే సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ప్రజలందరికి ఆయన పిలుపునిచ్చారు.

ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లపు శివకుమార్,పిల్లి కృష్ణ,బ్రహ్మయ్య,శ్రీను గౌడ్,చెక్క యాదగిరి,కొట్య నాయక్,భాస్కర్ ,శ్రీను,ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్,గండికోట శివ,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘ యువజన విభాగం ఏకగ్రీవ ఎన్నిక



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23**:కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా మున్నూరు కాపు సంఘ భవనంలో ఎన్నిక నిర్వహించారు. కామారెడ్డి మండల మున్నూరు కాపు యువజన విభాగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామారెడ్డి మండల మున్నూరుకాపు యువజన విభాగం అధ్యక్షునిగా కానకుంట గోవర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మామిండ్ల మారుతి, ఉపాధ్యక్షునిగా పెద్ద పోతన్న గారి రాజేష్, బానాల సురేష్, కోశాధికారిగా రావుల నడిపి గంగాధర్, కార్యదర్శి లక్కాకుల లక్ష్మణ్, తోట సాయిలు, కార్యవర్గ సభ్యులుగా ముదాం మహేష్, కాసర్ల భూముడి బోదయ్య, సంగిశెట్టి నరేష్, బచ్చగారి భాస్కర్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల మున్నూరు కాపు సంఘ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# రైతన్నకు సమాజంలో సముచిత స్థానం దక్కాలి

**- బొమ్మనపల్లి విస్డం హైస్కూల్లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు..**





**చిగురుమామిడి,డిసెంబర్23(తెలంగాణ పత్రిక):**దేశానికి అన్నం పెట్టే రైతన్నకు సమాజంలో సముచిత స్థానం ఇవ్వాలని విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ కంది సంధ్య,ప్రిన్సిపాల్ నెల్లి శ్రీనివాస్ లు అన్నారు.జాతీయ రైతు దినోత్సవంను పాఠశాలలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు.భారతదేశపు రైతుల విజేతగా గుర్తింపు పొందిన భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినోత్సవంను పురస్కరించుకొని బొమ్మనపల్లి విస్డం హైస్కూల్ పాఠశాల విద్యార్థులు రైతుల వేషధారణలో రైతుల కష్టాన్నీ వ్యవసాయం యొక్క గొప్పతనాన్ని వివరించే ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది.విద్యార్థులు తమ వినయాలతో వ్యవసాయ పనులు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య,ప్రిన్సిపాల్ నెల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ రైతన్నకి మంచి రోజులు రావాలని సమాజంలో సముచిత స్థానం రావాలని, విద్యార్థులకు కూడా భవిష్యత్తులో రైతంగాన్ని వృత్తిగా ఎంచుకొని వ్యవసాయంలో భారతం అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కష్టపడి చేస్తున్న వ్యవసాయ పనులతో విద్యార్థులను నడిపిస్తున్నారని,వ్యవసాయం పనితీరు విద్యార్థులకు తెలియాలని రైతు దినోత్సవాన్ని తమ పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు.

# ఎడపల్లి పోలీస్ స్టేషన్ లో తనిఖీ చేసిన ఏసీపీ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 23ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం ఆయన ఎడపల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట సీఐ విజయ్ బాబు, ఎస్సై వంశీ కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

# జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థకు భారీ జరిమానా...!




అమెరికాకు చెందిన జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థకు భారీ షాక్ తగిలింది. ఈ సంస్థ తాయరు చేస్తున్న బేబీ టాల్కమ్ పౌడర్‌తో క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని గత కొంత కాలంగా పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ పౌడర్‌ను వాడి తనకు అరుదైన క్యాన్సర్ వచ్చిందంటూ అమెరికాకు చెందిన ప్లాటికిన్ ఇవాన్ అనే వ్యక్తి స్థానిక ట్రయల్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు సంస్థకు పెద్ద మొత్తంలో జరిమానా విధించింది. బాధితుడికి 15 మిలియన్ డాలర్లు అంటే రూ.126 కోట్ల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అంతేకాకుండా

అదనపు ఖర్చులు సైతం చెల్లించాల్సిందిగా తీర్పు వెలువరించింది. బేబీ టాల్కం పౌడర్‌కు పెట్టింది పేరుగా 1984 నుంచి జాన్సన్ అండ్ జాన్సన్‌కు ప్రచారం లభించింది. అయితే, జాన్సన్ టాల్కం పౌడర్‌లో క్యాన్సర్ కారక ఆస్‌బెస్టాస్ అవశేషాలు ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. జాన్సన్ జాన్సన్ టాల్కం పౌడర్ వల్లే క్యాన్సర్ బారిన పడ్డామని బాధితులు, మృతుల బంధువుల న్యాయస్థానాల తలుపు తట్టారు. ప్రముఖ వార్త సంస్థ రాయిటర్స్ 2018లో వెలువరించిన పరిశోధన నివేదిక కూడా తమ టాల్కం ఉత్పత్తుల్లో క్యాన్సర్ కారక ఆస్‌బెస్టాస్ ఉందని తొలి నుంచి జాన్సన్ జాన్సన్‌కు తెలుసునని పేర్కొన్నది.

# ఎస్‌బీఐ.. వడ్డీరేటు భారీగా తగ్గింపు..!




ముంబై : ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ల (ఎంసీఎల్ఆర్)లో ఒకదాన్ని సవరించింది. ఒక నెల టెన్యూర్ కలిగిన ఎంసీఎల్ఆర్‌ను 8.20 శాతానికి తగ్గించింది. ఇంతకుముందు ఇది 8.45 శాతంగా ఉండేది. దీంతో పావు శాతం దిగినైట్టెంది నుంచే కొత్త రేటు అమల్లోకి వస్తుంది. ఫలితంగా ఆయా రుణాలను తీసుకున్న ఎస్బీఐ కస్టమర్లకు లాభించనున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 2016 ఏప్రిల్‌లో ఈ ఎంసీఎల్ఆర్‌ను ప్రవేశపెట్టింది. అంతకుముందు బేస్ రేటు, బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు (బీపీఎల్ఆర్) అమల్లో ఉండేవి. 2016 ఏప్రిల్ తర్వాత రుణాలు తీసుకున్నవారికి ఎంసీఎల్ఆర్ ఆధారంగా వడ్డీరేట్లుంటాయి. అంతకుముందు లోన్లు తీసుకున్నవారికి బేస్ రేటు, బీపీఎల్ఆర్ ఆధారంగానే వడ్డీరేట్లు వర్తిస్తాయి. ఇక బ్యాంకులు ఈ ఎంసీఎల్ఆర్ కంటే తక్కువ వడ్డీరేటుకు రుణాలను ఇవ్వకూడదు. ప్రస్తుతం ఓవర్‌నైట్ దగ్గర్నుంచి మూడేండ్లదాకా రకరకాల ఎంసీఎల్ఆర్‌లు అమల్లో ఉన్నాయి. ఇప్పుడు ఎస్బీఐ మార్చింది నెల రోజుల ఎంసీఎల్ఆర్‌నే. మిగతా వాటిలో ఏ మార్పు లేదు.

# సీజన్‌లో తగ్గిన విమాన ఛార్జీలు!




దేశంలో చాలా రూట్లలో సీజన్‌లో విమాన ప్రయాణ ఛార్జీలు 20-25 శాతం వరకు తగ్గాయి. గత సంవత్సరం సమయంలో చాలా రూట్లలో ఉన్న విమాన ఛార్జీలతో పోల్చుకుంటే ఈసారి తక్కువగా ఉన్నాయి. విమాన ఛార్జీలు తగ్గడానికి ప్రధానంగా ఇటీవల కాలంలో తగ్గిన ఇంధన ధరలు, ఆయా రూట్లలో పెరిగిన సర్వీస్‌లు ఒక కారణమని ప్రముఖ ట్రావెల్ సైట్ ఇక్సిగో తెలిపింది. 30 రోజుల ముందుగా కొనుగోలు చేసిన టికెట్ల రేట్ల ఆధారంగా ఇక్సిగో ఈ నివేదికను రూపొందించింది. గత సంవత్సరం నవంబర్ 10 నుంచి 16 వరకు ఉన్న సీజన్‌లో ఉన్న ఛార్జీలను ఈ సారి అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకు ఉన్న ఛార్జీలతో సరిపోల్చారు. బెంగళూర్ నుంచి కోల్‌కతాకు సగటు ఛార్జీలు 38 శాతం తగ్గాయి. ఈ రూట్‌లో గత సీజన్‌లో సగటు టికెట్ ధర 10,195 రూపాయలు ఉంటే, ఈ సారి అది 6,319 రూపాయలుగా ఉంది. చైన్నయ్ నుంచి కోల్‌కతాకు ఈ సారి టికెట్ ఛార్జీలు 36 శాతం తగ్గాయి. గత సంవత్సరం దిపావళి సీజన్‌లో టికెట్ ధర 8,725 రూపాయల ఉంటే ఈ సారి ఇది 5,604 రూపాయలుగా ఉంది. ముంబై- ఢిల్లి రూట్‌లో ఛార్జీలు 34 శాతం తగ్గాయి. గత సంవత్సరం ఈ రూట్‌లో టికెట్ 8,788 రూపాయలుగా ఉంటే, ఈ సారి అది 5,762 రూపాయలుగా ఉంది. ఢిల్లి- ఉదయ్‌పూర్ మధ్య టికెట్ ధర 34 శాతం తగ్గింది. గత సంవత్సరం 11,296 రూపాయలుగా ఉంటే, ఈ సారి అది 7,469 రూపాయలుగా ఉంది. వీటితో పాటు ఢిల్లి-కోల్‌కతా, హైదరాబాద్- ఢిల్లి, ఢిల్లి- శ్రీనగర్ రూట్‌లో గత సంవత్సరం కంటే ఈ సారి విమాన ఛార్జీలు 32 శాతం తగ్గాయి. గత సంవత్సరం దిపావళీ సీజన్‌లో గోఫస్ట్ విమాన సర్వీస్‌లు రద్దు కావడంతో సర్వీస్‌లు గణనీయంగా తగ్గాయి.

దీంతో ఈ రూట్లలో ఛార్జీలకు రెక్కలు వచ్చాయి. ఈ సారి పరిస్థితి మారింది. ఈ రూట్లలో సర్వీస్‌లు పెరిగాయి. దీనితోడు ఇంధన ధరలు కూడా తగ్గడంతో సగటున ఛార్జీలు 20-25 శాతం తగ్గాయని ఇక్సిగో గ్రూప్ సీఈఓ అలోక్ బాజ్‌పాయ్ చెప్పారు. గత సంవత్సరంతో పోల్చితే ఈ సారి ఇంధన ధరలు 15 శాతం తగ్గినట్లు ఆయన తెలిపారు. కొన్ని రూట్లలో మాత్రం గత సంవత్సరం కంటే ఛార్జీలు 34 శాతం పెరిగాయి. ప్రధానంగా అహ్మదాబాద్- ఢిల్లి రూట్‌లో టికెట్ ధరలు 34 శాతం పెరిగాయి. గత సంవత్సరం ఈ రూట్‌లో 6,533 రూపాయలు ఉంటే ఈ సారి ఛార్జీలు 8758 రూపాయలకు చేరాయి. ముంబై- డెహ్రాడూన్ రూట్‌లో ఛార్జీలు 33 శాతం పెరిగాయి. గత సంవత్సరం ఈ రూట్‌లో విమాన ఛార్జీలు 11,710 రూపాయలు ఉంటే ఈ సారి అవి 15,527 రూపాయలకు చేరుకున్నాయని ఇక్సిగో నివేదిక తెలిపింది.

# ఈవీలకు ప్రభుత్వ ప్రోత్సాహం పన్ను మినహాయింపు పొడిగింపు !



పర్యావరణాన్ని పరిరక్షించడానికి పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాలకు గుడ్‌బై చెప్పి.. చాలా మంది ఎలక్ట్రిక్ వాహనాలకు మారిపోతున్నారు. గత కొన్ని నెలలుగా ఈ సంఖ్య పెరుగుతోంది. దీంతో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలను ప్రోత్సహించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను మినహాయింపు ఉండగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. పన్ను మినహాయింపు గడువును మరో ఆరు నెలలు పాటు పొడిగించింది.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.. 2024 డిసెంబర్ 7 తేదీ వరకూ రాష్ట్రంలో ఈవీలపై పన్ను మినహాయిస్తూ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2018-23తో ముగిసిన ఈవీ విధానం స్థానంలో.. కొత్త విధానం అమల్లోకి వచ్చేంత వరకూ పన్ను మినహాయింపు పొడిగింపుపై నిర్ణయం తీసుకుంటామని ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభుత్వం.. ఏపీ మోటారు వాహనాల చట్టం 1963 కింద ఈవీలకు పన్ను మినహాయింపు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాగా, గతంలో పోలిస్తే.. ఇప్పుడు ఈవీలకు మారేవారి సంఖ్య పెరుగుతూ వస్తుంది.. ఈవీ బైక్‌లతో పాటు–.. కార్లకు కూడా డిమాండ్ పెరుగుతోంది.. ఖర్చు కూడా భారీగా కలిసివస్తుండడంతో.. వినియోగదారులు ఈవీలవైపు మొగ్గుచూపుతోన్న విషయం విదితమే.

# వినూత్న వాటర్ హీటర్స్ విడుదల చేసిన ఉషా




మూడు వినూత్న వాటర్ హీటర్లు – ఉషా ఆక్వా హారిజన్, ఉషా సైలాండ్రా, ఉషా అక్వేరా స్మార్ట్ వాటర్ హీటర్ – ను ఉషా సంస్థ విడుదల చేసింది. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మెరుగైన పనితీరును ఇవి అందిస్తాయని ఉషా సంస్థ వెల్లడిస్తుంది. ఈ వాటర్ హీటర్లు విశేషాలను చూస్తే ఉషా ఆక్వా హారిజన్.. ఆధునిక గృహాల కోసం రూపొందించబడిన ఈ వాటర్ హీటర్ మీ స్నానపు అనుభవాన్ని మెరుగు పరచడానికి సాంకేతికతతో చక్కదనం మిళితం చేస్తుంది. ఉషా ఆక్వా హారిజన్ వాటర్ హీటర్ లోపలి ట్యాంక్ మన్నికైన గ్లాస్ లైన్ ఎనామెల్‌తో పూత పూయబడింది. ఈ వాటర్ హీటర్ ఎత్తైన భవనాలకు అనువైన ఎంపిక. రెండు వేరియంట్‌లలో వస్తుంది, 15 లీటర్ల వాటర్ హీటర్ ధర రూ.13490లు, 25 లీటర్ల వాటర్ హీటర్ ధర రూ. 15990లు. ఉషా సిలాండ్రా.. ఉషా ఇంటర్నేషనల్ కొత్తగా ప్రారంభించిన సిలాండ్రా వాటర్ హీటర్ మీ అన్ని వేడి నీటి అవసరాలను తీర్చడానికి రూపొందించబడినది. ఈ వాటర్ హీటర్ వేడి నీటిని మాత్రమే కాకుండా ఏ ఇంటికి అయినా సజావుగా సరిపోయే ఆకర్షణీయమైన, ఆధునిక డిజైన్‌ను కూడా వాగ్దానం చేస్తుంది. ఈ వాటర్ హీటర్‌లో గ్లాస్ లైన్ పౌడర్ కోటెడ్ ట్యాంక్ ఉంది. ఈ వాటర్ హీటర్ 35 లీటర్ల సామర్థ్యంతో అందుబాటులో ఉంది. దీని ధర రూ.17,290లు. ఉషా అక్వేరా స్మార్ట్ వాటర్ హీటర్.. ఉషా అక్వేరా స్మార్ట్ వాటర్ హీటర్ రోజువారీ వినియోగానికి అనుగుణంగా ఉండే స్మార్ట్ వాటర్ హీటర్. ఉషా యాప్‌ద్వారా నియంత్రించబడుతుంది. ఇది రిమోట్‌గా ఆపరేట్ చేయ డానికి, మీ విద్యుత్ వినియోగాన్ని మెరుగు పరుచుకోవటానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. రెండు వేరియంట్లు 15, 25–లీటర్లలో అందుబాటులో ఉంది. దీని ధర వరుసగా రూ.20,990లు, రూ.22,990. హీటర్ ట్యాంక్‌పై 8 సంవత్సరాల వారంటీ, ఎలిమెంట్ పై 3 సంవత్సరాలు, మొత్తం యూనిట్‌పై 2 సంవత్సరాల వారంటీతో వస్తుంది.

# 80 లక్షల వాట్సప్ ఖాతాలపై నిషేధం..



ప్రపంచ వ్యాప్తంగా వాల్సప్‌ను కోట్లాది మంది ఉపయోగిస్తున్నారు. మన దేశంలోనూ వాట్సప్ యాప్‌ను ఉపయోగించే వారి సంఖ్య కోట్లలోనే ఉంది. దీంతో సైబర్ నేరగాళ్లు దీన్ని టార్గెట్ చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. ఇలా దుర్వినియోగం చేస్తున్న వారి ఖాతాలపై వాట్సప్ చర్యలు తీసుకుంటోంది. ఒక్క ఆగస్టు నెలలోనే సుమారు 80 లక్షల ఖాతాలను వాట్సాప్ నిషేధించింది. తమ ప్రైవసీ పాలసీని ఉల్లంఘించినందుకు వీటిపై చర్య తీసుకున్నట్లు తెలిపింది. ఐటీ చట్టం 2021 నిబంధనల ప్రకారం ఆగస్టు నెలలో మొత్తం 84.58 లక్షల ఖాతాలపై చర్యలు తీసుకున్నట్లు వాట్సప్ తెలిపింది. మోసానికి అస్కారం ఉండే బల్క్ మెసేజ్‌లు లేదా అసాధారణ మెసేజ్‌లను వాట్సప్ తన ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా ముందుగానే గుర్తించి ఈ చర్యలు తీసుకుంటోంది. ఆగస్టులో గ్రీవెన్స్ మెకానిజం ద్వారా యూజర్ల నుంచి 10,707 ఫిర్యాదులు అందినట్లు వాట్సప్ తెలిపింది. వాట్సప్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాట్సప్ ఖాతాలపై నిషేధం విధిస్తుంది. మోసం లేదా తప్పుడు సమాచారం చేరవేతకు బల్క్, స్పామ్ మెసేజ్‌లు పంపించడం నిబంధనలకు విరుద్ధం. స్థానిక చట్టాలకు వ్యతిరేకంగా అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా, వాట్సప్ చర్యలు తీసుకుంటుంది. అనుచిత ప్రవర్తన, వేధింపులు వంటి విషయాల్లో యూజర్ల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత ఖాతాలను వాట్సప్ కూడా నిషేధం విధిస్తుంది.

# పెరిగిన యూపీఐ లావాదేవీలు..!




దేశంలో డిజిటల్ లావాదేవీలు భారీగా పెరుగుతున్నాయి. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ సంవత్సరం మొదటి ఆరు నెలలు జనవరి నుంచి జూన్ వరకు యూపీఐ పేమెంట్స్ సంఖ్య 78.97 బిలియన్లగా నమోదయ్యాయి. గత సంవత్సరం ఇదే కాలంలో నమోదైన 51.9 బిలియన్లతో పోల్చితే 52 శాతం వృద్ధిని నమోదు చేశాయి. లావాదేవీల విలువ పరంగా చూస్తే 12.98 లక్షల కోట్ల నుంచి 20.07 లక్షల కోట్లకు పెరిగాయి.

విలువపరంగా, సంఖ్యా పరంగా లావాదేవీల్లో ప్రముఖ పేమెంట్ యాప్ ఫోన్ పే మొదటి స్థానంలో ఉంది. గూగుల్ పే , పేటీఎం తరువాత స్థానాల్లో నిలిచాయి. లావాదేవీల మొత్తం విలువలో 81 శాతం ఇ-కామర్స్, గేమింగ్, యుటిలిటీస్, గవర్నమెంట్ సర్వీసెస్, ఫైనాన్సియల్ సర్వీసెస్ నుంచి వస్తున్నాయి. యూపీఐ లావాదేవీల్లో సగటు టికెట్ సైజ్ విలువ మొదటి ఆరు నెలల కాలంలో1,603 రూపాయల నుంచి 1,478 రూపాయలకు తగ్గింది. పర్సన్ నుంచి పర్సన్‌కు జరిగే లావాదేవీల విలువ 2,812 రూపాయల నుంచి 2,836 రూపాయలకు పెరిగింది. పర్సన్ టూ మర్చంట్‌కు జరిగే లావాదేవీల విలువ 4 శాతం తగ్గి, 667 నుంచి 643 రూపాయలకు తగ్గింది.